సిటీ బస్సు కనీస చార్జీ > రూ.5



రూ.2 తగ్గించిన ఆర్టీసీ

నేటి నుంచే అమల్లోకి..

3లో ▸

మనకు మేఘ సందేశం
ఈ జంటకు ప్రేమ సందేశం

సాయం సంధ్య వేళ వర్షపు జల్లులకు ముందు.. మబ్బులు ముసుగేసిన ఆహ్లాదకర వాతావరణం.. గూటికి వెళ్లేముందు ఓ పక్షుల జంట ఊసులాడుకుంటున్న దృశ్యం సాక్షి కెమెరా కంటికి ఇలా చిక్కింది.

– ఫొటో: సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం



సాక్షి 24|7

విశాఖ సిటీ

మంగళవారం 1-8-2017

...సిట్ సిఫారసుల మేరకు నమోదైన తొలి ట్యాంపరింగ్ కేసును ఎదుర్కొంటున్న అనకాపల్లి టీడీపీ ఎమ్మెల్యే పీలా గోవింద్.. ఇలా ఎదురు తిరగడం.. ఆర్డీవోస్థాయి అధికారినే నేరుగా టార్గెట్ చేయడం.. సిట్ తీరును కూడా ప్రశ్నించడం.. అధికార, రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతోంది..

విశాఖ ప్రతిష్టను మసకబార్చిన ట్యాంపరింగ్, భూకబ్జాల వ్యవహారం అటు తిరిగి.. ఇటు తిరిగి.. టీడీపీ- అధికారవర్గాల మధ్య పోరుగా రూపాంతరం చెందుతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఇంతవరకు తహసీల్దార్ స్థాయి అధికారులపైనే కేంద్రీకృతమైన ఆరోపణలు.. ఆర్డీవోస్థాయి వరకు వెళ్లడంతో ఇంకెంతమంది అధికారుల పాత్రలు బయటపడతాయోనన్న ఉత్కంఠ నెలకొంది.

– సాక్షి, విశాఖపట్నం

ప్రకంపనలు రేపుతున్న పీలా బాంబ్



‘నేను సచ్చీలుడిని.. నాపై అనవసరంగా కేసులు నమోదు చేస్తున్నారు. మీరైనా న్యాయం చేయండి’..

– మొన్న సీఎంకు మొర

‘విశాఖ ఆర్డీవో వెంకటేశ్వర్లు మాపై కక్షగట్టారు. తప్పుడు ఫిర్యాదులతో మా కుటుంబాన్ని రచ్చకీడ్చారు’..

– నేడు కలెక్టర్‌కు ఫిర్యాదు




2లో ▸

- పతాక స్థాయికి ‘భూకబ్జా’ రాజకీయాలు
- నిన్నటి వరకు తహసీల్దార్లకే పరిమితమైన ఆరోపణలు
- తాజాగా ఆర్డీవో వెంకటేశ్వర్లుపై పీలా ఫిర్యాదు
- సిట్‌నూ వదిలిపెట్టని టీడీపీ ఎమ్మెల్యే
- టీడీపీ వర్సెస్ అధికారులుగా మారుతున్న భూ వివాదం
- సంచలనం రేపుతున్న రామవరం భూముల కేసు

సిట్ అప్‌డేట్స్

- మాజీ తహసీల్దార్ రామారావు అరెస్టు
- సిట్‌కు అంత సీన్ లేదు

ఏ క్షణంలోనైనా సమ్మె సైరన్



3లో ▸

ఘరానా దొంగ అరెస్టు

- రూ.75 లక్షల విలువైన బంగారం, వజ్రాలు, డబ్బు స్వాధీనం



5లో ▸

ఊరటనివ్వని వర్షం



పగలంతా ఎండతాపం.. సాయంత్రం ఊరించే మేఘాలు.. ఆనక చిన్నపాటి జల్లులు తప్ప గత కొద్దిరోజులుగా నగరానికి వర్షం ఊరటనివ్వడంలేదు.

డమ్మీ ఢాం.. ఢాం..!



- గోస్తనీ గేట్ వద్ద అర్ధరాత్రి కలకలం
- గంటసేపు నేవీ, పోలీసుల ఉరుకులు, పరుగులు
- చివరికి మానసిక రోగి చర్యగా తేలడంతో ఉపశమనం

ఆదివారం అర్ధరాత్రి.. సమయం సుమారు 2 గంటలు.. అది నావికాదళానికి చెందిన గోస్తనీ గేట్ ప్రాంతం.. అత్యంత ప్రశాంతంగా ఉన్న ఆ ప్రాంతంలో ఒక్కసారిగా.. ధాం.. ధాం.. మంటూ పేలుడు శబ్దాలు.. అక్కడున్న నిశ్శబ్దాన్ని చెదరగొట్టాయి.. గస్తీలో ఉన్న నేవీ భద్రతా సిబ్బంది తుళ్లిపడ్డారు.. సీసీటీవీల్లో ఒక వ్యక్తి పిస్టల్‌తో కాల్పులు జరిపినట్లు గుర్తించి.. తీవ్రవాదిగా అనుమానించారు. వెంటనే విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు. వారితోపాటు డీసీపీ, ఏడీసీపీ, బాంబు స్క్వాడ్‌తో ఉరుకులు.. పరుగులతో గోస్తనీ గేట్ వద్దకు చేరుకున్నారు. గంటపాటు శ్రమించి కాల్పులు జరిపిన ఆగంతకుడిని పట్టుకున్నారు. తీరా ఆరా తీస్తే.. అతడో మానసిక రోగి అని.. అతని వద్ద ఉన్నది డమ్మీ పిస్టల్ అని తేలి.. తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

5లో ▸

ప్రకంపనలు రేపుతున్న

పీలా బాంబు

సాక్షి, విశాఖపట్నం

రికార్డుల ట్యాంపరింగ్, భూ కబ్జాల వెనుక ఇప్పటి వరకు తహసీల్దార్ స్థాయి అధికారుల పాత్ర ఉన్నట్టుగానే ఆరోపణలు వచ్చాయి. ఆ దిశగానే సిట్ విచారణ సాగిస్తున్న తరుణంలో.. విశాఖ ఆర్డీవో వెంకటేశ్వర్లుపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తూ.. సిట్‌నూ టార్గెట్ చేస్తూ అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు రేపుతున్నాయి. దీన్ని సిట్ విచారణలో కొత్త మలుపుగా వర్ణిస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య భూ యుద్ధంగా మారుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సిట్ విచారణ ఎటు దారితీస్తుందోననే చర్చ జరుగుతోంది.

ఆర్డీవోపై ఎమ్మెల్యే బాంబు

ఆనందపురం మండలం రామవరంలో 95 ఎకరాల జమీన్ భూములను టాంపర్ చేసి ఆక్రమించారంటూ ఎమ్మెల్యే పీలా, అతని కుటుంబ సభ్యులపై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏ–8గా ఉన్న ఎమ్మెల్యే ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తాను సచ్ఛీలుడినని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అక్కడితో ఆగకుండా విశాఖ ఆర్డీవోపై ఆరోపణల బాంబు పేల్చారు. తనను, తన కుటుంబ సభ్యులను అప్రతిష్టపాల్జేశారంటూ ఆర్డీవో వెంకటేశ్వర్లుపై సోమవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్డీవోపై నిప్పులు చెరిగారు. ఆయన ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని ఆరోపించారు. ఏడాదిన్నర క్రితం తెలంగాణకు



మీడియా ఎదుట డాక్యుమెంట్లు చూపిస్తున్న ఎమ్మెల్యే పీలా గోవింద్

చెందిన టీడీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రరావు పంపారంటూ వంశీ అనే వ్యక్తిని తనకు పరిచయం చేసిన ఆర్డీవో.. రామవరం భూములను అతనికి ఇవ్వాలని కోరగా తాను తిరస్కరించానన్నారు. పెద్దవాళ్లున్నందున ఇబ్బంది పడాల్సి వస్తుందని అప్పుడే తనను హెచ్చరించిన ఆర్డీవో.. ఆ కక్షతోనే టాంపరింగ్ కేసులో తనను ఇరికించారని ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకపోయినా తనను ఆక్రమణదారుగా ఆర్డీవో కోర్టులో తీర్పు చెప్పిన అదే ఆర్డీవో ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదుకు సిట్ ఏ విధంగా సిఫార్సు చేసిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పైగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న 11మందిలో నలుగురు ఎప్పుడో చనిపోయారని, వారి పేర్లు కూడా సిఫారసు చేయడం చూస్తే.. సిట్ విచారణ తీరుపైనా సందేహాలు తలెత్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

ఆర్డీవో ద్వంద్వవైఖరి

అధికార పార్టీ ఎమ్మెల్యేనైన తనపైనే ఇలాంటి కుట్రలు చేస్తుంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రామవరం భూముల విషయంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు ద్వంద్వ వైఖరి అనుసరించారని తన ఫిర్యాదులో ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ భూముల వ్యవహారంలో తనకో రకంగా, టీడీపీకి చెందిన ఎం.వెంకట్రావుకు మరో రకంగా తీర్పు ఇవ్వడంతోనే ఆర్డీవో బండారం బయట పడిందని ఎమ్మెల్యే ధ్వజమెత్తిన తీరు చర్చనీయాంశమైంది. రామవరంలోని 105 ఎకరాల్లో తన, తన కుటుంబ సభ్యుల పేరిట ఉన్న 95 ఎకరాలను రద్దు చేసిన ఆర్డీవో లెగస్సీ ఎవెన్యూస్ రియల్ ఎస్టేట్ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్న 10 ఎకరాలకు మాత్రం ల్యాండ్ కన్వర్షన్‌కు అనుమతి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఈ భూములకు వుడా లే అవుట్ అప్రూవల్(ఎల్‌పీ నెం.16/2007) ఇవ్వడం, ప్లాట్లను అమ్మేయడం కూడా పూర్తిఅయ్యిందనని గోవింద్ వెల్లడించారు. మరి ఇదే పాకలపాటి కుటుంబానికి చెందిన భూముల్లో తన పాస్ పుస్తకాలను రద్దు చేయడం ఎంతవరకు సమంజసని ప్రశ్నించారు. టీడీపీ నాయకుడు పెద్దిరెడ్డి తరపున మాట్లాడటం ద్వారా ఆర్డీవో బ్రోకరేజ్ చేశారని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇలాంటి ఆర్డీవో నివేదిక ఆధారంగా తమపై కేసుల నమోదుకు సిట్ సిఫారసు చేయాడాన్ని ఆయన తప్పుపట్టారు.

విచారణ జరుపుతాం:జేసీ

ఈ వ్యవహారంపై ఆర్డీవో వివరణ కోరేందుకు యత్నించగా.. ఆయన ఫోన్‌కు స్పందించలేదు. కాగా సిట్ సభ్యురాలైన జేసీ జి.సృజన మాత్రం ఎమ్మెల్యే చేసిన ఆరోపణలపై విచారణ జరుపుతామని..బాధ్యులెవరైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మొత్తం మీద అధికారులను టార్గెట్ చేస్తూ పీలా పేల్చిన బాంబులో ఇంకెంతమంది అధికారుల ఆగడాలు బట్టబయలవుతాయోననే చర్చ జరుగుతోంది.

చర్యలు తీసుకునే అధికారం సిట్‌కు లేదు

- ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడమే పని..
- పెద్దలు సూత్రధారులు కావడంతో మమ్మల్ని బలిపశువులను చేస్తున్నారు
- భయపడుతూ పనిచేయాల్సి వస్తోంది
- హైపవర్ కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరతాం..
- జేసీ ఎదుట ఆందోళన వ్యక్తం చేసిన రెవెన్యూ ఉద్యోగ సంఘాలు

సాక్షి, విశాఖపట్నం : 'మీరో పక్కనా... పోలీసోళ్లు మరో పక్కన మమ్మల్ని దొంగల్లా చూస్తున్నారు. ఒకరిద్దరు చేసిన తప్పులకు అందర్ని దొంగల్లా చూడడం సరికాదు' అంటూ ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగుల సంఘ ప్రతినిధులు సిట్ కమిటీ సభ్యురాలైన జిల్లా జేసీ జి.సృజన ఎదుట వాపోయారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆరోపణలు ఎదుర్కొంటున్నందున.. వారు తప్పించుకునేందుకు మా వాళ్లపై బురద జల్లుతున్నారని, మమ్మల్ని బలిపశువులను చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో ప్రతి ఒక్కరు అభద్రతా భావంతోనే పని చేస్తున్నారు.. ఇక్కడ పనిచేయాలంటే భయపడే పరిస్థితి నెలకొందంటూ వాపోయారు. సిట్‌ను విశాఖ భూ రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూములు కబ్జాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వమని కోరిందే తప్ప.. యాక్షన్ తీసుకోమని ఎక్కడా ప్రభుత్వం చెప్పలేదని, అలాంటప్పుడు క్రిమినల్ కేసులు ఫైల్ చేయాలని, క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలంటూ సిఫార్సులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిట్‌ను తామేమి వ్యతిరేకించడం లేదని, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలే తప్ప క్రిమినల్ కేసులు పెట్టడానికి వీల్లేదన్నారు. నిజంగా మా వాళ్లు ఎవరైనా తప్పు చేశారని భావిస్తే ప్రభుత్వానికి నివేదించాలే తప్ప చర్యలకు సిఫార్సు చేయడం తగదన్నారు.

కమిటీ సభ్యుల్లో చాలా మందికి అవగాహన లేదు?

కమిటీ సభ్యుల్లో మీకు(జేసీ) తప్ప మరెవరికి రెవెన్యూ రికార్డులు, చట్టాలపై కనీస అవగాహన లేదన్నారు. ఏనాడు ఆర్డీవోగా కూడా చేయని పార్థసారథి కమిటీలో సభ్యునిగా ఉన్నారని, ఆయనకు రెవెన్యూ రికార్డుల నిర్వహణపై ఏపాటి అవగాహన ఉంటుందని ప్రశ్నించారు. సిట్‌లో సిట్టింగ్ సీఎల్ఆర్, మాజీ సీఎల్ఆర్ స్థాయి వ్యక్తులుంటే ఇనాం, ఎస్టేట్, రెవెన్యూ యాక్టులపై అవగాహన ఉంటుందని చెప్పారు. సర్వీస్‌లో ఎలాంటి ఆరోపణలు ఎదుర్కోకుండా రిటైర్ అయిన అధికారులను కూడా టార్గెట్ చేయడం సరికాదన్నారు. ఒకటి రెండ్రోజుల్లో ప్రిన్సిపల్ సెక్రటరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్తామని, హైపవర్ కమిటీ వేయాలని కోరతామని చెప్పారు. సిట్ చేసే సిఫార్సులు.. నివేదిలను తెప్పించుకుని ఆ హైపవర్ కమిటీలో ఎవరి తప్పు ఏమిటో విచారించి చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. ఎవర్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెట్టడం లేదని, వచ్చిన ఆరోపణలపైనే విచారణ జరుపుతున్నామని, పూర్తిగా ఎస్టాబ్లిష్ అయితే కానీ ఎఫ్ఐఆర్‌కు సిఫార్సు చేయడం లేదని జేసీ చెప్పినట్టు సమాచారం. అయినా మీ అభ్యర్థనలకు అనుగుణంగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చినట్టు సంఘ ప్రతినిధులు తెలిపారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగాధరరావు, చంద్రశేఖరరావు, రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐడీ గాంధీ, కార్యదర్శి ఎం.మధుసూదనరావుతోపాటు పాల్గొన్నారు.

బీటీవీ రామారావు అరెస్ట్

తగరపువలస (భీమిలి) :

భీమిలి తహసీల్దార్‌గా పనిచేస్తూ ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఏసీబీకి చిక్కిన బీటీవీ రామారావును సోమవారం సాయంత్రం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) విచారణ అనంతరం మళ్లీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించింది. మూడు రోజులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలకు సమీపంలోని ఏలేరు గెస్ట్‌హౌస్‌లో రామారావును సిట్ బృందం విచారిస్తున్న సంగతి తెలిసిందే. సోమవారం సాయంత్రం ఏసీబీ కోర్టులో నాలుగు గంటల పాటు ఏకధాటిగా బీటీవీపై ప్రశ్నల వర్షం కురిపించినట్టు తెలిసింది. మొత్తం 60 నుంచి 70 వరకు ప్రశ్నలు సంధించిన అధికారులు అతడు చెప్పిన వివరాలతో సిట్ సేకరించిన సమాచారం దగ్గరగా ఉన్నట్టు తెలిసింది. బీటీవీ రామారావు లాండ్ గ్రాబింగ్ వెనుక రాష్ట్రానికి చెందిన టీడీపీ ముఖ్యనేతలతో పాటు జిల్లాలోని ముఖ్య అధికారి హస్తం కూడా ఉన్నట్టు సమాచారం. బీటీవీ భూ రికార్డులను తారుమారు చేసే సంఘటనలో విజయనగరానికి చెందిన ఒక వ్యక్తి సహకరించినట్టు తెలిసింది. భీమిలి మండలం చిప్పాడ, అన్నవరం పంచాయతీలలో మాన్సాస్ ట్రస్ట్‌కు చెందిన 150 ఎకరాల భూముల్లో లబ్ధిదారులను కాదని బినామీల



బీటీవీ రామారావు

పేరుపై పట్టాదారు పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు సృష్టించడంలోను, అన్నవరంలోని రూ.50 లక్షల విలువైన ఎకరం 58 సెంట్లు భూమిని తన మామ పొన్నాడ సాంబశివరావు పేరుమీద పట్టాదార్ పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లను మార్చడంతో బీటీవీ హస్తం ఉంది.

ప్రభుత్వానికి నష్టం కలిగే విధంగా స్థిరాస్తులను రిజిస్ట్రేషన్ లేకుండా బినామీలకు మార్చడంతో ఈయన సిద్ధహస్తుడు. రామారావును నార్త్ సబ్ డివిజన్ ఏసీపీ నాగేశ్వరరావు అరెస్ట్ చేసి ఆయనపై లాండ్ గ్రాబింగ్ కేసు క్రైమ్ నంబర్ 151/2017 కింద ఐపిసి 420,465,466, 468,471r/w 120& b, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం సెక్షన్ 74, ప్రివెన్షన్ ఆఫ్, కరప్షన్ యాక్ట్ 2000–2008, సెక్షన్13(1)(సి)–(డి)r-/w-13(2) కేసులు నమోదు చేశారు.

రాంబిల్లి సెజ్‌కు 31.69 ఎకరాల కేటాయింపు

విశాఖసిటీ : ఏపీఐఐసీ సెజ్ విస్తరణకు 31.69 ఎకరాలు కేటాయిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాంబిల్లి సెజ్ విస్తరణలో భాగంగా రెండో విడతకు మండలంలోని గుర్జపాలెం గ్రామానికి చెందిన భూమిని కేటాయించినట్లు ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి మన్మోహన్ సింగ్ జీవో జారీ చేశారు. మూడేళ్లలో ఈ భూముల్ని వినియోగంలోకి తీసుకురాకుంటే వెనక్కు తీసుకుంటామని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

తాండవ సుగర్స్ ఎమ్‌డీకి అవార్డు

నక్కపల్లి (పాయకరావుపేట): తాండవ సుగర్స్ ఎమ్‌డీ వీఎస్ నాయుడుకు బెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ అవార్డు లభించింది. మహారాష్ట్రలోని భారతీయ సుగర్స్ వారు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సుగర్స్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా చక్కెర కర్మాగారాల్లో పనిచేసే అధికారులను పనితీరును గుర్తిస్తూ అవార్డు కోసం ఎంపిక చేస్తారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉత్తమ ఎమ్‌డీగా నాయుడు ఎంపికయ్యారు. ఉత్తమ సుగర్స్‌గా సామర్లకోటకు చెందిన నవభారత్ సుగర్స్ ఎంపికైంది. ఇంకా పలు విభాగాల్లో ఇతర సుగర్ ఫ్యాక్టరీలు బహుమతులు సాధించాయి. ఈ అవార్డులను జులై 28న మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో భారతీయ సుగర్స్‌లో జరిగిన కార్యక్రమంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సుగర్స్ డైరక్టర్ నరేంద్రమోహన్, భారతీయ సుగర్స్ ప్రెసిడెంట్ విక్రమషిండే చేతుల మీదుగా అందుకున్నారు.

వైఎస్సార్ సీపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శులుగా

గరికిన గౌరి, మళ్ల ధనలత



గరికిన గౌరి

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): విశాఖ మహానగరానికి చెందిన గరికిన గౌరి, మళ్ల ధనలతను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ప్రకటన విడుదల చేసింది. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గానికి చెందిన గరికిన గౌరీ 29వ వార్డు మాజీ కార్పొరేటర్‌గా, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా, స్టేట్ యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. ప్రస్తుతం బీసీ సంఘం ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మళ్ల ధనలత యూత్ కాంగ్రెస్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధిగా ఉన్నారు.

ఏ క్షణంలోనైనా సమ్మె సైరన్

- నోటీస్ అందించిన గుర్తింపు యూనియన్
- 3న చర్చలకు ఆహ్వానించిన అదనపు కమిషనర్
- నేడు హైకోర్టులో వాదనలు



విశాఖసిటీ:

ఒప్పంద కార్మికుల హక్కులను కాలరాసేలా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్న జీవో 279పై పోరు ఉధృతం చేసేందుకు మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ) గుర్తింపు యూనియన్ సమాయత్తమైంది. ఏ క్షణంలోనైనా నిరవధిక సమ్మెకు దిగుతామని యూనియన్ ప్రతినిధులు హెచ్చరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుని జీవీఎంసీ అదనపు కమిషనర్ మూర్తికి గ్రేటర్ విశాఖ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి తిలక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి భాస్కరరావు సహా ఇతర ప్రతినిధులు కలిసి అందించారు. గతంలో జీవో 279, అనుబంధ జీవో160ని అమలు చేయొద్దంటూ పలు మార్లు లిఖిత పూర్వకంగా కోరినా.. పట్టించుకోకపోవడంపై ఉద్యోగసంఘాలు మండిపడుతున్నాయి. ఇటీవలే మూడు రోజుల నిరవధిక సమ్మె చేసిన సమయంలో ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి సమ్మె విరమింపజేసింది. అయినప్పటికీ తిరిగి ఇటీవలే టెండర్ల గడువు పెంచడంపై యూనియన్ ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఉపేక్షిస్తే.. 279 అమలు చేసి ఒప్పంద ఉద్యోగులను రోడ్డున పడేస్తారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సమ్మె నోటీస్ జారీ చేశామని నాయకులు తెలిపారు. జీవీఎంసీ 8 జోన్లలో పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులైన పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు కలిపి మొత్తం 5,236 మంది ఈ సమ్మెలో పాల్గొననున్నారని వారు వెల్లడించారు. అయితే కమిషనర్ సెలవులో ఉండటంతో నోటీస్ అందుకున్న అదనపు కమిషనర్ మూర్తి ఈనెల 3న ఈ అంశంపై చర్చలకు రావాలని కోరారు. కమిషనర్ దృష్టికి సమ్మె నోటీస్ అంశం తీసుకెళ్తానని తెలిపారు.

నేడు హైకోర్టులో వాదనలు

ఓవైపు సమ్మె, మరోవైపు కోర్టు కేసులతో ప్రభుత్వాన్ని ఇరుకున పడేసేందుకు రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు చెందిన యూనియన్ ప్రతినిధులు హైకోర్టులో వరుస పిటిషన్లు దాఖలు చేశారు. గుంటూరు కార్పొరేషన్‌కు సంబంధించిన పిటిషన్‌పై మంగళవారం తీర్పు వెలువడనుంది. దీంతో పాటు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా వాదనలు జరగనున్నాయి.

ఔట్ సోర్సింగ్ అంతా సమ్మెలో..



జీవో 279పై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా తప్పు బడుతున్నాం. చాలా కార్పొరేషన్లలో అమలు చేసి విఫలమైన విధానాన్ని ఇక్కడ ఎలా అమలు చేస్తారు. ప్రైవేటుకి పారిశుద్ధ్య వ్యవస్థను అప్పగిస్తే జీవీఎంసీలో ప్రజారోగ్య వ్యవస్థ నిర్వీర్యమై పోతుంది. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ సమ్మెలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటాం.

– ఆనందరావు, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు

హక్కులను కాలరాస్తున్నారు..



పారిశుద్ధ్య విభాగంలో ఉన్న ఒప్పంద కార్మికుల హక్కులను కాలరాసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వివిధ రకాలుగా ఒత్తిడి చేసినా.. ప్రభుత్వం దిగిరాకపోవడం వల్లనే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నాం. ప్రజలు సైతం సహకరించాలి. న్యాయపరంగానూ ప్రభుత్వంపై పోరాటం సాగిస్తున్నాం.

– లంకా భాస్కరరావు, గుర్తింపు యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ

రుబెల్లాను తరిమి కొడదాం..



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రోణంకి రమేష్
- నేటి నుంచి టీకాలు

సీతమ్మధార(విశాఖ ఉత్తర): నగరంలోని 9 నెలలు నుంచి 15 ఏళ్ల లోపు గల వారికి మీజిల్స్–రుబెల్లా టీకాను వేసి లక్ష్యాన్ని అధిగమించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని డీఎంఅండ్‌హెచ్‌వో డా. రోణంకి రమేష్ అన్నారు. బుల్లయ్య కళాశాల ఎదురుగా గల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం టీకాల నిర్వహణపై విలేకరులతో మాట్లాడారు. సీతమ్మధార, టీపీటీకాలనీలో గల ఎన్ఎంసీహెచ్ పాఠశాలలో మంత్రి గంటా శ్రీనివాసరావు, కమిషనర్ చేతుల మీదగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 8వ తేదీ వరకూ పాఠశాలలు అంగన్‌వాడీలు, ఆరోగ్య కేంద్రాల్లోను టీకాలు అందుబాటులో ఉంటాయన్నారు. అర్బన్‌లోని 330 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 2.20లక్షల మందికి, అలాగే జిల్లాలోని 10.75లక్షలమంది చిన్నారులకు టీకాలు వేయనున్నామన్నారు. దీనికోసం 584 సబ్ సెంటర్లు, 90పీహెచ్‌సీలు, 24 మ్యాక్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 450 మంది ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో డీపీఎంవో డా.దేవి, డీఐవో జీవనరాణి, ఎస్ఎంవో డా.కిరణ్, డా. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రమేష్

రుబెల్లాపై అవగాహన ర్యాలీ

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): రుబెల్లా వ్యాధిపై అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ వ్యాధి 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు సోకే అవకాశం ఎక్కువగా ఉందని అందుకే ఈ వయస్సు పిల్లలందరికి వ్యాక్సినేషన్ తప్పక చేయించాలన్నారు. వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం ఆర్‌కే బీచ్ నుంచి వైఎంసీఏ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏయూ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ ప్రొ. ఎన్ఏడీ పాల్, డా. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ బస్సుల్లో కనీస చార్జీ రూ.5

- నేటి నుంచి అన్ని రూట్లలో అమలు
- ఆర్ఎం సుధేష్‌కుమార్ వెల్లడి





సాక్షి, విశాఖపట్నం :

ఆర్టీసీ యాజమాన్యం మెట్టు దిగింది. ఆర్టీసీ సిటీ బస్సు కనీస టిక్కెట్ చార్జీని రూ.5కు తగ్గించింది. మంగళవారం నుంచి అన్ని సిటీ బస్సుల్లోనూ దీనిని అమలు చేయనుంది. సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్.. ఇలా అన్ని సిటీ సర్వీసులకు ఇది వర్తించనుంది. ప్రస్తుతం కనీస చార్జీ సిటీ బస్సుల్లో రూ.7లు, మెట్రో ఎక్స్‌ప్రెస్‌ల్లో రూ.8లు వసూలు చేస్తున్నారు. ఇకపై దీనిని రూ.5కు తగ్గిస్తూ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. సిటీ బస్సు కనీస చార్జీ రూ.7–8గా ఉండడం, ఆటోల్లో కనీసం టిక్కెట్టు ధర రూ.5లే కావడంతో ప్రయాణికులు అధికంగా ఆటోలను ఆశ్రయిస్తున్నారు. దీనిని గుర్తించిన ఆర్టీసీ అధికారులు గత డిసెంబరులో ప్రయోగాత్మకంగా నగరంలోని 52డి, 48, 60సి రూట్లలో తిరిగే సిటీ ఆర్డినరీ బస్సుల్లో కనీస టిక్కెట్టు ధరను రూ.5కు తగ్గించింది. ఇది సత్ఫలితాలివ్వడంతో ఇకపై నగరంలోని అన్ని సిటీ బస్సు సర్వీసుల్లోనూ కనీస చార్జీ రూ.5గా నిర్ణయిస్తూ ఆర్టీసీ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం నుంచి నగరంలోని 180 రూట్లలో తిరుగుతున్న 620 సిటీ సర్వీసుల్లో కనీస చార్జీ రూ.5 అమలులోకి వస్తుందని ఆర్టీసీ విశాఖ రీజనల్ మేనేజర్ జి.సుధేష్‌కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు.

చిల్లర సమస్య లేకుండా మార్పులు

ప్రయాణికులు, ఆర్టీసీ కండక్టర్ల మధ్య చిల్లర సమస్య తలెత్తకుండా సిటీ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న కొన్ని టిక్కెట్టు చార్జీలను కూడా ప్రయాణికులకు అనువుగా ఉండేలా సవరణలు చేశామన్నారు. ప్రస్తుతం రూ.11 టిక్కెట్టును 10కి, 14 చార్జి 15, రూ.16 టిక్కెట్ 15కి, మార్పు చేసినట్టు చెప్పారు. తగ్గించిన కనీస చార్జీ మూడు నెలల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేస్తామన్నారు. చార్జీల సవరణ వల్ల ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది మధ్య తరచూ తలెత్తే తగాదాలను నివారించవచ్చునని తెలిపారు. కనీస చార్జీ తగ్గింపు వల్ల ఆర్టీసీకి ఆదరణ పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కనీస చార్జీ తగ్గింపు విషయాన్ని ప్రజలకు తెలిసేందుకు తమ సిబ్బంది ప్రధాన జంక్షన్లలో ప్లకార్డులతో ఉంటారని, అన్ని బస్సులకు ధరల స్టిక్కర్లను అంటిస్తామని చెప్పారు. అలాగే బస్టాండ్లలోని టీవీల్లోనూ ప్రచారం చేస్తామని ఆర్ఎం తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆర్టీసీ అర్బన్ డిప్యూటీ సీటీఎం సుధాబిందు, ద్వారకా బస్‌స్టేషన్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎయిర్‌మెన్ సెలక్షన్‌కు ర్యాలీ

రోలుగుంట(చోడవరం) : హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సెలక్షన్ విభాగం వారు ఎయిర్‌మెన్ సెలక్షన్ కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో త్వరలో ర్యాలీ నిర్వహిస్తారని జిల్లా యువజన సంక్షేమ అధికారి డాక్టర్ ఎ.సిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులు 1998 జనవరి13 నుంచి 2001 జూన్ 27 తేదీల మధ్య పుట్టినవారై ఉండాలి. ఇంటర్మీడియెట్(10+2) తత్సమానమైన పరీక్షలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలి. ఇంగ్లీష్ సబ్జెక్టులో 50 శాతం మార్కులు రావాలి. ఆసక్తి ఉన్నవారు తమ బయోడేటాను ఈ నెల 5వ తేదీలోగా జిల్లా యువజన సంక్షేమాధికారి/ముఖ్యకార్యనిర్వహణాధికారి, సెట్విస్, జిల్లా పనిషత్ కార్యాలయం ఎదురుగా విశాఖపట్నంకు అందజేయాలని కోరారు. ర్యాలీ గురించి మరిన్ని వివరాలకు వైమానిక దళ అధికారిక వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఎయిర్‌మెన్‌సెలక్షన్ గవర్నమెంటు లేదా సెట్విస్ కార్యాలయం ఫోన్ నెంబరు 0891–2558291లను కూడా సంప్రదించవచ్చన్నారు.

తపాలశాఖలో కమీషన్ ఏజెంట్ల నియామకం

అనకాపల్లి టౌన్: తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా సేవలకు ఆశాఖ కమీషన్ ప్రాతిపదికన ఏజెంట్లను నియమిస్తున్నట్టు అనకాపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ కె.ఎల్. నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు సమీపంలోని పోస్టల్ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. మర్ని వివరాలకు 08924–222118, 232318 నెంబర్ల సంప్రదించవచ్చన్నారు.


పురుషుల భద్రతకు చట్టాలు రావాలి

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): సమాజంలో పురుషులకు భద్రత కల్పించే చట్టాలు తీసుకురావాలని మెన్స్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ కోరింది. ఈ మేరకు ఆదివారం రాత్రి సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్‌ను ప్రభుత్వ అతిథి గృహంలో కలసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మెన్స్ వెల్ఫేర్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు ఎం.శేషగిరిరావు సుప్రీం న్యాయమూర్తి దృష్టికి పలు అంశాలు తీసుకెళ్లారు. కొన్ని చట్టాల వల్ల పురుషులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అధిక సమయాల్లో 498ఏ, 377, 376, 354, 506, 509, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయని విన్నవించారు. పురుషులు, చిన్నారుల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని సూచించారు. తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాల్లో తగిన మార్పులు చేయాలన్నారు. ఎటువంటి విచారణ జరపకుండా అరెస్టులు చేయడం తగదని, ఉన్నతాధికారుల అనుమతి ఉండాలని కోరారు. దీనిపై జస్టిస్ జాస్తి చలమేశ్వర్ స్పందిస్తూ న్యాయశాఖ పరంలో చట్టాల్లో మార్పులకు అవసరమైన విధంగా ఈ డిమాండ్లను పంపిస్తామన్నారు. అదే విధంగా పార్లమెంట్‌లో చట్టాల మార్పులకు సైతం లేఖ రాయాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు డేవిడ్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.



మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్య భంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

నేటి నుంచి ఎయిరిండియా రీజినల్ సర్వీసులు

- విశాఖ-విజయవాడ-బెంగళూరు
- విజయవాడ-తిరుపతి-విశాఖకు సర్వీసులు



గోపాలపట్నం(విశాఖ పశ్చిమ): ఎయిరిండియా రీజినల్ విమానం మంగళవారం నుంచి అందుబాటులోకి రానుంది. గతంలో విశాఖ నుంచి విజయవాడ, తిరుపతికి షెడ్యూలు ఉండేది. ఆషాఢం, దానికి తోడు వేళలు అనుకూలించక పోవడంతో దీనికి డిమాండ్ తగ్గింది. ఇపుడు శ్రావణం రావడంతో ప్రయాణాలకు అనుగుణంగా షెడ్యూలు రూపొందించారు. షెడ్యూలు మార్పులు చేర్పులూ జరిగాయి. వీటిని మంగళవారం నుంచి అమలు చేయనున్నారు. గతంలో ఉన్న సర్వీసులకు అదనంగా బెంగళూరు సర్వీసులు పెంచినట్లు ఆవిమాన వర్గాలు తెలిపాయి.

ఇదీ షెడ్యూలు : విశాఖలో ఉదయం ఏడు గంటలకు బయలుదేరి విజయవాడకు ఎనిమిది గంటలకు వెళ్తుంది. అక్కడ 8.25కి బయలుదేరి బెంగళూరుకి ఉదయం 10కి చేరుతుంది. బెంగళూరులో 10.30కి బయలుదేరి విజయవాడకు మధ్యాహ్నం 12కి చేరుతుంది. అక్కడి నుంచి 12.30కి బయలుదేరి విశాఖకు మధ్యాహ్నం 1.30కి చేరుతుంది. విశాఖలో మధ్యాహ్నం రెండుగంటలకు బయలుదేరి విజయవాడకు మూడు గంటలకు వెళ్తుంది. అక్కడ 3.30కి బయలుదేరి తిరుపతికి సాయంత్రం 4.40కి చేరుతుంది. తిరుపతిలో సాయంత్రం 5.10కి బయలుదేరి విజయవాడకు సాయంత్రం 6.05కి వెళ్తుంది. అక్కడి నుంచి సాయంత్రం 6.40కి బయలుదేరి విశాఖకు రాత్రి 7.40కి చేరుతుంది.

ఇన్‌చార్జి రూరల్ డీఎస్‌వోగా నిర్మలాబాయి

పెదవాల్తేరు(విశాఖతూర్పు): విశాఖ రూరల్ జిల్లా ఇన్‌చార్జి డీఎస్‌వోగా నిర్మలాబాయికి అదనపు బాధ్యతలు అప్పగించారు. రూరల్ డీఎస్‌వోగా పనిచేసిన ఆనందకుమార్ సోమవారం పదవీవిరమణ చేశారు. దీంతో అర్బన్ డీఎస్‌వో నిర్మలాబాయిని ఇన్‌చార్జి నియమించారు. ఈ సందర్భంగా పదవీవిరమణ చేసిన ఆనందకుమార్‌ను సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఎస్‌వోలు సూర్యప్రకాశరావు, భీమశంకర్, కార్యాలయ సిబ్బంది, సీఎస్‌డీటీలు పాల్గొన్నారు.

రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉచిత శిక్షణ

విశాఖ సిటీ : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బీవీకే కళాశాలలోని డీడీయూ కేశల్ కేంద్రం నిర్వహిస్తున్న ఉచిత రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉచిత డిప్లొమా శిక్షణ అందిస్తున్నామని కళాశాల కరెస్పాండెంట్ కందర్ప విశ్వనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది పాటు ఉచిత శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉద్యోగ భరోసాతో పాటు డిప్లొమా సర్టిఫికెట్ అందిస్తామన్నారు. వస్త్ర రంగంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా స్థిరపడాలనుకునేవారికి సూచనలందిస్తామని పేర్కొన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పర్యవేక్షణలో ఈ శిక్షణ అందిస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన వారు ఈ శిక్షణకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు బీవీకే కళాశాల ప్రాంగణంలోని కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. 9491906340, 9441256256 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

నగరంలో నేడు

- ఉదయం 11.30 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో 279 జీవో రద్దు కోరుతూ మానవహారం

సాయంత్రం 6.30గంటలకు కళాభారతి ఆడిటోరియంలో రంగసాయి సప్తవ వార్షికోత్సవం వేడుకలలో భాగంగా గురుప్రసాద్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రమణకం చారిత్రాత్మక నాటకం ప్రదర్శన.

విశాఖ బులియన్

గోల్డ్ 24 క్యారట్స్ 10గ్రా.	29,630
గోల్డ్ 22 క్యారట్స్ 10గ్రా.	27,260
వెండి కిలో ధర	39,900

కోడిగుడ్ల ధరలు

రూ.లలో (వందకు)

విశాఖ	318.00
విజయనగరం	322.00
శ్రీకాకుళం	322.00

వెండితెర తెలుగు / హిందీ / ఇంగ్లీష్



గౌతమ్‌నంద : జ్యోతి : విశాఖపట్నం. ఫోన్: 2788788, 11.00,2.30, 6.15,9.30, **కామేశ్వరి** : మద్దిలపాలెం : ఫోన్: 6525600, 11.00, 2.30, 6.15, 9.45, **శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 :** (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45, 2.00, 5.35, 9.00, **మెలోడి:** ఫోన్: 10.45, 2.30, 6.15, 10.00, **శరత్** విశాఖపట్నం: ఫోన్: 2747151,11.00, 2.30, 6.15, 9.45, **శ్రీరామా** : విశాఖపట్నం ఫోన్: 2552445, 11.00, 2.45, 6.15, 9.45, **శ్రీకన్య** విశాఖపట్నం : 11.00, 2.30, 6.30, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

వాసుకి : సంగం : విశాఖపట్నం: ఫోన్: 2747150, 11.00, 2.30, 6.15, 9.15, వీ మ్యాక్స్ స్క్రీన్-3, 11.30, 2.30, 6.30,10.00, **పరమేశ్వరి :** కంచరపాలెం 10.30, 1.45, 5.40, 8.45, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

ఫిదా : జగదాంబ : ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15, 10.00, **కిన్నెర** : మద్దిలపాలెం: 6525600, 11.00, 2.30,6.15, 9.45, **ఊర్వశి :** కంచరపాలెం, 10.45, 2.00, 5.35, 9.00 సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, ముక్తాస్,

దండుపాళ్యం 2 : శ్రీవెంకటేశ్వర : విశాఖపట్నం, ఫోన్: 2565566, 11.00, 2.30, 6.30, 9.30, ముక్తాస్,

వైశాఖం : వెంకటేశ్వర : ఫోన్: 2565 566, 11.00, 2.30, 6.15, 9.30, సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్,

శమంతకమణి : శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా) ఫోన్: 2558658, 10.45 2.00, 5.35, 8.40. సీఎంఆర్, వరుణ్, చిత్రాలయ

నిన్ను కోరి : లీలామహల్, విశాఖపట్నం, ఫోన్: 2562480, 11.00, 2.30, 6.30, 9.15, వరుణ్, చిత్రాలయ ఐనాక్స్, సీఎంఆర్,

మాయమాల్ : వీ మ్యాక్స్ స్క్రీన్-1 ఫోన్: 6060999, 10.30, 1.45, 5.40, 8.45,

ఎజెంట్ భైరవ : గోకుల్, విశాఖపట్నం: 11.00, 2.30, 6.15, 9.30,

మరకతమణి : వీమ్యాక్స్ స్క్రీన్-2, 11.15, 2.30, 6.15, 10.00

దువ్వాడ జగన్నాథం : శారద : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.00, 2.30, 6.15 10.00,

ముబారకన్ : రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 2.30, 10.00

డర్‌కిరక్ : రమాదేవి : విశాఖపట్నం, ఫోన్: 2564796, 11.30,6.30,

తిరుమల సమాచారం

- తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండి పోయాయి.



సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

- ఉచిత గదులు –ఖాళీ లేవు
- రూ.50 గదులు – ఖాళీ లేవు
- రూ.100 గదులు– ఖాళీ లేవు
- రూ.500 గదులు– ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

- సహస్ర దీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
- వసంతోత్సవం– ఖాళీ లేవు
- ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు
- మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

వాతావరణం

రానున్న 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. పశ్చిమ రాజస్థాన్, కచ్, ఉత్తర కర్ణాటక మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

విశాఖపట్నం వాతావరణం

గరిష్టం కనిష్టం

337.02°//256.20°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	31.0	27.8
కోల్‌కతా	34.2	27.2
బెంగళూరు	30.5	22.0
ముంబై	30.6	24.9
చెన్నై	35.8	27.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
గుంటూరు	37.2/26.0	ఏలూరు	34.6/25.2
కడప	37.2/25.0	రాజమండ్రి	34.6/25.2
ఒంగోలు	37.1/26.4	తాడేపల్లిగూడెం	34.6/25.2
ఖమ్మం	36.8/23.0	హైదరాబాద్	34.6/24.4
నల్లగొండ	36.4/27.0	రంగారెడ్డి	34.6/24.4
విజయవాడ	36.4/27.0	చిత్తూరు	34.6/24.1
అనంతపురం	36.0/25.2	తిరుపతి	34.6/24.1
కరీంనగర్	35.8/25.6	మహబూబ్‌నగర్	34.5/24.5
కాకినాడ	35.5/26.5	నెల్లూరు	34.0/26.0
కర్నూలు	35.1/25.7	ఆదిలాబాద్	33.8/23.0
శ్రీకాకుళం	35.1/25.5	నిజామాబాద్	33.5/24.9
విజయనగరం	35.1/25.5	మెదక్	33.5/22.6
వరంగల్	34.6/26.0	విశాఖపట్నం	33.0/25.2

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య



స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్

డమ్మీ.. ధాం.. ధాం..!

- గోస్తనీ గేటు వద్ద అర్ధరాత్రి కలకలం
- గంట సేపు నేవీ, పోలీసుల ఉరుకులు, పరుగులు
- చివరికి మానసిక రోగి చర్యగా తేలడంతో ఉపశమనం


స్వాధీనం చేసుకున్న డమ్మీ పిస్టల్

విశాఖ సిటీ :

నావికా దళం పరిధిలోని గోస్తనీ గేట్ సమీపంలో ఓ వంతెన వద్ద మానసిక రోగి డమ్మీ గన్‌తో హల్‌చల్ చేశాడు. ఆదివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఆయన బ్రిడ్జి నుంచి గోస్తని గేట్ వైపు రావడాన్ని నేవీ భద్రతా సిబ్బంది సీసీ కెమెరాలో పరిశీలించారు. ఏం చేస్తాడో అని చూస్తున్నంతలోనే జేబులోంచి గన్ తీసి గాల్లోకి కాల్పులు జరుపుతుండడాన్ని గమనించిన నేవీ సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఐఎస్ఐ తీవ్రవాదా? అని అనుమానించారు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. వారు నగర పోలీస్ కమిషనరేట్‌కు చెప్పడంతో.. డీసీపీ, ఏడీసీపీ, హార్బర్ పోలీసులు ఉరుకులు పరుగులతో గోస్తని గేట్‌కు చేరుకున్నారు. బాంబ్ స్క్వాడ్ కూడా వెంటనే ఆ ప్రాంతానికి తరలివచ్చింది. ఈలోగా నేవీ భద్రతా సిబ్బంది సదరు వ్యక్తి వద్దకు వెళ్లేందుకు యత్నించగా.. డిష్యూం.. డిష్యూం అంటూ గన్ పేల్చిన శబ్దాలు రావడంతో వెనక్కి తగ్గారు. కాసేపటికి ఆ శబ్దాలు ఆగిపోవడంతో ఆయన చుట్టూ పోలీసులు మోహరించారు. గంటన్నర పాటు నిశితంగా పరిశీలించారు. చేతిలో గన్ కనిపించకపోయేసరికి ఒక్క ఉదుటున వెళ్లి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద గన్ కనిపించకపోవడంతో హార్బర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చిరంజీవి, కానిస్టేబుళ్లు షణ్ముఖ, కుమార్‌స్వామిలు పరిసర ప్రాంతాల్లో వెతికారు. సోమవారం ఉదయం 5.30 గంటల సమయంలో బ్రిడ్జి సమీపంలో ఓ డమ్మీ గన్ దొరికింది. అది పిస్టల్‌లో సగ భాగం మాత్రమే ఉంది. గన్ పేలిన శబ్దాలు నోటితో చేసినవని తెలుసుకుని పోలీసులు కంగుతిన్నారు.


మానసిక రోగి

మానసిక చికిత్సాలయానికి తరలింపు

హల్‌చల్ చేసిన వ్యక్తిని పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించారు. అయితే తన పేరుని ప్రతి పావు గంటకు మార్చుతూ చెబుతుండడం.. సరిగా స్పందించకపోవడం చూసి మానసిక రోగిగా నిర్ధారించారు. వెంటనే వాల్తేరులోని మానసిక చికిత్సాలయానికి తరలించి.. వైద్యులతో ధ్రువీకరించుకొని అంతా ఊపిరిపీల్చుకున్నారు. మరోవైపు కేసు నమోదు చేసిన హార్బర్ పోలీస్ స్టేషన్ సీఐ బంగారుపాప దర్యాప్తు చేస్తున్నారు.

మందుగుండు సామగ్రితో ఇద్దరి అరెస్ట్

ఆనందపురం(భీమిలి): ఎటువంటి అనుమతులు లేకుండా మందుగుండు సామగ్రి కలిగి ఉన్న ఇద్దరిని స్థానిక సీఐ ఆర్.గోవిందరావు సోమవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని నేల్తేరు బస్టాప్ వద్ద ఉన్న ఓ ఇంట్లో బాణసంచా నిల్వలు ఉన్నాయని కొంత మంది పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సీఐ ఆర్.గోవిందరావు తన సిబ్బందితో ఆ ఇంటిపై దాడి చేశారు. అక్కడ ఎటువంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్నట్టు గుర్తించారు. దాసరి రాములమ్మ, ఆమె అల్లుడు రొంగలి అచ్చిబాబులను అరెస్ట్ చేశారు. ఇంట్లో నిల్వ ఉంచిన సురాకారం, గంధకంతో పాటు అప్పటికే తయారు చేసి ఉన్న ఐదు బస్తాలు చిచ్చుబుడ్లు, 600 తారాజువ్వలు, చిన్న సైజు బాంబులను స్వాధీనం చసుకున్నారు. కేసును సీఐ దర్యాప్తు చేస్తున్నారు.

కేజీహెచ్‌లో గుర్తు తెలియని మృతదేహం

పాతపోస్టాఫీసు :


కేజీహెచ్‌లో గుర్తు తెలియని మృతదేహం

కేజీ హెచ్‌లో చికిత్స పొందు తూ గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. ఒకటో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కేజీహెచ్‌లో అనారోగ్యంతో చికిత్స కోసం తన పేరు శ్రీనివాసరావు(43)గా చెప్పి జాయిన్ అయ్యాడు. ఆయన చికిత్స పొందుతూ సోమవారం మరణించాడు. ఈయన పూర్తి వివరాలు తెలియదు. అతడి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచామని, గుర్తించినవారు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

రేవుపోలవరం తీరంలో యువకుడి గల్లంతు

ఎస్.రాయవరం(పాయకరావుపేట):


సురేష్

రేవుపోలవరం తీరంలో సోమవారం ఓ యువకుడు గల్లంతయ్యాడు. గుడివాడ శివారు కొత్తపోలవరం గ్రామానికి చెందిన కిల్లాడి సురేష్(27) స్నేహితులు తలుపులు, రమణతో కలిసి సరదా గడిపేందుకు మధ్యాహ్నం రేవుపోలవరం తీరానికి వెళ్లాడు. స్నానం చేసేందుకు సురేష్, రమణ సముద్రంలోకి దిగా రు.ఇంతలో ఓ పెద్ద అల వచ్చి సురేష్‌ను లోపలికి లాగేసింది. గమనించి తలుపులు ... రక్షించాలని కేకలు వేశాడు. అయితే చుట్టుపక్కల ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న బంధువులు,మత్స్యకారులు సాయంత్రం వరకు గాలించారు. అయినప్పటికీ సురేష్ ఆచూకీ తెలియలేదు. బంధువులు ఎస్.రాయవరం పోలీసులకు ఫిర్యాదుచేశారు. సురేష్ విశాఖపట్నంలో కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.

పూజల పేరిట మోసం చేసిన వ్యక్తి అరెస్టు


నిందితుడు వెంకట శ్రీరామ్

కె.కోటపాడు(మాడుగుల) : పూజలు చేస్తే ఉద్యోగం వస్తుందని నమ్మించి మోసం చేశాడంటూ విశాఖపట్నం కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ వ్యక్తిని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ దిక్కల రాము కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మచిలీపట్నం ప్రాంతం నుంచి పదేళ్ల కిందట వెంకట శ్రీరామ్ అనే వ్యక్తి మండలంలో చంద్రయ్యపేట గ్రామానికి వచ్చి ఉంటున్నాడు. పూజలు చేస్తే కష్టాలు తీరుతాయని నమ్మించి, పలువురి నుంచి నగదు కాజేసినట్టు అభియోగాలున్నాయి. విశాఖపట్నం కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తన కుమారుడికి ఉద్యోగం వచ్చేందుకు సలహా ఇవ్వాలని వెంకటశ్రీరామ్‌ను కోరింది. కుమారుడి పేరుపై ప్రత్యేక పూజలు చేయాలని దీనికి రూ.40వేలు ఖర్చు అవుతుం దని తెలిపి, గత ఏడాది డిసెంబర్ నెలలో రాజ్యలక్ష్మి నుంచి వెంకటశ్రీరామ్ సొమ్ము తీసుకున్నాడు. పూజా కార్యక్రమాలు పూర్తయిన తరువాత దిల్లీ ప్రాంతానికి వెళితే అక్కడ ఉద్యోగం వస్తుందని తెలిపాడు. రాజ్యలక్ష్మి, ఆమె కుమారుడు దిల్లీ ప్రాంతానికి వెళ్లి కొన్ని రోజుల పాటు అక్కడ ఉండి, ఉద్యోగ ప్రయత్నం చేశారు. అయితే ఆ ప్రయత్నాలు సఫలం కాలేదు. దీంతో తమను మోసం చేశాడని వెంకట శ్రీరామ్‌పై కె.కోటపాడు పోలీసులకు రాజ్యలక్ష్మి ఫిర్యాదు చేసింది. అప్పటి నుంచి పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు. సోమవారం కొత్తవలస ప్రాంతంలో వెంకట శ్రీరామ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ రాము తెలిపారు.

పోలీసుల అదుపులో రాగి దొంగ

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ నుంచి రాగి వైరును చోరీ చేయడానికి ప్రయత్నించిన వ్యక్తిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకుని, స్టీల్‌ప్లాంట్ పోలీసులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. పెదగంట్యాడకు చెందిన కశిరెడ్డి సోమునాయుడు(40) స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికునిగా పని చేస్తున్నాడు. సోమవారం ఉదయం షిఫ్ట్‌కు విధులకు వెళ్లి టీపీపీ విభాగం నుంచి రూ.2400 విలువైన 8 కేజీల రాగి వైరును షర్టులో పెట్టుకుని బయటకు వెళ్తున్నాడు. బీసీ గేటు వద్ద సిబ్బంది తనిఖీలు చేస్తుండగా.. ఆయన పట్టుబడ్డాడు. కేసును ఎస్ఐ ఎం.రాధాకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

హృదయ విదారకం

- నిద్రిస్తున్న చిన్నారులను కాటేసిన పాము
- నిద్రలోనే ఒకరు.. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరొకరి మృతి
- మృతులిద్దరూ అన్నదమ్ములు

జి.మాడుగుల (పాడేరు): గుండెల్ని పిండేసే విషాద ఘటన ఇది. గాఢ నిద్రలో ఉన్న ఇద్దరు చిన్నారులను పాము కాటేయడంతో వారు మృతిచెందారు. విశాఖ ఏజెన్సీ జి.మాడుగుల మండలం సరియా గ్రామానికి చెందిన మాదుల బొంజుబాబు, పుష్పలమ్మ గిరిజన దంపతుల కుమారులు నాగరాజు (11), కళ్యాణరావు (7). నాగరాజు నాలుగో తరగతి చదువుతున్నాడు. ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులంతా గాఢ నిద్రలో ఉండగా ఓ పాము గదిలోకి ప్రవేశించి నాగరాజును కాటు వేయడంతో అతను నిద్రలోనే మృతిచెందాడు. కొద్దిసేపటి తర్వాత పక్కనే ఉన్న కళ్యాణరావును కూడా కాటు వేయడంతో బాలుడు పెద్దగా కేకలు వేశాడు. తల్లిదండ్రులు లేసి చూసి పామును గమనించి దానిని కొట్టి చంపేశారు. నాగరాజును ఎంతలేపినా నిద్రలేవకపోవటంతో మృతి చెందినట్టు నిర్ధారించుకున్నారు. కళ్యాణరావు ఆరోగ్య పరిస్థితి విషమించటంతో సోమవారం ఉదయం జి.మాడుగుల పీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యంకోసం పాడేరు కమ్యూనిటీ ఆస్పత్రికి, అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అయినా బాలుడి ప్రాణాలు కాపాడలేకపోయారు. సోమవారం సాయంత్రం బాలుడు మృతిచెందారు. ఇద్దరు కుమారుల మరణంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు.

ఘరానా దొంగ అరెస్ట్

- గొట్టాలు పట్టుకుని ఎగబాకి ఇళ్లలో చోరీలు
- ఫేస్‌బుక్‌లో ఫోన్ నంబర్ ఆధారంగా చిక్కిన నిందితుడు
- రూ.75 లక్షల విలువ చేసే బంగారం, వజ్రాలు, డబ్బు స్వాధీనం

అల్లిపురం(విశాఖ దక్షిణ):

అపార్టుమెంట్లు, లాడ్జీల పైపులు పట్టుకుని ఎగబాకి కిటికీల్లోంచి గదుల్లోకి ప్రవేశించి చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడిని త్రీటౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతని వద్ద నుంచి రూ.75 లక్షలు విలువ చేసే 1300 గ్రాముల బంగారు, వజ్రాభరణాలు, రెండు మోటారు సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లు, రూ.35 వేలు నగదు, ఇంటి సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు వివరాలను నగర పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీసీఎస్ ఏసీపీ వై.గోవిందరావు వెల్లడించారు.

విజయవాడ బెంజ్ సర్కిల్ అమ్మ అనాథ ఆశ్రమానికి చెందిన పోకతోట గంగాధర్ అలియాస్ సిద్ధార్థ అలియాస్ సిద్ధు అలియాస్ కార్తీక్ ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నాడు. ఆ సమయంలో దుర్వ్యసనాలకు బానిసయ్యాడు. జల్సాల కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో ఈ ఏడాది మే 27 నుంచి జూన్ 23వ తేదీ మధ్యలో త్రీటౌన్ పరిధిలో మూడు చోరీలు చేశారు.

పాండురంగాపురం వర్షా అపార్టుమెంట్‌లోకి జనరేటర్ పైనుంచి పైపుల ద్వారా 5వ అంతస్తుకు ఎగబాకి ఫ్లాట్ నంబరు 301లోకి కిటికీ ద్వారా నిందితుడు ప్రవేశించాడు. ఆ ఫ్లాట్‌లో సుమారు రూ.75 లక్షలు విలువ చేసే బంగారు, వజ్రాభరణాలను చోరీ చేశాడు. తాను తీసుకెళ్లగలిగినన్ని బంగారం, వజ్రాభరణాలు, రూ.3లక్షలు నగదు పట్టుకుపోయాడు. వాటితో రామభద్రాపురంలో ఓ ఇంటిని కొనుగోలు చేశాడు. ఇంట్లోకి కావాల్సిన సామగ్రిని కొన్నాడు. మిగిలిన వాటిలో కొంత బంగారాన్ని మధురవాడలోని ఓ ప్రైవేటు బ్యాంకులో కుదవ పెట్టి రుణం తీసుకున్నాడు. వాటితో జల్సాలు చేస్తున్నాడు. కిర్లంపూడి లేఅవుట్‌లోని ఎంవీవీ బీచ్ విల్లాలో ఒక ఫ్లాట్‌లో ప్రవేశించి ఒక సెల్‌ఫోన్, పాండురంగాపురం సంతోషిమాత ఆలయం వద్ద ఒక ఇంట్లో సెల్‌ఫోను చోరీ చేశాడు.


స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తును చూపిస్తున్న ఏసీపీ గోవిందరావు(సర్కిల్‌లో నిందితుడు గంగాధర్)


నిందితుడి నేర చరిత్ర: 2011లో లాడ్జీల్లోకి వాటర్ పైపులు, సెప్టిక్ పైపుల ద్వారా ఎగబాకి కిటికీ స్లైడర్లను తొలగించి చొరబడి దొంగతనాలు చేయటం మొదలు పెట్టాడు. ఈ విధంగా 2013లో విశాఖ టూటౌన్ పరిధిలో జ్యోతి థియేటర్ దరి సాకేత్ రెసిడెన్సీ, సరస్వతి పార్కు వద్ద ఉన్న ఆరంజ్ రెస్టారెంట్, డాబాగార్డెన్స్ ప్రిన్స్ హోటల్, డైమండ్ పార్కు దరి వైజాగ్ హోటల్‌లో చోరీలు చేశాడు. ఐదు కేసుల్లో జైలుకు వెళ్లి 2014లో విడుదలయ్యాడు. ఈ సమావేశంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎ.పార్థసారథి, క్రైం ఈస్ట్ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ కె.రామారావు, ద్వారకా సబ్ డివిజన్ సీఐ సీహెచ్.షణ్ముఖరావు, త్రీటౌన్ ఎస్ఐ ఎ.హరికృష్ణ, సీసీఎస్ ఎస్ఐ వి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫేస్‘బుక్’అయ్యాడు

గంగాధర్‌కు ఫేస్‌బుక్‌లో అమ్మాయిలతో పరిచయాలు పెంచుకోవడం అలవాటు కూడా ఉంది. ఈ క్రమంలో నిందితుడు అలవాటు ప్రకారం చోరీ చేసిన సెల్‌ఫోన్ నంబరును ఫేస్‌బుక్‌లో ఓ అమ్మాయికి మెసేజ్ పెట్టాడు. దీంతో పోలీసులు ఇప్పటికే నిందితుడి కదలికలపై నిఘా పెట్టడంతో ఆదివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో గొల్లలపాలెం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వద్ద అదుపులోకి తీసుకుని, చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

విశాఖ సిటీ | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

భూముల ధరకు రెక్కలు



సిటీ పరిధిలో పెరుగుతున్న భూముల రేట్లు ఇలా (శాతాల్లో)

- నేటి నుంచి అమలు
- చివరి రోజు జోరుగా రిజిస్ట్రేషన్లు
- కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీగా లావాదేవీలు

సాక్షి, విశాఖపట్నం: భూముల ధరకు రెక్కలొచ్చాయి. ప్రభుత్వం పెంచిన ధరలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఐదు నుంచి 25 శాతం మేర భూముల మార్కెట్ విలువ పెరుగుతోంది. మంగళవారం నుంచి ధరలు అమలు వస్తాయని క్రయవిక్రయదారులు సోమవారం జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు జరపడంతో రిజిస్ట్రార్ కార్యాలయాలు కిటకిటలాడాయి. సిటీ పరిధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున లావాదేవీలు జరిగాయి. జిల్లాలో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. సాధారణ రోజుల్లో 15 నుంచి 25 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. సిటీ పరిధిలోని కొన్ని సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో సీజన్‌ను బట్టి 50 నుంచి వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 30 నుంచి 60 వరకు రిజిస్ట్రేషన్లు సాగుతాయి. అలాంటిది సోమవారం చివరి రోజు కావడంతో సిటీ పరిధిలో దాదాపు ప్రతిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ 70 నుంచి 150 వరకు క్రయవిక్రయాలు జరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో సైతం దాదాపు ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోనూ 50 నుంచి వంద వరకు క్రయవిక్రయాలు జరిగాయి. 2017–18 ఆర్థిక సంవత్సరంలో రూ.551 కోట్ల లక్ష్యంగా నిర్దేశించగా తొలి అర్థ సంవత్సరంలో 30 శాతం కూడా ఆదాయాన్ని ఆర్జించలేకపోయింది. అయితే చివరి రోజు జరిగిన రిజిస్ట్రేషన్ల వల్ల గతేడాది ఇదే సీజన్‌లో వచ్చిన ఆదాయంతో పోలిస్తే భారీగా పెరిగిందని చెబుతున్నారు.

పెరిగిన రిజిస్ట్రేషన్లు



పెదగంట్యాడలోని బీసీ రోడ్డులో రద్దీ ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయం

పెదగంట్యాడ (గాజువాక): భూముల ధర పెరగనున్న నేపథ్యంలో సుమారు 50 శాతం రిజిస్ట్రేషన్లు పెరిగాయని మండల రిజిస్ట్రార్ మురళీ తెలిపారు. గతేడాది పది శాతం చార్జీలు పెరిగాయని, ఆగస్టు 1 నుంచి వినియోగదారులపై మరో 15 శాతం అదనపు చార్జీలు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజూ 10 నుంచి 15 రిజిస్ట్రేషన్లు జరిగేవని వారం రోజులుగా సుమారు 30 రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది రూ.25 కోట్లు లక్ష్యంగా నిర్దేశించినట్టు చెప్పారు. గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు తగ్గాయన్నారు.

భూముల రేట్లు పెరుగుతాయని..



గోపాలపట్నంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్లు

గోపాలపట్నం (విశాఖ పశ్చిమ): భూముల రేట్లు మంగళవారం నుంచి పెరగనున్న నేపథ్యంలో సోమవారం గోపాలపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సందడి నెలకొంది. మునుపెన్నడూ లేని రీతిలో ఇక్కడ కక్షిదారులు రిజిస్ట్రేషన్లకు ఎగబడ్డారు. బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, ప్రహ్లాదపురం, అడవివరం, వేపగుంట, చీమలాపల్లి, కృష్ణరాయపురం, చినముషిడివాడ ప్రాంతాల్లో మార్కెట్ వేల్యూ తొమ్మిది శాతం పెంచారు. ఆయా ప్రాంతాల్లో ఇళ్లు, స్థలాలు, ప్లాట్లు, భూములకు సంబంధించి సోమవారం 42 రిజిస్ట్రేషన్లు జరిగినట్టు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రభుత్వానికి రూ.21 లక్షల ఆదాయం వచ్చినట్లు చెప్పారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ



క్రయవిక్రయదారులతో కిటకిటలాడుతున్న షీలానగర్‌లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

అక్కిరెడ్డిపాలెం (గాజువాక): రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతుండడంతో వారం రోజులుగా షీలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కిటకిటలాడుతోంది. సోమవారం గణనీయంగా క్రయవిక్రయదారులు రావడంతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. సుమారు 25 శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నాయని సబ్‌రిజిస్ట్రార్ పి.సోమేశ్వరరావు తెలిపారు. రాత్రి వరకు రిజిస్ట్రేషన్ పనులకు వచ్చిన వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది త్వరితగతిన పనులు చేస్తున్నారని, తెలిపారు.

గర్జించిన గిరి విద్యార్థులు



ముంచంగిపుట్టులో విద్యార్థుల ఆందోళన



డుంబ్రిగుడలో విద్యార్థుల మానవహారం

- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సమస్యల పరిష్కారానికి విద్యార్థుల ఆందోళన
- విద్యా సంస్థల బంద్ విజయవంతం

పాడేరు: ఏజెన్సీలోని ప్రభుత్వ డిగ్రీ, ఇంటర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టుల ను భర్తీ చేయాలని, ఆశ్రమాల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా పలు మండల కేంద్రాల్లో విద్యార్థులు తరగతులను బహిష్కరించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. బంద్ సందర్భంగా పాడేరులోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు మూతపడ్డాయి. పట్టణంలోని పలు విద్యా సంస్థలను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు బంద్ చేయించారు. బంద్‌ను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నర్సయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని, స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలను అందుబాటులోకి తేవాలని, రాష్ట్రంలో అత్యధిక గిరిజన జనాభా కలిగిన విశాఖ జిల్లాలోని షెడ్యూల్ గిరిజన ప్రాంతంలో మెడికల్, ఇంజినీరింగ్, డైట్, బీఈడీ కళాశాలలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రాజ్‌కుమార్, డివిజన్ నాయకులు బాలన్న, శ్రీను, ఆనంద్, సింహాచలం, మూర్తి, చిన్నారావు పాల్గొన్నారు.

విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి(పాడేరు): మన్యంలోని ప్రభుత్వ విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసనగా సోమవారం విద్యాలయాల బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని, మరుగుదొడ్లకు నిరంతర నీటి సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో సీట్లు పెంచాలని కోరారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాలు తొలగించి కొత్తవి నిర్మించాలని, కారుతున్న భవనాలు మరమ్మత్తులు చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారులకు నివేదించిన ప్రధాన సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేకుంటే దశలవారీగా ఆందోళనలు చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు సాగిన వీరన్నపడాల్, గిరిజన సంఘం నాయకులు ధనుంజై, చిరంజీవి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ విద్యార్థుల సంరక్షణకు 'ఆదివాసీ ఆరోగ్యం'

గిరిజన సంక్షేమశాఖ డీడీ విజయకుమార్

పాడేరు: ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం, పోషకాహారం అందించేందుకు ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయకుమార్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలల ప్రాంగణాల్లో పరిశుభ్రత నిర్వహణకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధులున్న వారిని గుర్తించి, ఆస్పత్రుల్లో వైద్యసేవలు అందజేస్తామన్నారు. పౌష్టికాహారం, మందులు సరఫరా చేస్తామని చెప్పారు. ఆశ్రమ విద్యార్థుల ఆరోగ్య వివరాలను హెల్త్ వలంటీర్లు పర్యవేక్షించి స్పర్శ్ అనే మొబైల్ యాప్ ద్వారా ప్రతి రోజూ నివేదిస్తారన్నారు. దీనికి అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ఆశ్రమాల్లో వైద్య ఆరోగ్య పోషకాహార అమలుకు న్యూనెట్ క్యాబ్ టెక్నాలజీస్ సంస్థను నియమించినట్టు చెప్పారు.

బిళ్లలమెట్ట.. బినామీల పుట్ట

భీమిలి సమీపంలోని బిళ్లలమెట్టలో పేదలకు ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకల వ్యవహారం సంవత్సరాలు గడుస్తున్నా కొలిక్కి రాలేదు. తాజా నిర్మాణాల్లోనూ బినామీలదే హవా. దీనిపై నిజాలు నిగ్గుతేల్చాలని సాక్షాత్తూ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదేశించినా పరిస్థితిలో మార్పులేదు.

- సా.. గుతున్న విచారణ
- తాజా నిర్మాణాల్లోనూ అవకతవకలు
- అధికారుల హెచ్చరికలు బేఖాతర్
- యథేచ్ఛగా నిర్మాణాలు



నిర్మాణాలు ఆపాలని ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు


నిర్మాణంలో ఉన్న గృహాలు

భీమునిపట్నం:

పదేళ్ల కిందట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక భాగంలోని బిళ్లలమెట్టపేరుతో ఉన్న విశాలమైన స్థలంలో 1044 ఇళ్లను గృహనిర్మాణశాఖ మంజూరు చేసింది. అప్పటి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అర్హులైన పేదలకు కేటా యించారు. కానీ ఇందులో చాలా మంది అనర్హులకు కేటాయింపులు జరిగాయని ఆరోపణలు రావడంతో పలుమార్లు విచారణలు కూడా జరిగాయి. ఇప్పటికే కొంతమంది అనర్హులను తొలగించగా ఇంకా విచారణ కొనసాగుతోంది.

ఏడాది నుంచీ అక్రమాలు

ఇదిలా ఉండగా సంవత్సరం నుంచి బిళ్లలమెట్టపై చాలామంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇందులో పలు వురు అనర్హులు పాగా వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అర్హులైన తమకు కేటాయించిన స్థలాల్లో కొం దరు ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తున్నారని పలు వురు లబ్ధిదారులు వాపోతున్నారు. దాన్ని అడ్డుకోవా లని కొందరు అధికారులకు ఫిర్యాదులు కూడా చే శారు.

ఆదేశాలు బేఖాతర్.. కొనసాగుతున్న నిర్మాణాలు

ఇదిలా ఉండగా ఇటీవల ఈ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి గంటా శ్రీనివాసరావు ఇందులో ఎంతమంది అర్హులు ఉన్నారు, అనర్హులు ఉన్నారన్న విష యం తేలే వరకు నిర్మాణాలను నిలిపివేయాలని అధి కారులను ఆదేశించారు. దీంతో అధికారులు తక్షణం పనులు నిలిపివేయాలని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అయినా కొందరు బేఖాతర్ చేస్తూ నిర్మాణాలు చేస్తున్నారు. దీంతో ఇక్కడి వ్యవహారం మొత్తం గందరగోళంగా మారింది. ఈ బిళ్లలమెట్ట వ్యవహారం పది సంవత్సరాలుగా అనేక మలుపులు తిరుగుతుండగా అధికారులు ఇప్పటికైనా ఇక్కడ జరుగుతున్న పరిణామాలకు ముగింపు పలికే విధంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆక్రమణలకు గురవుతోంది



ఇక్కడ నాకు అర్హతను బట్టి అధికారులు స్థలాన్ని కేటాయించారు. దానిప్రకారం పనులు కూడా ప్రారంభించాం. కాని ఎవరో గుర్తుతెలియనివారు నా స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేశాను

– పుక్కళ్ల నూకాలమ్మ, బాధితురాలు

చర్యలు తీసుకోవాలి



ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలతోపాటు, అనర్హుల విషయంలో అధి కారులు సమగ్రంగా దర్యాప్తు జరపాల్సి ఉంది. ఎంతో మంది అనర్హులు ఇక్కడ పాగా వేశారు. అర్హులకు అన్యాయం జరుగుతోంది. దీనిపై జాప్యం చేయకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– పుక్కళ్ల కుమారి, బాధితురాలు

వసతులు కల్పించాలి



ఇక్కడ ఇల్లు నిర్మించుకుని ఉంటున్నాం. అయితే ఎలాంటి కనీస వసతులు లేవు. వీధిలైట్లు, మంచినీరు, రో డ్డు, కాలువలు ఏవీ లేకపోవడంతో జీవించడం చాలా కష్టంగా ఉంది. ముఖ్యంగా వీధిలైట్లు లేకపోవడంతో రాత్రివేళల్లో ఉండడానికి చాలా భయంగా ఉంటోంది.

– కె.వి. రమణ, స్థానికుడు

పాఠశాల అభివృద్ధికి రూ. 10 వేల వితరణ


సర్పంచ్‌కు చెక్కు అందిస్తున్న బాలాజీ

తగరపువలస: భీమిలి మండలం తాళ్లవలస జెడ్పీహైస్కూల్ నుంచి మజ్జిపేట జెడ్పీహైస్కూల్‌కు బదిలీపై వెళుతున్న స్కూల్ అసిస్టెంట్ వల్లభదాసు బాలాజీ సోమవారం పాఠశాలకు రూ.10వేల చెక్కును బహూకరించారు. ఈ సందర్భంగా ఆయనను సర్పంచ్ బోని వెంకటరమణ, ప్రధానోపాధ్యాయుడు పి.వి.ఎన్ ఆచార్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

మౌలిక వసతులు కల్పించరూ

జేడీని కోరిన ప్రజలు


జేడీకి వినతి పత్రం అందజేస్తున్న ప్రజలు

భీమునిపట్నం: తమ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని పలువురు సోమవారం ప్రజావాణిలో జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడుకు విన్నవించుకున్నారు. తగరపువలస ఏడో వార్డుకు చెందిన పలువురు రోడ్లు, కాలువలు లేవని వీటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జేడీ స్పందిస్తూ పరిశీల జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రచైతన్యపార్టీ పట్టణశాఖ అధ్యక్షురాలు కంటుభుక్త సునీత తదితరులు జేడీని కలిసి కృష్ణాకాలనీ నుంచి యాతకుమ్మరిపాలెం వరకు చేపట్టిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు. ఇది అక్కడ ఉన్న లేఅవుట్‌కు ఉపయోగపడే విధంగానే ఉందన్నారు.

విద్యుత్‌వైరు తెగిపడి రేగిన మంటలు


మరడపాలెం వద్ద తెగిపడిన విద్యుత్‌వైరు కారణంగా మంటలు

తగరపువలస: భీమి లి మండలం రేఖ వానిపాలెం పంచా యతీ మరడపాలెం వద్ద సోమవారం ఉదయం తెగిపడిన విద్యుత్ వైరు కారణంగా ఉదయం 4.30 గంటలకు మంటలు చెలరేగాయి. తెగిన వైరు తుప్పలపై పడటంతో మంటలు ఎగిసి పడ్డాయి. అదే సమయంలో భీమిలి వైపు వాకింగ్‌కు వచ్చిన వారు ఆందోళనతో చిట్టివలస, భీమిలి విద్యుత్ సబ్‌స్టేషన్లు, తాళ్లవలస అగ్నిమాపకశాఖ సిబ్బందికి ఫోన్లు చేశారు. ముందుగా అగ్నిమాపకశాఖ సిబ్బంది చేరుకున్నప్పటికీ విద్యుత్ తీగలు కాలుతుండటం వల్ల వచ్చే మంటలను నీటితో అదుపు చేయలేమని తేల్చారు. గంట వరకు మంటలు చెలరేగాయి. అనంతరం విద్యుత్ సిబ్బంది సరఫరా నిలిపివేసి విద్యుత్ తీగలను తొలగించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఇళ్లస్థలాల కోసం కలెక్టర్‌కు వినతి


కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న వెంకటరమణ తదితరులు

తగరపువలస: భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీకి చెందిన ప్రజలు సోమవారం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి ఇళ్ల స్థలాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోని వెంకటరమణ మాట్లాడుతూ పంచాయితీలోని సర్వే నంబర్ 67/3, 69/ఎ, 117/2, 16, 17, 18, 217/4కు చెందిన సర్వేనంబర్లలోని మొత్తం 3 ఎకరాల 78 సెంట్ల లో వందలాది నిరుపేదలు తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నారన్నారు. వీరందరికి ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఇళ్ల మంజూరు చేయాలని గతంలో ఆధార్‌కార్డ్, రేషన్ కార్డులను కలెక్టరు, భీమిలి ఎంపీడీవోల కు అందించామన్నారు. ఇప్పటి వరకు వీరికి న్యాయం జరగకపోవడంతో మరోమారు కలెక్టరును కలిసి పేదల బాధలు వివరించి గృహల నిర్మాణానికి సహకరించాలని వినతిపత్రం అందించామన్నారు.

సైన్స్‌ఉత్సవ్ ద్వారా విద్యార్థుల్లో ఆసక్తి


సైన్స్ ప్రయోగాల గురించి వివరిస్తున్న ఉత్సవ్ బృంద సభ్యులు

తగరపువలస: తమ సైన్స్ ఉత్సవ్ ప్రాజెక్ట్ ద్వారా 6 నుంచి 14 ఏళ్ల విద్యార్థులకు సైన్స్‌పై ఆసక్తిని పెంపొందిస్తామని సంస్థ ఫ్రాంచైజీ కె.అమలారెడ్డి అన్నారు. సోమవారం భీమిలి కేథరిన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆమె 428 మంది విద్యార్థులతో సైన్స్ ప్రయోగాలు, సైన్స్ గేమ్స్ వంటి తొమ్మిది రకాల యాక్టివిటీలను చేయించారు. ఇప్పటి వరకు హైదరాబాద్, చండీగఢ్, బెల్గాం, అహ్మదాబాద్, రాజ్‌కోట్, కోల్‌కత్తా, ముంబయి, సౌదీఅరేబియా వంటి ప్రాంతాలకే పరిమితమైన ఈ విద్యావిధానాన్ని తొలిసారిగా విశాఖలో పరి చయం చేశామన్నారు. కేథరిన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆలీవర్ రాయ్ మాట్లాడుతూ సైన్స్ ఉత్సవ్ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులు సైన్స్‌ను ఇష్టంగా నేర్చుకుంటారన్నారు.

జోన్-1 గ్రీవెన్స్‌సెల్‌కు 10 అర్జీలు

మధురవాడ: జీవీఎంసీ జోన్–1 కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 10 అర్జీలు వచ్చాయి. సోమవారం మధురవాడ జోనల్ కార్యాలయంలో ఏఎంహెచ్‌వో వెంకటరమణ నుంచి అర్జీలు స్వీకరించారు. మిథిలాపురి వుడాకాలనీలో ఆలయం, నివాసాలు మధ్యలో దోబీ ఖానా నిర్మాణం సరికాదని, బిల్డింగ్ ప్లాన్ రద్దయిన తర్వాత కూడా మిథిలాపురి వుడాకాలనీలో అదే భవనంలో నడుపుతున్న బ్రాంది షాపుపై నిర్వాహకులపై చర్యలు చేపట్టాలని త్రిమూర్తులు రాజు తదితరులు కోరారు. బృందావనగర్‌లో కల్యాణ మండపం నిర్మాణం చేయాలని.. బక్కన్నపాలెం కీర్తి రెసిడెన్సీ నుంచి 100 అడుగుల రోడ్డు మధ్య ఆక్రమణను అడ్డుకోవాలని, చంద్రంపాలెం రత్నగర్‌లో ఎల్ ఈడీ లైట్లు వెలగడం లేదని స్థానికుల ఫిర్యాదు చేశారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ఆనందపురం : మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ చెన్నా వరలక్ష్మి చెప్పారు. పలు చోట్ల సోమవారం మంచినీటి బోర్లు ఏర్పాటుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఎంపీపీ వరలక్ష్మి మాట్లాడుతూ ఏప గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందో వివరాలు సేకరిస్తున్నామని అవసరమైన చోట సమస్య పరిష్కారానికి నిధులు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోరాడ రాజబాబు, వైఎస్సార్సీపీ మీసాల సత్యనారాయణ, షిణగం రామారావు పాల్గొన్నారు.

ఐ.టి.ఐ./ఇంటర్
పాసైనవారికి, 3 సం॥ల ఒకేషనల్ డిగ్రీ చేసే అవకాశం.
డిగ్రీ పూర్తి అయ్యేలోపే స్టైఫండ్ మరియు ఉద్యోగం పొందే అవకాశం.
CMiT education with an edge
School of VOCATIONAL EDUCATION
DWARAKANAGAR, VIZAG.
97017 12356

LOST (SALE-DEED)
Document No. 1646/06-2006 in the name of Maitri Bobba was Lost on Dated 24-7-2017, while Travelling on Motorcycle by road in between MVP to Panduranga-puram. Please inform if anybody found. Contact: Bankapalli Venkata Gopi Sudhakar, flat No 104, Ozon Towers, D.No.1-107-7 & 8, MVP Colony, Visakhapatnam-530017. Mobile : 9000039990

ONE SITTING IN AP & OTHER STATE UNIVERSITIES
Degree, P.G., Poly.Diploma, B.Tech, M.Tech, M.Phil, Ph.D, B.P.T, M.P.T, B.Ed, All Paramedical Courses, Inter, 10th
IBMS COACHING CENTRE An ISO 9001-2008 Certified Regd. By Govt. of A.P. 721/2003
90306 46395

జ్యోతిష్యం నేర్చుకోండి
ICAS సంస్థ లో
1 సంవత్సర కోర్సు / క్రాష్ కోర్సు (15 రోజులు)
అడ్మిషన్లు జరుగుచున్నవి
గాయిత్రీ విద్యా పరిషత్ కాలేజి ద్వారకానగర్.
అమర్ కాన్సెప్ట్ స్కూల్ NADబాజీ జం॥
వివరాలకు : 9949156926, 9494389675

Education

■BSC (Agriculture)కి అడ్మిషన్లు జరుగుచున్నవి. అడ్మిషన్లు ఉన్న PRO / Consultants సంప్రదించండి : Sri Balaji AG BSC Nellore. Call : 81430 01008, 81430 02008. [N-3609]

Services

OLDAGE HOME

■ Seniors Citizen Home: వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. వైజాగ్. 96404 28395, 97047 13010. [V- 603730]

T.V. REPAIR



■ 96667 96771. TV రిపేరా? మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/c, ఫ్రిజ్, మైక్రో ఓవెన్, వాషింగ్ మిషన్ 1 సం॥ వారెంటితో రిపేర్ చేయబడును. శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్. [V- 596911]

SEPTIC TANK CLEANING



■ స్వచ్ఛభారత్ సెప్టిక్ ట్యాంక్ హైటెక్ మిషన్‌తో అతి తక్కువ ఖర్చుతో 5 ని.లలో మీసెప్టిక్ ట్యాంక్ క్లీన్ చెయ్యబడును. లోడికి 1300రూ. సంప్ర. 94926 56504, 81797 87223, 87900 63130 [V- 578064]

■ వెంకటేశ్వర సెప్టిక్ ట్యాంక్ హైటెక్ మిషన్‌తో తక్కువ ఖర్చుతో మీ సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. వాసన లేకుండా లోడికి రూ॥ 2500/- సంప్ర : వేపగుంట ఫోన్ : 99856 33726, 95339 84315 [V- 603734]

www.sakshi.com


WEIGHT LOSS



■ 5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14110]

Real Estate

PLOT FOR SALE



■ VUDA PLOTS @ 3950 per sq. yrd. are available at 2 km from Gold Star, Towards Visakha-Araku Road. Contact : 91332 53319, 99890 03796 [V-603728]

■ VUDA L.P. ప్లాట్లు : సబ్బవరం దగ్గర్లో హైవే ఫేసింగ్ & కొత్తవలస-అలమండ దగ్గర్లో శ్రీనందనం-మలబారు వేప మొక్కలతో ప్లాట్లు & భోగాపురం ఎయిర్‌పోర్ట్-విజయనగరం దగ్గర్లో ప్లాట్లు ✆ 73860 61553 [V-11617]

■ 2 లక్షలకే మున్సిపాలిటీ కాబోవు చోడవరం పరిధిలో రాబోవు NH-326కి దగ్గర్లో ప్లాట్లు @ 1,20,000/-కే రాజాంటౌను, R.T.C. ఇంజ॥ కాలేజి, సినిమా థియేటర్లకి 6 కి.మీ.లో ప్లాట్లు ✆ 91543 46486 [V-11620]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో 2 B/R, ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్ లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. ✆ 95057 22843 [B-244]

■ విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 99486 43388 [B-432]

FLAT FOR SALE



■ 2B/R 880Sft, F.No: 501 for sale. Sai Durga residency, Bharat Nagar, Bharat I.T.I. Road, Kurmannapalem, VSP. ✆ 89776 84307, 95154 45054 [V- 596879]

LEASE/RENT

■ 1st Floor Building 550 sfts & 2nd Floor 750 sft Shops, Hospitals, Offices, Hotels for Rent Pendurthi Junction. Cont: 9396949999 [C-617031]

Wanted

■ Wanted Teacher 8th, 9th & 10th Maths (part time) salary : Negotiatable. area pref : Murali nagar, Kancharapalem. Con : SAT School, Police Layout, Srinivasnagar-83338 68774 V- 603739]

■ గాజువాకలో క్రర్రీ పాయింట్‌లో పనిచేయుటకు అసిస్టెంట్ కటింగ్ మాస్టర్ (మగవారు) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర : 98851 67078 [V- 596881]

■ సివిల్ సైట్ ఇంజనీర్స్ : బిటెక్, డిప్లొమో సివిల్, సూపర్‌వైజర్స్ ఏదైనా డిగ్రీ చేసిన వారు & డ్రైవర్స్ కావలెను. సంప్ర : 79892 59476 [V- 603740]

■ Wanted Teachers: Higher Classes: Maths, Physical Science, Lower Classes: All Subjects. Springdales Public School, New Gajuwaka: 98481 99867 [V- 596903]

■ ప్రముఖ హాస్పిటల్‌లలో పనిచేయుటకు వార్డ్ బోయ్స్, ఆయాలు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్రదించు ఫోన్ నెంబర్లు : 86860 26333, 86860 31666 [V- 9777]

■ ప్రముఖ DS MAX కం॥లో (15-20,000/-) 180 మంది యువకులకు వెంటనే నియామకం. అ : MBA, MCA, P.G, డిగ్రీ, Dip, ITI, ఇంటర్, 10th. వ : 26 సం॥లోపు. ఫోన్ :95730 02016, 0891- 6569111. [V- 331]

■ 10th, ఇంటర్, డిగ్రీ చదివిన 30 సం॥ లోపు యువకులు వైజాగ్‌లో ప్రారంభించిన మా కంపెనీలో జాబ్ చేయుటకు కావలెను. శాలరి+బస్‌పాస్+ఫ్రీ రూం కలదు. ఇంటర్వ్యూలు వైజాగ్‌లో. ఫోన్ : 90008 18642 [V- 5772]

WANTED
Leading Nationalized Bank Subsidairy Looking for
* CAs/ Tax practitioners VRS or Retired bank managers/NRIs/Businessman/Housewifes
* Earning potential is more than 1 lac per month.
* Flexible employment with an opportunity for Foreign trips
For Details Contact
7893639999

■ విశాఖలో ప్రముఖ కంపెనీ కొరకు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ టెలికాలర్స్, ఫ్రంట్ ఆఫీస్, హౌస్ కీపింగ్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను.సంప్రదించండి ✆ 72078 88097 [V- 5]

■ Medical Coding Med lines provides Training with 100% Placement guidance in just 45 days. Contact: 6646606, 98664 44667. www.medlines.in [V- 325]

■ రిజిస్ట్రేషన్ గుర్తింపు పొందిన సంస్థ నందు రికార్డ్ వర్క్ చేయుటకు అభ్యర్థులు కావలెను. జీతం : 9000/- సంప్ర : 78934 96089. [P-872783]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

భారీగా గంజాయి స్వాధీనం



గంజాయి నిందితులతో సీఐ, ఎస్‌ఐలు

నర్సీపట్నం: భారీ ఎత్తున లారీలో తరలిపోతున్న గంజాయిని పట్టణ శివారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో అయ్యన్నకాలనీ వద్ద స్వాధీనం చేసుకుని, ఐదురుగుర్ని అరెస్టు చేసినట్టు పట్టణ సీఐ ఎస్.సింహాద్రినాయుడు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు గంజాయి తరలిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు సీఐ వాహనాల తనిఖీ నిర్వహించారు. చింతపల్లి వైపు నుంచి వస్తున్న లారీని తనిఖీ చేయగా తవుడు బస్తాల మాటున గంజాయి బస్తాలను గుర్తించారు. 1,620 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.32 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న దారకొండ మాజీ సర్పంచ్ కోజాల బాబురావు, వతల బందు, వరంగల్‌కు చెందిన శుభం ప్రణీత్ పాటిల్, శెట్టి మునిమ్మ, తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన కె.సత్తిబాబు(లారీడ్రైవర్)ను అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు. బాబురావు సోదరుడు జగత్‌రాయ్ పరారీలో ఉన్నాడని చెప్పారు. బాబూరావు, అతని సోదరుడు జగత్‌రాయ్ గంజాయి సాగు చేయడంతో పాటు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తుంటారని తమ విచారణలో తేలిందని సీఐ తెలిపారు. మిగిలిన వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఈ దాడుల్లో పట్టణ ఎస్‌ఐలు అప్పన్న, దామోదర్‌నాయుడు పాల్గొన్నారు.

పాలకుల చేతుల్లో ప్రజాస్వామ్యం బందీ



ధర్నా చేస్తున్న న్యాయవాదులు

విశాఖ లీగల్: పాలకుల చేతుల్లో ప్రజాస్వామ్యం బందీ అయిందని న్యాయవాదుల సామాజిక న్యాయసేవ సంస్థ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కె.రామజోగేశ్వరరావు విమర్శించారు. సోమవారం జిల్లా కోర్టు ఎదుట రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంఘటనల్లో అణచివేతకు పాల్పడుతున్న నేపథ్యంలో పలువురు న్యాయవాదులు కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పాలకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారాయని దుయ్యబట్టారు. ప్రభుత్వం తీరు మారకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. న్యాయవాదుల సంఘం పూర్వ అధ్యక్షుడు కె.ఎస్. సురేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల న్యాయపరమైన స్వేచ్ఛకు భంగం కలిగితే ప్రభుత్వాల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. వీటిలో కొన్ని సంఘటనలను వివరించారు. కార్యక్రమంలో అడ్వకేట్స్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ ప్రతినిధులు ఎంఎస్ఎస్ నాయుడు, చక్రవర్తి, రమణ తదితరులు ప్రసంగించారు. ధర్నాలో అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐఐపీఈ ప్రవేశాలకు స్పందన

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ(ఐఐపీఈ)లో ప్రవేశాలకు మంచి ఆదరణ లభించిందని సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తొలి రెండు దశల కౌన్సెలింగ్‌లో 35 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. కెమికల్ ఇంజినీరింగ్‌లో 20, పెట్రోలియం ఇంజినీరింగ్‌లో 15 సీట్లు భర్తీ అయ్యాయని పేర్కొన్నారు. మిగులు సీట్లకు ఈనెల 3న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఐఐపీఈలో చేరిన విద్యార్థులు కేంద్రం సంచాలకులు, అధ్యాపక బృందంతో సమావేశం అయ్యారన్నారు.



ముడసర్లోవకు మహార్దశ

రెండు కొండలు.. మధ్యలో పార్కు. చెంతనే భారీ జలాశయం.. ఇంతటి ప్రకృతి సోయగం ముడసర్లోవ సొంతం. అయినా ఇన్నాళ్లూ అభివృద్ధికి దూరమై.. సందర్శకుల ఆదరణకు నోచుకోకుండా నిరాదరణకు గురైంది. రెండేళ్ల నుంచి అభివృద్ధి కోసం సంస్థలు వస్తున్నా.. ప్రాజెక్టు మాత్రం పట్టాలెక్కలేదు. ఎట్టకేలకు ముడసర్లోవ ఓ సుందర నందనవనంగా రూపుదిద్దుకోబోతోంది. నగర సిగలో మరో ఆహ్లాదకరమైన ఆభరణం చేరనుంది. రూ.15 కోట్ల వ్యయంతో సీనియర్ ఆర్కిటెక్ట్ రూపొందించిన ప్రాజెక్టుకు వుడా ఓకె చెప్పేసింది. ఇక గ్రీన్ కార్పొరేషన్ అనుమతే తరువాయి.

- ప్రపంచస్థాయి పార్కుగా అభివృద్ధికి ప్రణాళిక
- సీనియర్ ఆర్కిటెక్ట్ నమూనాకు ఓకే
- గ్రీన్ కార్పొరేషన్ అనుమతే తరువాయి
- బుధవారం సమావేశం కానున్న అధికారులు


పార్కులో నిర్మించనున్న మినియేచర్ విలేజ్ నమూనా

విశాఖసిటీ:

మహావిశాఖ నగరంలో మరో పర్యాటక మణిహారం చేరనుంది. సిటీ సెంట్రల్ పార్కును అభివృద్ధి చేసిన తరహాలో ముడసర్లోవకు అత్యాధునిక హంగులు కల్పించేందుకు విశాఖ నగరాభివృద్ధి సంస్థ(వుడా) సిద్ధమవుతోంది. 70 ఎకరాల విస్తీర్ణంలో జలాశయం, మరో 80 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పరచుకున్న ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి పార్కుగా అభివృద్ధి తీర్చిదిద్దనున్నారు.

రెండేళ్ల నుంచి కసరత్తులు

రెండేళ్ల కిందటే దీనిపై వుడా కసరత్తు చేసింది. అప్పట్లో పుణె నుంచి వచ్చిన రెండు కంపెనీలు దీని అభివృద్ధికి ఆసక్తి చూపాయి. అయితే వాటికి అనుభవం లేకపోవడంతో పక్కన పెట్టారు. అదే సమయంలో సీనియర్ ఆర్కిటెక్ట్ రాజ్ ఎక్సిపిడిత్ ఇచ్చిన ప్రజెంటేషన్ ఆకట్టుకున్నప్పటికీ దాన్ని సైతం పక్కన పడేశారు. దీంతో ఈ ప్రాజెక్టు మూలన పడిపోయింది. ఇటీవల పాలక వర్గ సమావేశంలోనూ, సీఎం వచ్చిన సందర్భంలోనూ సెంట్రల్ పార్కుతో పాటు మరో పార్కు అభివృద్ధి చేయాలనే విషయం చర్చకు వచ్చింది. ఈ నేపథ్యంలో ముడసర్లోవ పార్కు తెరపైకి వచ్చింది. రాజ్ ఎక్సిపిడిత్ ఇచ్చిన ప్రెజెంటేషన్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండటంతో.. దాన్నే అభివృద్ధి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో అమరావతిలో రాజ్ ఎక్సిపిడిత్‌తో ఏపీ అర్బన్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్, వుడా, పట్టణాభివృద్ధి శాఖాధికారులు చర్చించనున్నారు.

విదేశీ తరహాలో

80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూభాగంలో దాదాపు 40 శాతం వరకూ పచ్చని వృక్షాలున్నాయి. వీటిని తొలగించాల్సిన అవసరం లేకుండానే రాజ్ ఎక్సిపిడిత్ ప్రాజెక్టు రూపొందించారు. అడుగు పెట్టింది మొదలు చివరి వరకూ ఆహ్లాదకరమైన, ఆనందదాయకమైన వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్నారు. చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసేలా డిజైన్లు రూపొందించారు. మొత్తం రూ.15 కోట్లతో పార్కు నిర్మాణం చేపట్టాలని అంచనా వేస్తున్నారు.

ప్రైవేట్ సంస్థలకు నో

ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు సమాయత్తమవుతున్న వుడా ప్రైవేటు భాగస్వామ్యంతో తీసుకెళ్లకూడదని నిశ్చయించింది. ప్రైవేటు సంస్థతో జతకడితే.. సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండదనీ.. అందుకే సొంతంగా నడిపేందుకు మాత్రమే మొగ్గుచూపుతున్నామని వుడా వీసీ బసంత్‌కుమార్ తెలిపారు. ఓవైపు అందరికీ ఆహ్లాదం, మరోవైపు వుడాకు ఆదాయం వచ్చేలా ముడసర్లోవ త్వరలోనే విశాఖ వాసులకు అందుబాటులోకి వస్తుందన్నారు. రూ.15 కోట్ల నిధులు సమకూర్చుకొని ప్రాజెక్టును ముందుకు తీసుకెళతామని వివరించారు.

చేపట్టబోయే నిర్మాణాలు ఇవీ

- యోగా, మెడిటేషన్ జోన్
- మినియేచర్ గోల్ఫ్ కోర్స్
- ఆలీబాబా 40 దొంగలు
- ఇగ్లూ విలేజ్
- ఓపెన్, క్లోజ్‌డ్ ఈవెంట్స్ ఏరియాలు
- ఔట్‌డోర్ జిమ్నాజియం
- జంగిల్ బుక్ తరహా ట్రీ హౌస్
- అల్లాదీన్ అద్భుత దీపం
- మినియేచర్ విలేజ్
- ఐస్ ఏజ్ మోడల్
- ఫ్యామిలీ ప్లే ఏరియా
- కన్వెన్షన్ సెంటర్
- మినియేచర్ రెడ్ ఇండియన్ విలేజ్
- వాటర్ స్పోర్ట్స్ హబ్
- మేజ్ ప్లే జోన్

వుడాకు సిబ్బందే బలం

- వీసీ బసంత్‌కుమార్
- ఇద్దరికి సత్కారం



రామతీర్థను సత్కరిస్తున్న వీసీ,సత్కారం అందుకున్న సత్యనారాయణమూర్తి దంపతులు

విశాఖసిటీ: సిబ్బంది ఉన్నత వ్యక్తిత్వమే విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా)కు అసలైన ఆస్తులని వీసీబసంత్‌కుమార్ అన్నారు. వుడాలో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన చీఫ్ అర్బన్ ప్లానర్ బి.రామతీర్థ, ఆపరేటర్ జి.సత్యనారాయణమూర్తిల సన్మాన సభను వుడా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రామతీర్థ, సత్యనారాయణమూర్తిలను వీసీతో పాటు పలువురు అధికారులు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ 1975 నుంచి వుడాలో సేవలందించిన రామతీర్థ వ్యక్తిత్వంగా అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఏ ప్రభుత్వ సంస్థలోనైనా సిబ్బంది ఉన్నత విలువలు కలిగి ఉంటేనే అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలమని సూచించారు. కార్యక్రమంలో వుడా సెక్రటరీ శ్రీనివాస్, సీఏఓ హరిప్రసాద్, డీఎఫ్ఓ రాజారావుతో పాటు వుడా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

‘ఆర్టిస్ట్రీ’ బ్రాడెండ్ జువెలరీ షో

- మలబార్‌లో 6 వరకు ప్రదర్శన



అభరణాలు వేసుకుని ప్రదర్శన ఇస్తున్న యువతి

ద్వారకానగర్ (విశాఖదక్షిణ) : ఆశీలమెట్టలోని మలబార్‌గోల్డ్ డైమండ్స్ షోరూంలో ‘ఆర్టిస్ట్రీ ’ బ్రాడెండ్ జువెలరీ షో నిర్వహించారు. ఈ ప్రదర్శనలో బంగారం, వజ్రాభరణాలు, జాతి రత్నాభరణాలు ప్రదర్శించారు. నగరానికి చెందిన యువతి బంగారు ఆభరణాలు ధరించి ఫోజులిచ్చింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ‘ప్రెష్యా’ జాతిరత్నాభరణా, భారతీయ ప్రాచీన సంప్రదాయ ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రదర్శన ఆగస్టు 6 వరకు ఉంటుందని తెలిపారు.

అధ్యయనానికి యూపీ బృందం

- స్వచ్ఛవిశాఖ, శానిటేషన్‌పై పరిశీలన
- నేడు నగరానికి రాక

గాజువాక : స్వచ్ఛ విశాఖ, బహిరంగ మల విసర్జన నిర్మూలన, శానిటేషన్‌లపై అధ్యయనానికి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్ల బృందం రానుందని జీవీఎంసీ గాజువాక జోనల్ సహాయ ప్రజారోగ్యాధికారి డాక్టర్ ఎస్.జయరామ్ తెలిపారు. గాజువాక జోనల్ శానిటేషన్ కమిటీ సభ్యులతో సోమవారం ఆయన మాట్లాడారు. ఆగస్టు ఒకటిన విశాఖ వస్తున్న బృందం తొలిరోజు నగరంలోని రోడ్లు, డ్రైనేజీలు, సామాజిక, వ్యక్తిగత మరుగుదొడ్లను సందర్శించి వాటి పనితీరుపై అధ్యయనం చేస్తారన్నారు. రెండో తేదీన గాజువాక పట్టణంలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓడీఎఫ్, శానిటేషన్, మరుగుదొడ్లను అమలు పర్చడం, బహిరంగ మల విసర్జన నిరోధానికి జీవీఎంసీ తీసుకొంటున్న చర్యలను తెలుసుకోవడం కోసం జోనల్ అధికారులు, జోనల్ శానిటేషన్ కమిటీ సభ్యులతో సమావేశమవుతారని తెలిపారు. సమావేశంలో జోనల్ శానిటేషన్ కమిటీ సభ్యులు జి.సువర్ణారెడ్డి, బలిరెడ్డి సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామారావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ జయరామ్

బాక్సైట్ కథ కంచికి..

- పర్యావరణ అనుమతులు చెల్లవు
- గ్రీన్ ట్రిబ్యునల్ అడ్డుపుల్ల
- పదేళ్లు దాటడమే కారణం

చింతపల్లి (పాడేరు): విశాఖ ఏజెన్సీలోని బాక్సైట్ ఖనిజంపై చంద్రబాబు ప్రభుత్వం అప్పట్లోనే కన్నేసింది. 2014లో మళ్లీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మన్యంలోని చింతపల్లి, జి.మాడుగుల, గూడెంకొత్తవీధి, ఒడిశాలోని చిత్రకొండ తాలూకాలోని 4 బ్లాకుల్లో 11,62 హెక్టార్లలో బాక్సైట్ ఖనిజ సంపద ఉంది. మొత్తం 11 కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న బాక్సైట్ నిక్షేపాలు దాదాపు 2.34 మిలియన్ టన్నుల వరకు ఉంటాయి. బఫ్ఫర్‌జోన్‌లో 5 కిలోమీటర్ల మేర 31 గ్రామాలు ఉన్నాయి. బాక్సైట్ తవ్వకాలు జరిపితే ఈ గ్రామాలన్నీ ఖాళీ చేయకతప్పదు. సేఫ్టీ జోన్‌లో 13 కిలో మీటర్ల మేర 150 గ్రామాలు ఉన్నాయి. అవసరమనుకున్నప్పుడు ఈ గ్రామాలు కూడా ఖాళీ చేయక తప్పదు. మన్యంలో బాక్సైట్ తవ్వకాలకు బీజం వేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే. 2004లో అధికారం కోల్పోయిన తరువాత కాంగ్రెస్ హయాంలో బాక్సైట్‌కు వ్యతిరేకంగా ఆ పార్టీ నేతలతో ఉద్యమాలు చేయించారు. గిరిజనుల నుంచి వ్యతిరేకత రావడంతో అప్పటి ప్రభుత్వం మిన్నకుండిపోయింది. 2014లో అధికారంలోకి వచ్చిన బాబుకు మళ్లీ ఖనిజ సంపదపై కన్నుపడింది. ఆదివాసీ దినోత్సవం నాడే విశాఖపట్నంలో బాక్సైట్ తవ్వకాలపై ప్రకటన చేశారు. దీంతో గిరిజనుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది. బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి గతంలో జర్రిల పంచాయతీ తీర్మానం చేసినట్టు చంద్రబాబు విడుదల చేసిన శ్వేతపత్రంలో పేర్కొన్నారు. అప్పట్లో ఆ పార్టీకి చెందిన సాగిన వెంకటరమణ సర్పంచ్‌గా ఉన్నారు. సీఎం ప్రకటనతో అవాక్కయిన వెంకటరమణ తాను తీర్మానం చేయలేదని ప్రతిపక్ష నేత, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో చింతపల్లిలో జరిగిన బహిరంగ సభలో వెల్లడించారు. అయినా మావోయిస్టుల ఆగ్రహానికి ప్రాణాలు కోల్పోయారు. బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అనుపెరగని పోరాటాలు చేశారు. జర్రిల ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు కాలినడకన వెళ్లి ప్రాణాలు ఉన్నంత వరకు మీతో పోరాటాలకు సిద్ధమని అభయమిచ్చారు. చింతపల్లి సభలో బాక్సైట్‌కు వ్యతిరేకంగా చంద్రబాబును విమర్శిస్తూ మాట్లాడినందుకు ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యేపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. అయినా ఆమె వెనక్కు తగ్గలేదు. అసెంబ్లీలో బాక్సైట్‌పై ప్రభుత్వాన్ని నిలదీసేవారు. గ్రామాల్లో పోరాటాలు చేసేవారు. బాక్సైట్ తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభించి పదేళ్లు దాటినందున కారం చెల్లిందని, తవ్వకాలు జరపాలంటే మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ జరిపి, పర్యావరణ అనుమతులు తీసుకోవాలని గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఇలా బాక్సైట్ కథ కంచికి చేరడంతో గిరిజనులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

దేవీపుత్రులు

- మత్స్యకారులు.. భక్తిస్వరూపులు
- తిక్కవానిపాలెంలో 14 ఆలయాల నిర్మాణం
- మరో 16 నిర్మాణానికి సన్నాహాలు





వారంతా మత్స్యకారులు.. సంద్రానికి మిత్రులు... సాగరుడు ఎన్ని ఆటపోట్లకు గురిచేసినా గంగమ్మపై భారం వేసే భక్తి స్వరూపులు..తమ గుండె గుడిలో కొలువైన అమ్మవార్లకు ఆలయాలు నిర్మించాలని భావించారు. ఆ గ్రామంలో మొత్తం 30 కుటుంబాలున్నాయి. ఒక్కో కుటుంబం ఒక్కో గుడిని కట్టించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే 14 ఆలయాలు నిర్మించారు. త్వరలోనే మరో 16 దేవాలయాలను నిర్మించే పనిలో ఉన్నారు. ఇన్ని దేవాలయాలు ఉన్న ఆ గ్రామం..భక్తిభావంతో నిండిన గంగపుత్రుల కథే ఇది...

– పరవాడ (పెందుర్తి)

సముద్రంపై చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గంగపుత్రులకు ఆచార సంప్రదాయాలతో పాటు దైవభక్తి అధికంగా ఉంటుందని నిరూపిస్తున్నారు పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం శివారు తిక్కవానిపాలెం గ్రామ మత్స్యకారులు. సముద్రతీరాన గల తిక్కవానిపాలెం గ్రామంలో పన్నెండు వందల మంది జనాభా నివసిస్తున్నారు. తమ వృత్తిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగిపోవాలని ఆ గ్రామస్తులు నిత్యం గ్రామ దేవతలను కొలుస్తారు. ఆ గ్రామ ప్రజలకు గ్రామ దేవతలపై ఉన్న దైవభక్తి అంతాఇంత కాదు. ఏకంగా గ్రామంలో 30 గ్రామ దేవతల ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 14 గ్రామ దేవతల ఆలయాలను ఏర్పాటు చేసి అమ్మవార్లపై తమకున్న అమితమైన దైవ భక్తిని చాటుకొన్నారు. మిగిలిన 16 గ్రామ దేవతల ఆలయాలను త్వరలో నిర్మించడానికి గంగపుత్రులు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామస్తులు ఏటా మే నెలలో నూకాలమ్మ, బంగారమ్మ, పరదేశిమ్మ, పైడిమాంబ, సత్తెమ్మ అమ్మవార్ల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. ఇదిలావుండగా ప్రధాన పండగగా జరుపుకుంటున్న పైన పేర్కొన్న అమ్మవార్లను గ్రామస్తులు కుటుంబాల వారీగా విభజించి ఒక్కొక్క కుటుంబం ఒక్కొక్క పండుగను జరుపుకుంటారు. గ్రామంలో దూడ, చేపల, తిక్కాడ, సూరాడ తదితర ఇంటి పేర్లతో కూడిన 30 కుటుంబాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. కుటుంబఋరంగా కొలిచే అమ్మవార్లను కమ్మల పాకలో నిలుపుకొని పండగలు జరుపుకొనే వారు. అలాకాకుండా కుటుంబాల వారీగా కొలుస్తున్న అమ్మవార్లకు పక్కా ఆలయాలు నిర్మించాలని పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మండలంలో గ్రామ దేవతల ఆలయాలు అధికంగా ఉన్న గ్రామంగా తిక్కవానిపాలెం ప్రసిద్ధికెక్కింది.

కుటుంబానికో ఆలయం



గ్రామంలో నివసిస్తున్న 30 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి ఒక ఆలయం చొప్పున వేర్వేరుగా ఆలయాలు నిర్మించుకొని పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. ఇప్పటి వరకు 14 కుటుంబాల వారు ఆలయాలు నిర్మించుకొన్నారు. మరో 16 కుటుంబాల వారు ఆలయాలు నిర్మించుకోవలసి ఉంది. ప్రస్తుతం మూడు ఆలయాల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. అన్ని కుటుంబాలు కలిసి ఏడాది కొక పర్యాయం ప్రధాన పండుగను ఘనంగా జరుపుకొంటాం.

– తిక్కాడ అప్పన్న, గ్రామ పూజారి

గంగపుత్రులకు దైవభక్తి ఎక్కువ



సముద్రంపై చేపల వేటకు వెళ్లే సమయంలో ఇంటి అమ్మవార్లకు నమస్కరించి వేటకు బయలు దేరుతాం. వలలకు చేపలు బాగా చిక్కి ఎటువంటి నష్టాలు జరగకుండా ఇంటికి చేరాలని అమ్మవార్లను వేడుకోవడం తమకు అలవాటు. అందువల్ల కుటుంబఋ పరంగా అమ్మవార్లను నిలుపుకొంటాం. ఇంటి అమ్మవార్లు కొలిస్తే ఎల్లప్పుడు మంచి జరుగుతుందని తమ నమ్మకం. అందుకే అమ్మవార్ల ఆలయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తాం.

– దూడ ముత్యాలు, మత్స్యకారుడు



నూకాలమ్మ వారి ఆలయం



నూకాలమ్మ, బంగారమ్మ, పరదేశమ్మ వార్ల ఆలయం



నూకాంబిక అమ్మవారి ఆలయం

ఘనంగా శ్రావణలక్ష్మి పూజలు

డాబాగార్డెన్స్(విశాఖదక్షిణ):

నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణలక్ష్మి పూజలు సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 8 గంటలకు వేదమంత్రాలు, నాదస్వర వాదనం నడుమ మధ్య చేపట్టిన శ్రీలక్ష్మీ పూజలో 12 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. పూజలో పాల్గొనదలచే భక్తులు పూజా రుసుముగా రూ.400 చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.జ్యోతిమాధవి తెలిపారు.

నేడు అష్టదళ పద్మారాధన

అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్నట్టు ఈవో తెలిపారు. పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లిస్తే వారి తరపున దంపతులను ప్రత్యేక పూజకు అనుమతించనున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 0891–2566514, 2711725 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.



శ్రావణలక్ష్మి పూజలో పాల్గొన్న ఉభయదాతలు, వేదపండితులు

ప్రణ

– ప్ర

శాస్త్రీయ సంగీతం
సంపదగా కళలను
పాశ్చాత్య ఒరవడిల
కళలకు జీవంపోస్తూ అదే జీవి
పక్క చదువుకు ఆటంకం కాకు
ముత్తాతల తరాల నుంచి నుం
చెందిన శ్రీద్వారం మ్యూజిక్ అ
కళపై శిక్షణ ఇస్తూ సంగీత సేవ
సాగరంలో మునిగితేలుతున్నా

విద్యార్థుల్లో దాగి సంగీత కళా నైపు
దుకు శ్రీద్వారం సంగీత అకాడమీ గత ప
సంగీతంపై శిక్షణ ఇస్తోంది. ఆధునిక, ప్ర
గీతాలతోపాటు శాస్త్రీయ సంగీతం, అన్న
లలిత సంగీతం, త్యాగరాజు కీర్తనలు, భ
జానపద సంగీతం తదితర అంశాలను శి
న్నారు. ప్రధానంగా సంగీత రీతులు, స్వ
పొందటం విశేషం.

సంగీతం నేర్చుకునేవారికి ఉత్సాహం

పిల్లలు విన్న ప్రతి పాటనూ పాడమని త
హించాలి. ఏది పాడినా మంచిదే! సంగీత
ముఖ్యం. అందుకని విని నేర్చుకొని ఏది
వికాసానికి తోడ్పడుతుంది. తాము నేర్చు
కచేరీల్లో వినిపించే సంగీతానికి గల సంబ
కూడా విద్యార్థులు అనుక్షణం గమనిస్తూ



**త్యాగరాజును సత్కరిస్తున్న సినీ దర్శకేంద్ర
కె. రాగవేంద్రరావు, సంగీత దర్శకుడు కీ**

సంగీతంటే చిన్నప్పటి నుంచి

కుటుంబసభ్యులతో నేను యూఎస్ఏలో ఎయిత్‌గ్రేడ్ చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి సంగీతమంటే చాలా ఇష్టం. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వారానికి రెండు మూడు రోజులు శాస్త్రీయ సంగీతంలో కర్ణాటక డివోషనల్ మ్యూజిక్ నేర్చుకుంటున్నాను. సంగీతం నేర్చుకోవడం వల్ల చదువుపట్ల ఏకాగ్రత పెరుగుతోంది. మా ఇంట్లో తె
కుంటాం. వారి స్ఫూర్తితో సంగీతంపై మ
టికే అమెరికాలోని హిందూ దేవాలయా
మాలు నిర్వహించాను.

– సం

...తి ప్రణతి..

...ణవ నాద జగతికి..

...పై మక్కువ తక్కువైపోతున్న నేటి రోజుల్లో..వారసత్వ
... అందిపుచ్చుకుని సాగడం అరుదు. యువతరమంతా
...లో పడి కొట్టుకుపోతుంటే, దానికి భిన్నంగా శాస్త్రీయ
...త గమనంగా సాగుతున్నారీ యువతీ,యువకులు. ఒక
...ండా..ఎన్ని అడ్డంకులు ఎదురైనా కళే తమ జీవననాదమంటున్నారు. తాత
...చి అందిపుచ్చుకున్న వారసత్వ సంపదనుకొన సాగిస్తున్నారు నగరానికి
...కాడమీ నిర్వాహకులు. దేశీయ, విదేశీయులకు ఆన్‌లైన్‌లో సంగీత
...లో తరిస్తోంది. ఇక్కడ శిక్షణ పొందుతున్న గాయకులు సరిగమల
...రు.

– విశాఖ–కల్చరల్

- సుస్వరాల సంగీత 'ద్వారం'
- ఎందర్నో సంగీత కళాకారులుగా తీర్చిదిద్దుతున్న మ్యూజిక్ అకాడమీ



పొందిన అవార్డులు, రివార్డులతో అకాడమీ విద్యార్థులు

...ణ్యాలను వెలికితీసేం
...న్నెండేళ్లగా కర్ణాటక
...చీన సంగీతం, దేశభక్తి
...మయ్య సంకీర్తనలు,
...క్తిగీతాల సప్తస్వరాలు,
...క్షణ పొందుతూ తరిస్తు
...ర గతులపై అవగాహన

...ఉండాలి
...ల్లిదండ్రులు ప్రోత్స
...ంలో అనుకరణ
...పాడినా అది పిల్లల
...కొంటున్న సంగీతానికి,
...ంధాలను, తేడాను
...ఉండాలి.



...ద్రుడు
...రవాణి

... ఇష్టం



...తెలుగులోనే మాట్లాడు
...క్కువ పెరిగింది. ఇప్ప
...ల్లో గాత్ర కచేరీ కార్యక్ర
...
...జన సాయి, యూఎస్ఏ

నేర్చుకోవాలనే ఆసక్తి ఉండాలి



విశాఖలో 2000 సంవత్సరంలో శ్రీద్వారం మ్యూజిక్ అకాడమీ ఏర్పాటు చేస్తూ సంగీత సేవాను చేస్తున్నాం. అకాడమీ ద్వారా స్థానికులకే కాకుండా విదేశీయులకూ కర్ణాటక శాస్త్రీయ సంగీతం, భక్త సంగీతాన్ని ఆన్‌లైన్ ద్వారా నేర్పిస్తున్నాం. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ(హైదరాబాద్) నిర్వహించే కర్ణాటక శాస్త్రీయ సంగీత డిప్లొమా (ఆరేళ్ల కోర్సు) సర్టిఫికెట్‌లను అందజేస్తున్నాం. పలు తెలుగు టీవీచానల్స్‌లో నిర్వహించే సంగీత ఈవెంట్స్‌లో పాల్గొనడం విశేషం. ఇటీవల విశాఖలో శ్రీవేంకటశ్వర భక్తి ఛానల్ నిర్వహించిన అన్నమయ్యపాటకు పట్టాభిషేకం సంగీతం సినీ దర్శక దిగ్గజాలు దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు, సంగీత దర్శకుడు ఎం.కిరవాణీ, సినీ నేపథ్యగాయని సునీతల సమక్షంలో అన్నమయ్య సంకీర్తలు ఆలపించే భాగ్యం అకాడమీ విద్యార్థులకు దక్కింది. **– డాక్టర్ ద్వారం వీకేజీ త్యాగరాజు,** మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకులు

మ్యూజిక్ కంపోజ్ చేస్తా



న్యూరెజెన్సీలో నివాసముంటున్నా. సిక్స్‌క్లాస్ పాస్ అయ్యాను. ప్రస్తుతం హాలీడేస్ కావడంతో తాతగారింటికి వైజాగ్ వచ్చా. ఇక్కడ నాలుగు నెలల నుంచి వయొలెన్ నేర్చుకుంటున్నాను. సంగీత వాయిద్యాలంటే చాలా ఇష్టం. తెలుగు మ్యూజిక్‌ను కంపోజింగ్ చేస్తాను. తెలుగు భాష, సంగీతం, వాయిద్యమంటే చాలా ఇష్టం అందుకనే ఇక్కడ నేర్చుకుంటున్నా..

– సూర్యవెంకట సత్యసాయి రామశిరా రాళ్లపల్లి

సంగీతాన్ని అనుకరిస్తాను



సంగీతాన్ని అనుకరించడం నేర్చుకున్నా. అందుకే శ్రద్ధగా వినడం నేర్చుకొన్నా.ఏది పాడినా అది మన వికాసానికి తోడ్పడుతుందని గ్రహించాను.సంగీతం పాడుతున్నప్పుడు కొన్ని చిటికాలుతెలుసుకున్నా. పాడుతున్నప్పుడు శ్రుతి, లయ తప్పుతున్నాయో లేదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నేర్చుకున్నదంతా అనుక్షణమూ మననం చేసుకుంటూ ఉండాలి.

–అలేఖ్య, విద్యార్థిని



సంగీత శిక్షణలో నిమగ్నమైన యువతీ,యువకులు

జీవితంలో అంతర్భాగం సంగీతం



ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాను. సంగీతం మా వారసత్వ సంపద. ద్వారం వారి వంశంలో ఎందరో మహానుభావులు సంగీత విధ్వాంసులుగా కీర్తిప్రతిష్టలు పొందారు. తాను వారి వంశంలో పుట్టినందుకు గర్వపడుతున్నాను. నా జీవితంలో ఓ అంతర్భాగం సంగీతం. ఏ దేశ సంగీతానికైనా ' స రి గ మ ప ద ని' ఈ సప్త స్వరాలే మూలం. వినసొంపైన ప్రతి సంగీతం ఆమోద యోగ్యమే. పండితులు, పామరులు ఎవరికి తోచిన విధంగా వారు సంగీతాన్ని తమదైన శైలిలో మలుచుకుంటారు. అలా నేను నా జీవితాన్ని సంగీతంగా మలుచుకుంటాను.

– ద్వారం వరద నారాయణ ప్రియ భావన

సింగర్ అవ్వాలని ఉంది



9వ తరగతి చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి సంగీతం నేర్చుకోవాలనే ఉత్సాహం ఎక్కువ. నిరాశ పడకుండా ఆత్మ విశ్వాసంతో నిత్యం శాస్త్రీయ రాగాలపనతో సాధన చేస్తుంటాను. కర్ణాటక సంగీతంతోపాటు భక్తి సంగీతం నేర్చుకుంటున్నా. ఇటీవలే రేడియో సిటీ జూనియర్స్ విభాగంలో సూపర్ సింగర్ విన్నర్‌గా నిలిచా. సౌత్ ఇండియన్ కర్ణాటక అసోసియేషన్ (హైదరాబాద్) నిర్వహించిన కర్ణాటక సంగీత పోటీల్లో గెలుపొందాను.

– సరస్వతల భాగ్యసాయి

మంచి గుర్తింపు పొందాలని...



బీవీకే కాలేజీలో డిగ్రీ చదువుతున్నా. ప్రస్తుతం ద్వారం త్యాగరాజు వద్ద నిష్ట కర్ణాటక, భక్తి సంగీతం, రమ్యకిరణ్మయి వద్ద వయొలిన్ వాయిద్యసంగీతం నేర్చుకుంటున్నా. ఇప్పటికే చాలా పోటీల్లో పాల్గొన్నాను. విశాఖపట్నం నుంచి ఆల్ ఇండియా రేడియో కాంపిటేషన్‌లో పాల్గొని రాష్ట్రస్థాయి అవార్డు సాధించా. హర్యానాలో జాతీయస్థాయిలో నిర్వహించిన సంగీత పోటీల్లో తృతీయ బహుమతి లభించింది. ఇటీవల వైజాగ్‌లో నిర్వహించిన అన్నమయ్య పాటకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నా. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కర్ణాటక గాత్ర సంగీత పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతగా నిలిచా.

– తాడేపల్లి సునాయినా, బీఏ, బీవీకే కాలేజీ

ఓ పక్క ఉద్యోగం.. మరోపక్క సంగీతం



నేను ఈస్టుకోస్టు రైల్వేలో స్టేషన్‌మాస్టర్‌గా పనిచేస్తున్నారు. సంగీతమంటే ఎనలేని ఇష్టం. ఒక పక్క ఉద్యోగం చేస్తూ .మరోపక్క సంగీతం నేర్చుకుంటున్నాను. ఆ ఆసక్తితోనే సంగీతంలో డిప్లొమా చేసిన తర్వాత ఏయూలో ఎంఏ సంగీతం పూర్తి చేశాను. మళ్లీ కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో కొత్త బాణీల కోసం శ్రీద్వారం మ్యూజిక్ అకాడమీలో చేరి మరికొన్ని మెళకువలు నేర్చుకుంటున్నా. ఆల్ ఇండియా రేడియోలో భక్తి సంగీతంలో గ్రేడ్ వన్‌గా పాల్గొనడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే సహస్ర సంగీత సేవలో పాల్గొన్నా. విజయవాడలో సినీ సంగీత పోటీలకు ఎంపికయ్యా.


– ఎస్.ఎ.రాజు, ఈస్టుకోస్టు రైల్వే స్టేషన్‌మాస్టర్

మ్యూజిక్‌నే కెరీర్‌గా ఎంచుకున్నా



ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ మ్యూజిక్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి మ్యూజిక్ ఇష్టం వల్ల నా కెరీర్ కూడా మ్యూజిక్‌లోనే సాధించాలని నిర్ణయించుకున్నాను. ఇక్కడ శాస్త్రీయ కర్ణాటక, భక్తి సంగీతం నేర్చుకుంటున్నాను. వయొలిన్ సంగీతం రమ్యకిరణ్మయి వద్ద నేర్చుకుంటున్నాను. ఇటీవల సంగీతంలో యువతరం అనే అవార్డు వచ్చింది. రాజమండ్రి పుష్కరాల్లో కూడా ప్రదర్శన ఇచ్చా. భారతీయ సంగీతానికున్న గొప్పతనం దేనికీ లేదు.

– సత్య మంజారి, బీఏ మ్యూజిక్ ఆఖరి సంవత్సరం



యువజనోత్సవాలకు ఆహ్వానం

ప్రతిభావంతులైన యువతకు ఇదో వేదిక

డివిజన్ నుంచి జాతీయ స్థాయి వరకు పోటీకి అవకాశం

15 నుంచి 29 ఏళ్ల లోపు వారికి చాన్స్

యువజన వ్యవహారాల శాఖ నిర్వహణ

డాబాగార్డెన్స్:

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశాల మేరకు డివిజన్, జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ సాంస్కృతిక పోటీలను డివిజన్, జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్టు చెప్పారు. 15 నుంచి 29 ఏళ్ల లోపు వయస్సు గల యువతీ యువకులు అర్హులని తెలిపారు. డివిజనల్ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయి పోటీలకు అర్హులని, జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హులని, రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలకు అర్హులని పేర్కొన్నారు.

ఇవీ అంశాలు

జానపద నృత్యాలు (గరిష్ఠంగా 20మంది), జానపద గీతాలు (గరిష్ఠంగా వాయిద్యకారుల సహ 10మంది), చిరు నాటిక (గరిష్ఠంగా 12మంది), వక్తృత్వ పోటీలు (ఆశువు) (ఇంగ్లీషు/హిందీ), సంప్రదాయ గాత్రం(హిందుస్థానీ/కర్ణాటక సంగీతం), సంప్రదాయ నృత్యం (మణిపురి, ఒడిస్సీ, కథక్, భరతనాట్యం, కూచిపూడి), సంప్రదాయ వాయిద్యం (పిల్లనగ్రోవి, వీణ, సితార– కర్ణాటక/హిందుస్థానీ సంగీతం మాత్రమే), మృదంగం, తబలా, హార్మోనియం (లలిత సంగీతం బాణీ) గిటార్ (భారతీయ/వెస్టన్ సంగీతం).

పోటీల్లో పాల్గొనదలచే యువ కళాకారులు సొంత ఖర్చులతో హాజరు కావాలి. పోటీ ముగిసే వరకు ఉండాలి. పక్క వాయిద్యాలు/సహాయకారులను ఎవరికి వారే సొంతంగా ఏర్పాటు చేసుకోవాలి.

జానపద నృత్యాలకు సంబంధించి లైవ్ ఆర్కెస్ట్రా లేక పాడిన వారిని ఏర్పాటు చేసుకోవాలి. గత మూడేళ్లలో జాతీయ స్థాయిలో పాల్గొన్న వారు ఈ పోటీలకు అనర్హులు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన విషయాల పైనే పోటీలు ప్రదర్శించాలి. సినిమా పాటలు అనుమతి లేదు.

మరిన్ని వివరాలకు జిల్లా యువజన సంక్షేమ అధికారి/ముఖ్య కార్యనిర్వాహణాధికారి, సెట్విస్ (విశాఖపట్నం)ను నేరుగా గానీ లేదా 0891–2558291 నంబరుకు ఫోన్ చేసి ద్వారా కానీ సంప్రదించవచ్చు.

దరఖాస్తు ఇలా..

డివిజనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే యువతీ యువకులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి/మున్సిపల్ కమిషనర్ కార్యాలయం నుంచి దరఖాస్తులు పొందాలి. పూర్తి చేసిన దరఖాస్తులను ఆయా డివిజన్ ప్రధాన కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి స్వయంగా గానీ, పోస్టు ద్వారా గానీ పంపాలి. లేదా ఛ్ఛొట్భ్రిజీట ఃజర్ఘ్చుజీ .ఛౌర్ఘు ద్వారా ముఖ్య కార్యనిర్వాహణాధికారి, సెట్విస్, విశాఖపట్నంకు చేరేట్టు పంపాలి.

ఇవీ వేదికలు

పాడేరు యూత్ ట్రెనింగ్ సెంటర్ వద్ద ఆగస్టు 8న యువజనోత్సవం జరగనుంది. దరఖాస్తులు ఆగస్టు 5లోగా అందాలి.

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆగస్టు 22న యువజనోత్సవం జరగనుంది. దరఖాస్తులు ఆగస్టు 19లోగా అందాలి.

అనకాపల్లి వేల్పులవీధి సీతారామ కల్యాణమండపం వద్ద ఆగస్టు 29న యువజనోత్సవం జరగనుంది. దరఖాస్తులు ఆగస్టు 26లోగా అందాలి.

విశాఖపట్నం సిటీకి సంబంధించి విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 8న యువజనోత్సవం జరగనుంది. దరఖాస్తులు సెప్టెంబర్ 5లోగా అందాలి.

దాసుడి తిరుగు పయనం రేపు



లక్ష్మీకాంత్ నాయక్ దాస్

సింహాచలం (పెందుర్తి): సింహగిరిపై మూడు నెలలపాటు ఉండి వరాహ లక్ష్మీనృసింహస్వామిని విశేషంగా సేవించిన లక్ష్మీకాంత్ నాయక్ దాస్ బుధవారం స్వగ్రామానికి తిరుగు పయనం కానున్నారు. ఒడిశాలోని పట్టుపురానికి చెందిన దాస్ ఆరోజు మధ్యాహ్నం మూడు గంటలకు సింహగిరి నుంచి తన పరివారంతో బయలుదేరనున్నారు. దాసుడి కుటుంబం తరతరాలుగా స్వామిని సేవిస్తున్న సంగతి తెలిసిందే. నాటినుంచి నేటి వరకు ఏటా మూడు నెలలపాటు సింహగిరిపై ఉండి స్వామికి సేవలందించడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా ఈ ఏడాది మేలో వచ్చిన లక్ష్మీకాంత్ నాయక్ దాస్ మూడు నెలలపాటు స్వామికి విశేష సేవలందించారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ. 75.2 లక్షలు

సింహాచలం (పెందుర్తి): వరాహ లక్ష్మీనృసింహస్వామి హుండీ ద్వారా 20 రోజులకు రూ. 75,20,195 లభించినట్టు సింహాచల దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్ తెలిపారు. సింహగిరిపై స్వామివారి ఆలయ బేడా మండపంలో సోమవారం హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నగదుతో పాటు 61.38 గ్రాముల బంగారం, 5.520 కిలోల వెండి లభించినట్టు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన లెక్కింపులో దేవస్థా అధికారులు, సిబ్బంది, శ్రీ హరి స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అవినీతి దర్యాప్తు కాలపరిమితి కుదింపుపై హర్షం

విశాఖసిటీ : అవినీతి ఆరోపణలపై చేసే దర్యాప్తు కాల పరిమితి 94 నెలల నుంచి 18 నెలలకు కుదించడం హర్షణీయమని ఆలిండియా యాంటీ కరెప్షన్ కమిషన్ నేషనల్ చైర్మన్ సాయి రమేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగువారైన కేంద్ర విజిలెన్స్ కమిషనర్ కేవీ చౌదరి దీన్ని ప్రకటించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అవినీతి విషయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులపై గతంలో దర్యాప్తు దీర్ఘకాలం సాగేదనీ.. ప్రస్తుతం ఆ దర్యాప్తులు వేగవంతం అవుతాయన్నారు. కేసులు ఆలస్యం అవుతుండటం వల్లే అవినీతి అధికారులకు శిక్షలు పడకపోవడం వల్ల ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని రమేష్ గౌడ్ విమర్శించారు.

వరలక్ష్మి రూపు.. వ్యాపారానికి ఊపు



కాసుల కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న బంగారు దుకాణం



వరలక్ష్మి కాసులు

- జోరందుకున్న కాసుల విక్రయం
- కురుపాం మార్కెట్‌లోని బంగారు దుకాణాలలో కోలాహలం
- రకరకాల ధరలు, రూపాల్లో లభ్యం
- సంప్రదాయానికి అతివల ప్రాధాన్యం
- మాల్స్ వైపు మొగ్గు చూపుతున్న కొత్తతరం

పాతపోస్టాఫీసు :

శ్రావణమాసం వచ్చిందంటే అతివల సందడి ఉప్పొంగిపోతుంది. శుక్రవారం పూజలతో, వరలక్ష్మికి అర్చనలతో వారి హడావుడి అవధులు దాటుతుంది. ముఖ్యంగా ఈ నెలలో జరిపే వరలక్ష్మీ వ్రతాన్ని ఎక్కువ మంది భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. శ్రావణ మాసంలో రెండో శుక్రవారం జరిపే వరలక్ష్మీ వ్రతం చేరువవుతూ ఉండడంతో మహిళాలోకం సిద్ధమవుతోంది. సాధారణంగా ఈ పర్వదినం కోసం బంగారాన్ని కొనుగోలు చేయడం ఓ సంప్రదాయంగా ఉంది. ఎక్కువ పరిమాణంలో బంగారాన్ని కొనుగోలు చేసేవారి సంగతిని అటుంచితే, సామాన్యులు సైతం తక్కువ బంగారంతో తయారు చేసే వరలక్ష్మి రూపులు లేదా కాసులను కొని పూజ చేయడం అలవాటుగా మారింది.

సంప్రదాయం వైపు మొగ్గు

వరలక్ష్మికి ప్రతిరూపంగా పరిగణించే రూపును సంప్రదాయ బద్ధంగా తయారు చేయించి పూజించే సంప్రదాయాన్ని మహిళలు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. బంగారుపని చేసే విశ్వబ్రాహ్మణుని వద్దకు వెళ్లి తమకు ఎంత బరువులో కాసు కావాలో చెప్పి చేయించుకొని దాన్ని తీసుకువచ్చే సమయంలో కాసు తయారుచేసిన వ్యక్తికి తగిన ధనాన్ని ముట్టచెప్పడంతో పాటు సంభారాలు అందించడం ఆనవాయితీగా వస్తోంది. పాతతరం మహిళలు నేటికీ ఇటువంటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. విశ్వబ్రాహ్మణుని వద్దకు వెళ్లి తమకు కావలసిన ఆకారంతో రూపును తయారుచేయించుకొంటున్నారు. ఆధునికతకు పెద్దపీట వేస్తున్న మహిళలు కూడా రూపు విషయానికి వస్తే పెద్దల అడుగుజాడల్లో నడుస్తున్నారు. మునుపటి నుంచి బంగారం పనికి, అమ్మకాలకు పేరుపడ్డ కురుపాం మార్కెట్ వైపే ఎక్కువ మంది మహిళలు మొగ్గు చూపుతున్నారు.

కురుపాం దుకాణాల ప్రత్యేకత

దాదాపు వందేళ్ల క్రితం నుంచి కురుపాం మార్కెట్‌లో బంగారం వ్యాపారం సాగుతోంది. ఈ దుకాణాలో చిరకాలంగా పుత్తడిని కొంటున్న కుటుంబాలు నగరంలో, చుట్టుపక్కల ఎన్నో ఉన్నాయి. ఈ కుటుంబాలకు, దుకాణాల యజమానులకు ఆత్మీయ అనుబంధం ఉంది. ఆ కారణంగానే కురుపాం మార్కెట్ లోని ప్రతి దుకాణంలో వ్యాపారం ప్రస్తుతం జోరందుకుంటోంది. ఈ దుకాణాలలో వరలక్ష్మి రూపుల విక్రయం విస్తృతంగా సాగుతోంది.

వ్యాపారం వెనకడుగు

శ్రావణ మాసంలో వరలక్ష్మి కాసుల వ్యాపారం గతంలో సుమారుగా రెండు నుంచి మూడు కోట్ల వరకూ ఉండేదని, ప్రస్తుతం పెరిగిన బంగారు ధరల వల్ల వ్యాపారం తక్కువగా జరిగే అవకాశం ఉందని బంగారు వ్యాపారులు చెబుతున్నారు.

ధరలు, ధగధగలు

వరలక్ష్మి కాసులు అరతులం, పావుతులం, మూడు, రెండు, గ్రాము, అరగ్రాము, పావు గ్రాము బరువులో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. సామాన్యులు కూడా కొనుగోలు చేసే స్థాయిలో అతిచిన్న కాసులను కూడా మిషన్‌లపై తయారుచేసి అమ్మకాలు చేస్తున్నారు. కాసులు రూ.వెయ్యి నుంచి లభ్యం అవుతున్నాయి.

లభ్యమయ్యే ప్రదేశాలు

నగరంలోని కురుపాం మార్కెట్లో ఉన్న సుమారు 200 బంగారు దుకాణాల్లో ఇవి దొరుకుతున్నాయి. సామాన్యుడి నుంచి ధనవంతుని వరకూ అన్ని వర్గాల వారికి ఇవి అందుబాటులో ఉన్నాయి. శ్రావణమాసం ప్రారంభం నుంచే ఈ ఏడాది వరలక్ష్మి కాసులను కొనేందుకు మహిళలు పెద్ద ఎత్తున బంగారు దుకాణాలకు చేరుకుంటున్నారు. తొలి శుక్రవారం నాటి నుంచి శ్రావణమాసం పూర్తయ్యే వరకూ ఈ కొనుగోళ్లు ఇలానే ఉంటాయని దుకాణ యజమానులు చెబుతున్నారు. కురుపాం మార్కెట్ దుకాణాలతో పాటు నగరంలోని జగదాంబ, ద్వారకానగర్, సిరిపురం, ఆశీలుమెట్ట తదితర ప్రాంతాలలో ఉన్న పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో కూడా ఇవి లభ్యం అవుతున్నాయి. కొత్తతరం యువతులు రకరకాల మోడల్స్ కోసం కాసులను మాల్స్‌లో కొనుగోలు చేస్తూ ఉండడంతో అక్కడ కూడా సందడి కనిపిస్తోంది. వీటితో పాటు రెండో వారం నుంచి జాతీయ బ్యాంకులు, ప్రధాన తపాలా కార్యాలయాల్లో లభ్యమయ్యే అవకాశం ఉందని సిబ్బంది తెలిపారు.

'ఉపాధిహామీ' చెల్లింపులేమయ్యాయి?

'డయల్ యువర్ కలెక్టర్'కు 13కాల్స్


ఫోన్‌కాల్స్ స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ సృజన

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ) : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ కలెక్టర్'కు 13 ఫోన్‌కాల్స్ వచ్చాయి. జాయింట్ కలెక్టర్ జి.సృజన, జిల్లా రెవెన్యూ అధికారి పి.చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదులకు సమాధానమిచ్చారు.

➡ బుచ్చయ్యపేట మండలం చిన ప్పనపాలెంకు చెందిన పి.నర్సింగహరావు తన తల్లికి వితంతు పింఛన్ ఆగిపోయిందని ఫిర్యాదివ్వగా సమస్య పరిష్కారించాలంటూ డీఆర్‌డీఏ అధికారులను ఆదేశించారు.

➡ విశాలాక్షినగర్‌కు చెందిన వి.శ్రీనివాసరావు తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన పట్టా భూమి అంశాలపై సమస్యలున్నాయని, సిట్ అధికారులకు ఫిర్యాదు చేశామని ఫోన్‌లో చెప్పగా పూర్తి స్థాయి విచారణ జరుగుతుందని అధికారులు సమాధానమిచ్చారు.

➡ పాయకరావుపేట మండలం బొడ్డపల్లి గ్రామానికి చెందిన ఎస్.నాగభూషణం తన రేషన్‌కార్డు బ్లాక్ అయ్యిందని ఫిర్యాదు చేయగా, సమస్య పరిష్కరించాలని డీఎస్‌వోను ఆదేశించారు.

➡ అనకాపల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన నూకరాజు ఉపాధి హామీ పథకంలో చెల్లింపులు జరగలేదని ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకోవాలని పీడీ, డ్వామా విభాగాన్ని ఆదేశించారు.

➡ ఫోన్‌కాల్స్‌లో భాగంగా జీవీఎంసీకి సంబంధించి నాలుగు ఫిర్యాదులు రాగా, మూడు భూ సంబంధిత ఫిర్యాదులు, ఇతరత్రా ఫిర్యాదులు ఆరు వచ్చాయి. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ కమిషనర్'కు 16 ఫిర్యాదులు

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమానికి 16 ఫిర్యాదులు అందాయి. ఫోన్ కాల్స్‌లో వచ్చిన ఫిర్యాదులకు జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ సమాధానం చెప్పారు. ఒకటో జోన్‌కు 5, రెండో జోన్‌కు 4, మూడోజోన్‌కు 2, నాలుగో జోన్‌కు 1, ఐదో జోన్‌కు 1, ఆరోజోన్‌కు 3 చొప్పున ఫిర్యాదులందాయి. అధికారులు తమ క్షేత్ర పర్యటనలో ఈ కాల్స్‌ను పరిశీలించి మూడ్రోజుల్లో పరిష్కారించాలని ఆదేశించారు.

జీవీఎంసీ గ్రీవెన్స్‌కు 74 అర్జీలు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కమిషనర్ మూర్తి

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ) : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో పాటు అన్ని జోనల్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన 'గ్రీవెన్సు'కు మొత్తం 74 ఫిర్యాదులు అందాయి. జీవీఎంసీ అదనపు కమిషనర్ జీవీవీఎస్.మూర్తి విజ్ఞప్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులకు ఆదేశించారు. ఫిర్యాదుల్లో ప్రధాన కార్యాలయానికి 21, ఒకటో జోన్‌కు 10, నాలుగో జోన్‌కు 6, ఐదో జోన్‌కు 30, ఆరోజోన్‌కు 7, ప్రజారోగ్య విభాగానికి 4, ప్రధాన ఇంజినీర్ విభాగానికి 24, యూసీడీ విభాగానికి 4, డిప్యూటి కమిషనర్ (రెవెన్యూ) విభాగానికి 13, అదనపు కమిషనర్ (ఫైనాన్స్)1, ఇతర విభాగాలకు సంబంధించి మరో 8 ఫిర్యాదులు అందాయి.

'మీ కోసం'లో 315 దరఖాస్తులు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ) : ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న 'మీ కోసం' (ప్రజావాణి) కార్యక్రమానికి 315 వినతులందాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్య చెప్పుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.సృజన, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి స్వయంగా వినతులు స్వీకరించారు. గృహాలు, రేషన్‌కార్డులు, భూ వివాదాలు, పింఛన్ల మంజూరు తదితర సమస్యలకు సంబంధించి విజ్ఞాపనలు అందుకున్నారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.


కలెక్టర్ వద్ద తన గోడు వెల్లబుచ్చుకుంటున్న వృద్ధురాలు

బకాయిలు చెల్లించాలి

అంగన్‌వాడీ లింక్ వర్కర్ల ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న లింక్ వర్కర్లు

పెదవాల్తేరు (విశాఖ తూర్పు) : అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న లింక్ వర్కర్ల బకాయి వేతనాలు చెల్లించాలంటూ ఎంవీపీకాలనీలోని మహిళా శిశు,సంక్షేమశాఖాధికారి కార్యాలయం ముందు సోమవారం సిబ్బంది ధర్నా నిర్వహించారు. వేతనాలు చెల్లించాలని, యూనిఫారం అందజేయాలని ఇలా.. పలు డిమాండ్లపై నినాదాలు చేస్తూ నిరసన గళం వినిపించారు. అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ ఎస్.అరుణ మాట్లాడుతూ 2014 నుంచి లింక్ వర్కర్లు పనిచేస్తున్నారని, 16 నెలలుగా వారికి జీతాలు చెల్లించకపోవడతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్‌వాడీల జీతాలు పెంచిన ప్రభుత్వం లింక్ వర్కర్లకు మాత్రం పెంచలేదన్నారు. కనీసం నెలవారీ వేతనాలు అందజేయకపోవడం అన్యాయమన్నారు. శిక్షణ, యూనిఫారం లేకపోవడంతో తమకు గుర్తింపులేకపోతోందని ఆవేదన చెందారు. గత్యంతరం లేకే తాము నిరసనకు దిగామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

మేం బతకొద్దా?

- ఎల్ఐసీ భవనం వెనుక ఉన్న ఫుట్‌పాత్ వ్యాపారుల గగ్గోలు
- వారం గడువిచ్చిన డీఆర్ఎం


ఫుట్‌పాత్‌పైనే ధర్నా చేస్తున్న చిరువ్యాపారుల కుటుంబాలు

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ) : తమ పొట్టలు కొట్టొద్దంటూ ఎల్ఐసీ సమీప ఫుట్‌పాత్ వర్తకులు వాపోతున్నారు. కొన్నేళ్లగా ఈ ఫుట్‌పాత్‌లనే నమ్ముకుని తాము బతుకుతున్నామని, తమ కుటుంబాలను రోడ్డున పడేయొద్దంటూ ఆందోళనకు దిగాయి. 'అర్థాంతరంగా పొమ్మంటే..ఎక్కడకి పోవాలి? మాకు జీవనాధారం లేదు. ప్రత్యామ్నాయం చూపండంటూ వేడుకున్నారు'. సుమారు 80 కుటుంబాలు ఈ ఫుట్‌పాత్‌పైనే ఆధారపడి ఉన్నాయి. ఇది రైల్వేస్థలం. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని రైల్వే డీఆర్ఎం మాథూర్ ఆదేశాలివ్వడంతో వ్యాపారులు సోమవారం నిరసన చేపట్టారు. వ్యాపారులతో ధర్నాలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భరోసా

చాలా కాలంగా ఈ ఫుట్‌పాత్‌పై ఎన్నో కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వీరి దుకాణాలు తొలగించొద్దంటూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ రైల్వే డీఆర్ఎంను కలిసి చర్చించారు. వారికి అదే స్థలంలో హాకర్స్‌జోన్ ఏర్పాటు చేస్తే అద్దె కూడా చెల్లిస్తారని, రైల్వేకు కూడా ఆదాయం సమకూరుతుందని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైల్వే అధికారుల తీరుతో ఉన్న ఫళంగా 80 కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఎల్ఐసీ రోడ్డులో చిరు వర్తకులు వ్యాపారం చేసుకుంటున్న స్థలం రైల్వేదా? జీవీఎంసీదా? వెంటనే సర్వే చేయించాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్‌కు ఫోన్ చేశారు. ఫుట్‌పాత్ వ్యాపారుల అసోసియేషన్ ప్రతినిధులు దావూద్‌ఖాన్, భాషా, రాజారెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆ స్థలం రైల్వేదే..

ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు జరుపుతున్న స్థలం రైల్వేదేనని, ఫుట్‌పాత్‌తో పాటు ఎల్ఐసీ భవనం వెనుక ఉన్న రోడ్డు కూడా రైల్వేదేనని రైల్వే డీఆర్ఎం మాథూర్ స్పష్టం చేశారు. నిర్వహణ నిమిత్తం ఆ స్థలాన్ని జీవీఎంసీకి ఇవ్వడం జరిగిందే తప్పా..ఫుట్‌పాత్ వ్యాపారాల కోసం కాదని ఎమ్మెల్యే వినతి పత్రంపై డీఆర్ఎం స్పందిస్తూ ఇలా చెప్పారు. అర్థాం తరంగా వెళ్లిపోమంటే కష్టం కాబట్టి..కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ వీరికి ప్రత్యామ్నాయ మార్గం చూపించే వరకు వారిని ఇక్కడే ఉండనివ్వండన్నారు. అందుకు డీఆర్ఎం వారం రోజుల పాటు గడువిచ్చారు.

అల్లూరి ఊరిలో మద్యం దుకాణమా?


దుకాణం ముందు ధర్నా చేస్తున్న మహిళలు, విద్యార్థులు

- మండిపడిన మహిళా, విద్యార్థి లోకం
- పాండ్రంగిలో ఆందోళన
- దుకాణం తొలగించాలని ధర్నా
- రంగప్రవేశం చేసిన పోలీసులు

పద్మనాభం (భీమిలి) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జన్మించిన పాండ్రంగిలో నుంచి మద్యం దుకాణం తొలగించాలంటూ సోమవారం సాయంత్రం షాపు ముందు మహిళలు, విద్యార్థులు ధర్నాకు దిగారు. గ్రామానికి దూరంగా షాపును తరలించాలని, బెల్టు దుకాణాలను నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ షాపు ముందు బైఠాయించారు. మద్య పానానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు.

పంచా యతీ కార్యాలయం, అల్లూరి జనన గృహం, పాఠశాల, వేణుగోపాల స్వామి ఆలయానికి దగ్గరలో మద్యం షాపు ఉండడం వల్ల విద్యార్థులు, ప్రజలు ఇబ్బంది పడతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఐ ఎస్.రామమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది అక్కడకు చేరుకుని, దుకాణం తొలగింపు విషయంలో భీమిలి ఎక్సైజ్ సీఐకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అయినప్పటికీ ఆందోళన కారులు ధర్నా విరమించకపోవడంతో దుకాణ షట్టర్‌ను పోలీసులే దించేశారు. అనంతరం ఆందోళన కారులను చెదరగొట్టారు.

మద్యం పాలసీ రద్దు చేయాలి :

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ) : నూతన మద్యం పాలసీ రద్దు చేయాలని కోరుతూ మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక ప్రతినిధులు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. నివాసిత ప్రాంతాల్లో మద్యం షాపులు ఎత్తివేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. వారు మాట్లాడుతూ బెల్ట్ దుకాణాల నియంత్రణకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన మద్యం షాపులు నిర్వహించే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నివాసాల మధ్య దుకాణాలు ఎత్తేయాలని, రద్దీగా ఉన్న జ్ఞానాపురం, కంచరపాలెం, తాటిచెట్లపాలెం, ఊర్వశి జంక్షన్, నాయుడుతోట, ఎండాడ తదితర ప్రాంతాల్లో మద్యం షాపులు ఎత్తేయాలని తామంతా 40 రోజులుగా ఉద్యమం చేస్తున్నామన్నారు. మద్య నియంత్రణకు డీ–ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటుచేయాలని కోరారు. కమిటీల్లో మహిళా ప్రతినిధులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. మొబైల్ ద్వారా ప్రజల వద్దకే మద్యాన్ని విక్రయించే విధానాలు ఆపాలని డిమాండ్ చేశారు. కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో మద్యం వ్యతిరేక పోరాట ఐక్య వేదిక ప్రతినిధులు బి.ప్రభావతి (ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు), ఎ.విమల (ఏపీ మహిళా సమాఖ్య ప్రతినిధి), పసుపులేటి ఉషాకిరణ్(వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు), ఆర్.ఎన్.మాధవి, కె.పద్మ, శ్రీదేవి, రోహిణి, ఎం.ఎ.బేగం, అలివేణి, పద్మ తదితరులు ఉన్నారు.


మద్యపానానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులు

మధురవాడ - రాముసాయుడు: 9010275754
పీఎంపాలెం-సత్యనారాయణ: 9505507672
పద్మనాభం-బంగారునాయుడు: 9640947827
కొమ్మాది-ఎంవీఎస్ బాపూజీ: 9666203555

బదిలీ అయిన టీచర్లకు ఘనంగా వీడ్కోలు


సన్మానం పొందిన రెడ్డిపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు


చంద్రంపాలెం హైస్కూల్‌లో..


మంగమారిపేటలో బదిలీ అయిన గురువులతో విద్యార్థులు

తగరపువలస : ఉద్యోగరీత్యా విరమణ చెందినా, బదిలీ అయినా ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థుల మదిలో కలకాలం నిలిచిపోతారని ఎంపీపీ యరబాల కృష్ణవేణి అన్నారు. సోమవారం ఉద్యోగ విరమణ చేసిన లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్‌ను ఆమె సత్కరించారు. ఎంపీడీవో కె.హరిప్రసాదరావు, ఎంఈవో కేవీ బాలామణి, సర్పంచ్ కరుభుక్త జోగినాయుడు పాల్గొన్నారు. మజ్జిపేట జడ్పీహైస్కూల్ నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు వివిధ పాఠశాలలకు సోమవారం బదిలీపై వెళ్లారు. వీరికి సర్పంచ్ మజ్జి వెంకటరావు, ఎంపీటీసీ మజ్జి సూరినాయుడు, కోరాడ మాజీ సర్పంచ్ కోరాడ లక్ష్మణ తదితరులు సన్మానించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన 12 మందిని సోమవారం పాఠశాల తరఫున జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదర రావు సన్మానించారు. ఉపాధ్యాయులు కె.కృష్ణ, ఎన్.విశ్వ శాంతి, బొజ్జేశ్వరి, సి.హెచ్.సరళ కుమారి, టి.శ్రీ శైలజ, పి.వి.శారద, ఎస్.శ్యాంప్రసాద్, సి.హెచ్.మణిమ్మ, ఎస్.మహేశ్వరావు, సి.హెచ్.వెంకటరెడ్డి, బోధనేతర సిబ్బంది వెంకలక్ష్మి, రత్నంలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఎంఈవో వి.శంకరరావు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు

మధురవాడ: చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదేళ్లు పాటు సేవలు అందించి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళుతున్న 19 మంది ఉపాధ్యాయులను సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పిళ్లా కృష్ణ, సభ్యులు నాయుడు, హెచ్ఎం రాజబాబు, స్టాఫ్ సెక్రటరీ నమ్మి సూర్యనారాయణ, సీనియర్ ఉపాధ్యాయని రాజేశ్వరి పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు

ఆనందపురం : ఉత్తమ సేవలు అందించిన వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని స్థానిక సర్పంచ్ శ్రీనాథు సుశీల అన్నారు. బదిలీపై వెళుతున్నహెచ్ఎం ఆర్.సన్యాసిరావునుసోమవారం ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు సన్మానించారు. సుశీల మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడానికి సన్యాసిరావు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనాథు నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమ్మాది(మంగమారిపేట): భీమిలి బీచ్ రోడ్ కె.నగరపాలెం పంచాయతీ మంగమారిపేట జిల్లాపరిషత్ హైస్కూల్ నుంచి ఎనిమిది మంది ఉపాధ్యాయులు సోమవారం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు పలికారు. 2009 నుంచి ఇక్కడ ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్న కె.ఈశ్వర్, సాయిప్రసాద్, ఉమామహేశ్వరి, లాలం శ్రీదేవి, లక్ష్మి, పూజారి నాగమణి, ఎ. నాగమణి, వసుంధర పాయకరావుపేట, నక్కపల్లి, రాంబిల్లి ప్రాంతాలకు బదిలీ అయ్యారు. వీరు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పాఠశాలను వదిలి వెళ్లడం బాధగా ఉందన్నారు.

ఆత్మీయ సత్కారం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దామోదరరావు

ఊపందుకున్న రిజిస్ట్రేన్లు


ఆనందపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద బారులు తీరిన కార్లు

ఆనందపురం: స్థిరాస్తి విలువ సోమవారం నుంచి పెరగనుండడంతో సోమవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు ఊపందుకున్నాయి. సాధారణ రోజుల్లో 10 నుంచి 15 రిజిస్ట్రేషన్లు జరగగా సోమవారం సుమారు 90 వరకు రిజిస్ట్రేషన్లు అయ్యాయి. వ్యవసాయ భూములు కాకుండా, ప్లాట్ల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగాయి. కక్షిదారులతో కార్యాలయం కిటకిటలాడగా, కారులు బారులు తీరాయి. మధ్యాహ్నం నుంచి విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడడంతో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో కక్షిదారులు రాత్రి వరకు కార్యాలయంలో పడిగాపులు కాశారు. సిబ్బంది రాత్రి వరకు పని చేశారు.

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుతో ఉపాధి


మాట్లాడుతున్న ఎంపీపీ వరలక్ష్మి

ఆనందపురం : పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసుకుంటే ఉపాధి మెరుగవుతుందని ఎంపీపీ చెన్నా వరలక్ష్మి చెప్పారు. స్థానిక కార్యాలయంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు పథకాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలన్నారు. పశు వైద్యాధికారి గాయత్రీ దేవి మాట్లాడుతూ ఊరూరా పశు గ్రాస క్షేత్రాల పెంపకం పథకంలో భాగంగా ఒక ఎకరా లీజుకు తీసుకొని రూ.23 వేలు చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంఎంఎస్ అధ్యక్షుడు పైడిరాజు, ఏరియా కో-ఆర్డినేటర్ వైదేహి, ఏపీఎం వి.ప్రభాకర్ పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

పీఎంపాలెం: జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడడంతో ఊపిరి పీల్చుకున్నారు. పీఎంపాలెం పోలీస్ స్టేషన్ హెచ్‌సీ ముకుంద రావు తెలిపి వివరాలు.. విజయనగరానికి చెందిన పి.వెంకటఉమామహేష్ తన కారులో నగరం వైపువస్తున్నాడు. పరదేశిపాలెం వద్దకు వచ్చే సరికి వెనుక వస్తున్న లారీ కారును బలంగా ఢీ కొట్టింది. ఆ ధాటికి కారు పాక్షింగా డామేజ్ కాగా అందులో ప్రయాణిస్తున్న ఉమా మహేశ్వరరావు సురక్షితంగా బయట పడ్డారు.

ఆటో అందజేత

పద్మనాభం: కాపు కార్పొరేషన్ నుంచి మంజూరు చేసిన రూ.2 లక్షలు విలువ చేసే ఆటోను రెడ్డిపల్లి స్టేట్ బ్యాంక్ వద్ద లబ్ధిదారుడు కర్నెడ్డి శ్రీనివాసరావుకు జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కె.విజయకుమార్, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కె.నగేష్ కుమార్ పాల్గొన్నారు.

రూ.3 లక్షలతో రోడ్డు అభివృద్ధి

పీఎంపాలెం: కారుషెడ్ కూడలి నుంచి పీఎంపాలెం ఆఖరు బస్టాపునకు వెళ్లే పాత రోడ్డును సుమారు రూ.3 లక్షలతో అభివృద్ధి చేయనున్నట్టు నాలుగో వార్డు ఏఈ భరణికుమార్ తెలిపారు. కల్వర్టుపై సౌకర్యవంతంగా ఉండటానికి తారురోడ్డు వేస్తామన్నారు.

కార్మికుల మధ్య చిచ్చుకు సర్కారు కుట్ర

- గీతకార్మికుల సంఘం నాయకుల ఆరోపణ


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఆనందపురం : కల్లు గీత కార్మికుల మధ్య చిచ్చు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒనుము శ్రీనివాసరావు ఆరోపించారు. భీమిలి అబ్కారీ శాఖ పరిధిలో ఉన్న కల్లు గీత కార్మికుల సమావేశం స్థానిక సాయిబాబా గుడి వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి అంగటి రాము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కేవలం రూ.70 కోట్లు కేటాయించడం అన్యాయమన్నారు. ఈ నిధులతో కొంత మందికే ప్రయోజనం చేకూర్చి వారి మధ్య కలతలు సృష్టించడానికే నని విమర్శించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగటి రాంబాబు మాట్లాడుతూ గీత కార్మికులకు భూములను కేటాయించాలని, 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్లు అందించాలని, 560 జీవో ప్రకారం కల్లు గీత సంఘాలకు 5 ఎకరాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కుప్ప పరసయ్య, గండిబోయిన గంగయ్య, చుక్క ముత్యాలు, గండిబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

'విట్'లో వైద్య శిబిరం


సిబ్బందికి స్వాగతం పలుకుతున్న విట్ చైర్మన్

తగరపువలస: భీమిలి మండలం దాకమర్రి వైజాగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం కళాశాల యాజమాన్యం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించింది. నగరానికి చెందిన కళా ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.రమణమూర్తి, వైద్యులు పి.రాంబాబు, జి.వివర్ధ 300 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. యోగా సాధన అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచించారు. దురలవాట్లు జోలిక పోకుండా బాధ్యతగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గేదెల శివశంకరరావు, కార్యదర్శి ఎస్.లక్ష్మణరావు, డైరెక్టర్ ఎన్.గోపీనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పూర్ణసత్యనారాయణ, అకడమిక్ డీన్ డాక్టర్ బీవీ ప్రసాదరావు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యశిబిరం నేడు

మధురవాడ: మధురవాడ సీపీఐ కార్యాలయం వద్ద పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సంఘ కార్యవర్గ సభ్యుడు నాగోతి సూర్యప్రకాశరావు చెప్పారు. కార్యక్రమానికి ఆయుష్ డీడీ డాక్టర్ శేఖర్, వైద్యురాలు దీప సేవలు అందిస్తారని తెలిపారు. పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యప్రకాశరావు కోరారు.

క్వారీ అనుమతులు నిలిపేయాలని కలెక్టర్‌కు వినతి

ఆనందపురం : ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలతో దశాబ్దాలు తరబడి ప్రభుత్వ భూమిని సాగు చేసుకొని జీవనోపాధి పొందుతుండగా అందులో గ్రావెల్ క్వారీకి అధికారులు అనుమతి ఇస్తూ అన్యాయం చేస్తున్నారని బాకురుపాలెం రైతులు మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. జగన్నాథపురం సర్వే నంబరు 1/1లో గతంలో సుమారు 20 ఎకరాలకు రైతులకు డి- పట్టాలు మంజూరు చేశారన్నారు. జీడి,మామిడి తోటలను పెంచుకొని ఉపాధి పొందుతున్నామని, ఆభూమిలో గ్రావెల్ తవ్వుకోవాలంటూ రామరాజు అనే వ్యక్తి అధికారులు అనుమతి ఇచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు.

రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ



పద్మనాభం: మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తూ రేవిడిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సోమవారం ర్యాలీ నిర్వహించారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు వారికి ఈ వ్యాక్సిన్ వేయించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ఎన్.వి.సమత, పి.వి.మురళీ కృష్ణ, ఎంపీహెచ్ఈవోలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

● అధికారులతో సమావేశంలో కలెక్టర్

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణ): గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి, పట్టణ ప్రాంతాలకు వాణిజ్య అవసరాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, గనులు, భూగర్భ, పోలీసులు విభాగం అధికారులు సమన్వయంతో కేసులు నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ అధ్యక్షతన ఉచిత ఇసుక పాలసీ అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం జరిగింది. జేసీ సృజన, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కోటేశ్వరరావు, రవాణాశాఖ ఉప కమిషనర్ పాల్గొన్నారు. ఉచిత ఇసుక పాలసీని జిల్లాలో పటిష్టంగా అమలు పర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. 2016 అక్టోబరు నాటికే జిల్లాలో రీచ్‌ల్లో ఇసుక నిల్వలు నిండుకున్నాయని.. కేవలం ప్రభుత్వ గృహాలు, సీసీ రోడ్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనులకు మాత్రమే జిల్లాలోని ఇసుకను వినియోగించుకునేందుకు అనుమతించినట్టు చెప్పారు. ఆయా శాఖల అధికారులు జారీ చేసే ఇండెంట్ల ఆధారంగానే ఇసుక రవాణాకు అనుమతించాలని సూచించారు. వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తూ ఎస్.రాయవరం, చోడవరం తదితర ప్రాంతాలతో పాటు జిల్లాలోని పలు ఇసుక రీచ్‌ల నుంచి వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయన్నారు. జిల్లాలోని నగర, పట్టణ ప్రాంతాల్లో జరిగే నిర్మాణాలకు తప్పనిసరిగా తూర్పు గోదావరి, శ్రీకాకుళం జిల్లాల నుంచి వచ్చే ఇసుకనే వినియోగించుకోవాల్సి ఉందన్నారు. అయితే లారీ ఇసుకకు రూ.18 వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో 104 ప్రకారం ఇసుక తవ్వకం, లోడింగ్, అన్‌లోడింగ్, ర్యాంప్ నిర్వహణ, రవాణా చార్జీలు మాత్రమే వసులు చేయాల్సి ఉందని, ఇసుకకు ఎటువంటి చార్జీలు వసూలు చేయకూడదన్నారు. తూర్పుగోదావరి నుంచి ఇసుక సులభం జిల్లాకు తరలివస్తుందని, శ్రీకాకుళం నుంచి ఇసుక తరలింపు విషయంలో ఎదురవుతున్న సమస్యను పరిష్కరించే విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో గనుల శాఖ సహాయ సంచాలకుడు సీహెచ్ సూర్యచంద్రరావు, జి.శివాజి, సహాయ జియాలజిస్ట్ విజయలక్ష్మి, ఇరిగేషన్ విభాగ ప్రతినిధి మల్లికార్జునరావు, గ్రౌండ్ వాటర్ శాఖ ఉప సంచాలకుడు శాస్త్రి పాల్గొన్నారు.



అధికారులకు ఆదేశాలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

ప్రభుత్వ రంగాన్ని అమ్మడం దేశద్రోహం

ఉక్కునగరం: దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక వంటి ప్రభుత్వ రంగ సంస్థలు స్టీల్, ఆయిల్, బ్యాంకులు, పోర్టు, రైల్వే వంటి కీలక రంగాలను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు గుంపగుత్తగా అమ్మివేయడం దేశ ద్రోహమని సీఐటీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎంఏ గఫూర్ అన్నారు. స్టీల్ సిటు 35వ వార్షికోత్సవంలో అతిథిగా హాజరై ప్రసంగించారు. లాభసాటిగా నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలతో పాటు వనరులను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడం.. ప్రజలకు దక్కాల్సిన సంపదను పెట్టుబడిదారులు, విదేశీ సంస్థలకు అందివ్వడమే అన్నారు. మోదీ ప్రభుత్వ విధానంపై రెండు సార్లు దేశవ్యాప్తంగా సమ్మెలు జరిగాయని అయినా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను బలవంతంగా కొనసాగిస్తూనే ఉందన్నారు. ఆగస్టు 8న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ప్రభుత్వ విధానాలపై ప్రత్యక్ష కార్యాచరణకు నిర్ణయించడం కోసం ఢిల్లీలో సమావేశం జరుపుతున్నట్టు వెల్లడించారు. 9న జంతర్‌మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సిటు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. నర్సింగరావు, నాయకులు ఎన్.రామారావు, జె.అయోధ్యరామ్, వై.టి.దాస్ ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న గఫూర్

వుడా భూముల అక్రమాలనూ

సిట్ పరిధిలోకి తేవాలి

డాబాగార్డెన్స్ (విశాఖ దక్షిణం): వుడా భూముల అక్రమాలను కూడా సిట్ పరిధిలోకి తీసుకొచ్చి చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధి పీతల మూర్తి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములను తప్పుడు డాక్యుమెంట్లతో ల్యాండ్ పూలింగ్‌లో ఉడాకిచ్చి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని, 2007లో చేసిన మధురవాడ ఓజోన్ వ్యాలీ ల్యాండ్ పూలింగ్ ఎంవీపీ కాలనీ సెక్టార్–2లో ప్రజోపయోగ స్థలాన్ని కబ్జా చేయడం వంటి వ్యవహారాలపై అప్పట్లో సీబీఐ విచారణ జరిపి నివేదిక అందజేసిందని గుర్తు చేశారు. దీనిపై సీబీసీఐడి విచారణ జరిపి కేసులు నమోదు చేసిందని పేర్కొన్నారు. అప్పటి వుడా వీసీ కోన శశిధర్ ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేశారని, అయితే నివేదిక ఆధారంగా ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. విశాఖ భూ అక్రమాలపై ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన నేపథ్యంలో వుడా భూములను కూడా సిట్ పరిధిలోకి తీసుకొచ్చి చర్యలు చేపట్టాలన్నారు. రూ.539.49 కోట్లు వుడాకు నష్టం వాటిల్లినట్టు అప్పటి వీసీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారన్నారు. అలాగే ఎంవీపీ కాలనీ సెక్టార్–2లో అక్రమాలు, రుషికొండ సర్వే నంబరు 20/11ఏ, 20/11బిలో జరిగిన అక్రమాల్లో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు ప్రమేయం ఉన్నట్టు స్పష్టమైనందున ఆయనపై చర్యలు తీసుకోవాలన్నారు. రామకృష్ణబాబు సతీమణి సుజన, ఆయన అనుచరుడు కొత్తా శ్రీనివాస్‌ల పేరిట ఉన్న భూములపై విచారణ జరిపి అక్రమాలు నివారించాలని కలెక్టర్‌కు కోరారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన పీతల మూర్తి

ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణంలో జాప్యంపై ధర్నా

మురళీనగర్ (విశాఖ ఉత్తర): ఈఎస్ఐ ఆస్పత్రి భవన నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సీఐటీయూ నేతృత్వంలో కార్మికులు మర్రిపాలెం ఈఎస్ఐ ప్రాంతీయ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గఫూర్ ప్రసంగించారు. జిల్లాలోని కార్మికులందరికి నిత్యం సేవలు అందించాల్సిన మల్కాపురంలోని ఈఎస్ఐ ఆస్పత్రిని తక్షణం వేరే చోటకి తరలించి తక్షణ వైద్య సదుపాయం అందించాలని డిమాండ్ చేశారు. షీలానగర్‌లో స్థలాన్ని తక్షణం ప్రభుత్వం అప్పగించాలని డిమాండు చేశారు. నగరంలోని పలు డిస్పెన్సరీల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలని..మందులు సరఫరా సరిగా లేదని పేర్కొన్నారు. రైస్ మిల్లు కార్మికులకు కూడా ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, సూపర్ స్పెషాలిటీ వైద్యానికి ప్రస్తుతం ఉన్న రెండేళ్ల వ్యవధిని తగ్గించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈఎస్ఐ డిస్పెన్సరీలు ప్రారంభించాలని చెప్పారు. ఈమేరకు వీరు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఈఎస్ఐ డైరెక్టరు రామకోటికి అందించారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికార్లతో మాట్లాడతానని జేడీ హామీ ఇచ్చారు.



ఈఎస్ఐ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

రెండో విడత ప్రవేశాలు

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): కార్పొరేట్ విద్యా పథకంలో రెండో విడత కౌన్సిలింగ్‌ను సోమవారం ఎంవీపీ కాలనీలోని బీసీ వెల్ఫేర్ అధికారి కార్యాలయంలో నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ అధికారి అలజంగి ప్రకాశరావు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురళీకృష్ణ విద్యార్థులు ధ్రువపత్రాల పరిశీలన చేశారు. 32 సీట్లకు గాను 25 మంది హాజరయ్యారు. వీరిలో ఇద్దరు విద్యార్థులకు కోరుకున్న కళాశాలలో ప్రవేశానికి పత్రాలు ఇచ్చారు. మిలిగిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు.

స్టీల్‌ప్లాంట్ ఉన్నతాధికారుల బాధ్యతల్లో మార్పులు

ఉక్కునగరం (గాజువాక): స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఉన్నతాధికారుల బాధ్యతల్లో మార్పులు చేస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల మేరకు ప్రస్తుత ఈడీ (వర్క్స్) ఇన్‌చార్జ్ కేవీ రమణారావును ఇంటర్నల్ ఆడిట్ అండ్ స్టాక్ వెరిఫికేషన్, ఐటీ, కాస్ట్ కంట్రోల్ విభాగాలకు ఈడీగా మార్పు చేశారు. ఆయన డైరెక్టర్ (ఫైనాన్స్)కు రిపోర్ట్ చేయనున్నారు. ఈడీ (ఆపరేషన్స్) పికే రత్‌ను ఈడీ (వర్క్స్) ఇన్‌చార్జ్‌గా మార్చారు. ఆయన డైరెక్టర్ (ఆపరేషన్స్)కు రిపోర్ట్ చేయనున్నారు. స్టీల్‌ప్లాంట్ జీఎం (మైన్స్) నగేష్ గుమ్మళ్ల ఈడీ (వర్క్స్) ఇన్‌చార్జ్‌కు రిపోర్ట్ చేయనున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వేమన సంక్షేమ సంఘ నియోజకవర్గ కన్వీనర్ల నియామకం

ద్వారకానగర్ (విశాఖ దక్షిణ): వేమన సంక్షేమ సంఘ నియోజకవర్గ సమన్వయకర్తల నియామకం సోమవారం జరిగింది. ఆశీలమెట్ట వద్ద గల వేమన సంక్షేమ సంఘంలో సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షుడు తిప్పల గురుమూర్తిరెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉత్తరం నియోజకవర్గానికి రాజుల శ్రీనివాసరెడ్డి, దక్షిణంకు ఎన్.వివేకానందరెడ్డి, పశ్చిమానికి కొయ్యా వెంకటరమణరెడ్డి, తూర్పునకు బోర కుమార్‌రెడ్డి, పెందురికు టి.భీమరెడ్డి, గాజువాకకు గొందేశి మహేశ్వర రెడ్డిలను నియమించినట్టు ప్రకటించారు. వీరికి నియామకపత్రాలు అందజేశారు. సంఘ బలోపేతానికి పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. విద్యార్థులతో పాటు పేదలకు సాయం అందిస్తామని చెప్పారు. 37 ఏళ్లగా వేమనసంక్షేమ సంఘం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి సత్తి రామకృష్ణరెడ్డి, ఉపాధ్యాక్షులు టీఎస్ఎన్ రెడ్డి, బాలరెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులు మోహన్ రెడ్డి, ధర్మాల ఆనంద్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి జి.శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



శ్రీనివాసరెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న తిప్పల గురుమూర్తిరెడ్డి

వసతి గృహాల్లో సమస్యలపై పోరు

మంత్రి గంటా ఇంటిని ముట్టడించిన ఏబీవీపీ

పెదవాల్తేరు(విశాఖ తూర్పు): సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం ఎంవీపీకాలనీలోగల మంత్రి గంటా శ్రీనివాసరావు ఇంటిని ముట్టడించారు. కనీస సదుపాయాలు కల్పించాంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి వై.సాయి మాట్లాడుతూ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేటు భవనాల్లో తూతూ మంత్రంగా వసతి గృహాలను నిర్వహిస్తున్నారని, ఆయా చోట్ల సదుపాయాలు లేక విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. నాణ్యత లేని ఆహార పదార్థాలను విద్యార్థులు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం పక్కాగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రగల్భాలు పలుకుతూ.. సంక్షేమ వసతి గృహాలను మూసివేసేందుకు పన్నాగం పన్నుతుందన్నారు. విద్యార్థుల నిష్పత్తి ప్రతిపాదికగా వసతి గృహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు.



మంత్రి గంటా ఇంటి ముందు విద్యార్థుల నిరసన



విద్యార్థులను లాక్కెళ్తున్న పోలీసులు

విశాఖ సిటీ | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

అక్రమ కట్టడాలపై జీవీఎంసీ కొరడా

- దర్గాగా పార్కు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు
- కోట్ల రూపాయలకు విక్రయాలు

సాగర్‌నగర్ (విశాఖ తూర్పు): రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ పార్కు స్థలాన్ని ఆక్రమించి బహుళ అంతస్తులు నిర్మించిన భవనాలను జీవీఎంసీ అధికారులు సోమవారం కూల్చేశారు. దర్గాగా ఆక్రమించి తన కూతురికి ధారదత్తం చేసిన ప్రభుత్వ స్థలంలో కట్టడాలు కూడా కూల్చేశారు. పోలీస్‌క్వార్టర్స్ ఎదురుగా దయాల్‌నగర్ ఆర్చ్‌ను ఆనుకొని సర్వేనంబరు 142/ బి.148/ 2ఎ1లో సుమారు 38 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో దయాల్‌నగర్ బిల్డింగ్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి 3 వేల గజాలు ఆక్రమించాడు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆ మూడువేల గజాల్లో వెయ్యి గజాలు పోర్టుట్రస్ట్‌లో పేరుగాంచిన ఓ కార్మిక సంఘం మాజీ ప్రతినిధి కుమార్తెకు అమ్మేశాడు. దానిపక్కనే ఉన్న మరో వెయ్యిగజాలు స్థలంలో తన కుమార్తె సత్యవాణికి పుసుపు కుంకుమ కానుకగా ఇచ్చి రేకుల షెడ్ నిర్మించాడు. తర్వాత దాని వెనుక ఉన్న మరో 15వందల గజాల స్థలాన్ని కోట్ల రూపాయలకు అనపర్తికి చెందిన జె.ఈశ్వరరావు(బిల్డర్) అనే వ్యక్తికి డవలప్‌మెంట్‌కు ఇచ్చి మూడు అంతస్తులు భవనం నిర్మించేశాడు. ఈ భవనం వెనుక ఉన్న 150 గజాల పార్కు స్థలంలో తన భార్య రామలీల పేరుతో ప్రస్తుతం రెండు అంతస్థుల భవనం నిర్మాణం చేపడుతున్నాడు. వీటికి దేనికీ జీవీఎంసీ నుంచి ఎటువంటి ప్లాన్ లేదు. అయితే బిల్డర్ ప్లాన్‌కోసం జీవీఎంసీకి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుదారుని అప్లికేషన్‌పై మధురవాడ జోనల్ కమిషనర్ పి.ఎం. సత్యవేణికి అనుమానం వచ్చి వెంటనే జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణన్‌కు సమాచారం అందించారు. ఆయన రికార్డులను పరిశీలించగా ప్రభుత్వ స్థలమని తేలింది. వెంటనే నిర్మాణంలో ఉన్న స్థలాలను పరిశీలించి లబ్ధిదారుల వద్ద ఉన్న డాక్యుమెంట్లు పరిశీలించగా అవి నకిలీవని తేలింది. ఇవన్నీ ఆక్రమణ కట్టడాలని, తక్షణమే కూల్చేయాలని కమిషనర్ అసిస్టెంట్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, అదే రోజు సాయంత్రం ఆక్రమణదారులకు నోటీసులు అందజేశారు.



ఆక్రమిత స్థలంలో కూల్చేసిన రేకుల షెడ్



అక్రమంగా నిర్మిస్తున్న రెండు అంతస్తుల భవనాన్ని కూల్చేస్తున్న సిబ్బంది

15 రోజులు తర్వాత..

నోటీసులు ఇచ్చిన 15 రోజులు తర్వాత సోమవారం ఉదయం మధురవాడ జోనల్ కమిషనర్ పి.ఎం.సత్యవేణి, టౌన్‌ప్లానింగ్ సహాయాధికారి మధుసూదన్ రావు, సిబ్బంది, ఆరిలోవ పోలీసుల బందోబస్తుతో రెండు పొక్లెయిన్లు, 20 మంది సిబ్బందితో నిర్మాణంలో ఉన్న రెండు అంతస్తుల భవనం, వెయ్యి గజాలు ఆక్రమించి నిర్మించిన రేకుల షెడ్‌ను కూల్చేశారు. ఇంకా రెండు పెద్దపెద్ద భవంతులు ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే కూల్చేస్తామని మధురవాడ జోనల్ కమిషనర్ విలేకరులకు తెలిపారు. ఇదే సర్వే నంబరులో మరికొన్ని ఆక్రమణలు ఉన్నాయని, వాటిలో బోర్డులు వేస్తే ఆక్రమణదారులు తొలగించేశారని దాని గుట్టు కూడా త్వరలోనే వెలికి తీస్తామని ఆమె చెప్పారు.

హిందుస్తాన్ షిప్‌యార్డ్‌ను ఆదుకోవాలి

రాజ్యసభలో టి.సుబ్బరామిరెడ్డి వినతి

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు వీలుగా ఆర్థిక పునర్వ్యవస్థీకరణకు రూ.757 కోట్లు అందించాలనే ప్రతిపాదనకు అనుమతి ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్. టి.సుబ్బరామిరెడ్డి కేంద్రాన్ని కోరారు. రాజ్యసభ జీరో అవర్‌లో సోమవారం ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఆర్థికంగా సతమతవుతున్న హెచ్‌ఎస్‌ఎల్‌ను గట్టెక్కించే విషయమై ప్రధాని జోక్యాన్ని కోరుతూ గతంలో లేఖ రాశానన్నారు. హిందుస్తాన్ షిప్‌యార్డ్‌కు ప్రస్తుతం వర్క్‌ఆర్డర్ దాదాపు రూ. 500 కోట్లు మాత్రమే ఉందని, ఈ నేపథ్యంలో ఇండియన్ నేవీకి సంబంధించిన రూ. 350 కోట్ల విలువైన టగ్స్ వర్క్ ఆర్డర్‌ను, 8 ఇన్‌షోర్ పెట్రోల్ వెసెల్స్, కెడెట్ ట్రెనిమగ్ షిప్స్ తయారీ బాధ్యతను హెచ్‌ఎస్‌ఎల్‌కు అప్పగించాలని కోరారు. హెచ్‌ఎస్‌ఎల్ దేశంలో ఐఎస్‌వో క్వాలిటీ అక్రిడియేషన్ అవార్డు పొందిన మొదటి సంస్థ అని గుర్తుచేశారు. నౌకల నిర్మాణం, మరమ్మతులు, హై టెక్నాలజీతో సబ్‌మెరైన్ రీఫిట్టింగ్ వంటి పనులు చేపట్టగల సామర్థ్యం ఉన్న హెచ్‌ఎస్‌ఎల్ ప్రస్తుతం కష్టాల్లో ఉందని పేర్కొన్నారు. వెంటనే కేంద్రం సహాయాన్ని అందించి కార్మికులు రోడ్డున పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

డీసీఐకి ఏఎంవీఈఆర్ అవార్డు



యూఎస్ కౌన్సిల్ జనరల్ కేథరిన్ బి హడ్డ నుంచి అవార్డు అందుకుంటున్న డీసీఐ సీఎండీ త్రిపాఠి

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణ): ప్రతిష్టాత్మకమైన అటోమేటెడ్ మ్యూచువల్–అసిస్టెన్స్ వెస్సల్ రెస్క్యూ సిస్టం (ఏఎంవీఈఆర్) అవార్డు డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ)కు దక్కింది. హైదరాబాద్‌లోని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాన్సులేట్ జనరల్ కేథరిన్ బి హడ్డ నుంచి అవార్డును డీసీఐ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ త్రిపాఠి అందుకున్నారు. సముద్రంలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురైన నౌకలలోని సిబ్బందిని రక్షించే సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. అంతర్జాతీయ న్యాయం ప్రకారం ప్రమాదానికి గురయిన నౌక దేశంతో సంబంధం లేకుండా ఏ దేశపు నౌక అయినా దాన్ని రక్షిస్తుంది. ప్రమాదంలో చిక్కుకున్న నౌకలను వెతికిపట్టుకుని అందులో సిబ్బందిని రక్షించిన డీసీఐని ఈ అవార్డు వరించింది. ఈ కార్యక్రమంలో డీసీఐ డైరెక్టర్ (ఫైనాన్స్) చార్లెస్, డైరెక్టర్ (టెక్నికల్ ఆపరేషన్స్) ఎం.ఎస్.రావు పాల్గొన్నారు.

రైల్వే పెన్షనర్ల సమావేశం



రైల్వే పెన్షనర్ల సమావేశంలో వేదికపై నిర్వాహకులు

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తరం): రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో 38వ రైల్వే పెన్షనర్ల వార్షిక సమావేశం రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో సోమవారం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 600 మంది సభ్యులు హాజరయ్యారు. 80 ఏళ్లు పైబడిన 180 మంది సభ్యులను ఈ సందర్భంగా కమిటీ ఘనంగా సత్కరించింది. రైల్వే డీఆర్‌ఎం ముకుల్ శరణ్‌మాథుర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఫెడరేషన్ అధ్యక్షుడు పి.నారాయణరావు, జనరల్ సెక్రటరీ కె.వి.నరసింగరావు, కోశాధికారి రామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.వాసుదేవరావు తదితరుల పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

విశాఖ న్యాయవాదుల ప్రతిభ అమోఘం

డీఆర్‌టీ చైర్మన్ మాకిన సన్మాన సభలో ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి



మాకిన శ్రీనివాసరావును సన్మానిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జ్యోతిర్మయి, న్యాయవాదులు

విశాఖ లీగల్: విశాఖ న్యాయవాదులు ప్రతిభావంతులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకటజ్యోతిర్మయి అభివర్ణించారు. ప్రముఖ న్యాయవాది మాకిన శ్రీనివాసరావు కాలికట్ డెట్‌రికవరీ ట్రిబ్యునల్ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా విశాఖ న్యాయవాదుల సంఘం సోమవారం ఆయనను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ విశాఖ న్యాయవాదులు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తున్నట్టు చెప్పారు.జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పూసర్ల బాలకృష్ణ మాట్లాడుతూ గతంలో విశాఖ నుంచి డీఆర్‌టీకి కె.గణపతి, రవికిరణ్, ఎన్.వి.బదరీనాథ్, శ్రీనివాస్‌రావులు ఎంపికయ్యారని గుర్తుచేశారు. ఎందరో మహానీయులు, విశాఖ న్యాయవాదులు కావడం విశేషమని సంఘం కార్యదర్శి కాండ్రేగుల జగదీశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పి.నరసింగరావు, రమేష్, బీవీ రామాంజనేయులు, అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

అది అంటువ్యాధి కాదు

- అరుదైన చర్మవ్యాధిగ్రస్తుడికి కేజీహెచ్‌లో చికిత్స
- సూపరింటెండెంట్‌తో పాటు వైద్యుల పరిశీలన



చర్మవ్యాధితో బాధపడుతున్న గిరిజనుడిని పరామర్శిస్తున్న డాక్టర్ జి.అర్జున, డాక్టర్ సిహెచ్.సాధన

పాతపోస్టాఫీసు (విశాఖ దక్షిణం): అరుదైన చర్మవాధితో బాధపడుతున్న గిరిజన రోగిని సోమవారం కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జునతో పాటు వైద్యులు పరిశీలించారు. ఆరు నెలలుగా వింత చర్మవాధితో బాధపడుతున్న ముంచంగిపుట్టు మండలం తమ్మెంగుల గ్రామానికి చెందిన గిరిజనుడు కిల్లో ఈశ్వరరావు (35)ను ఆదివారం కేజీహెచ్‌కు తరలించిన విషయం తెలిసిందే. ఆరునెలల క్రితం సాధారణ కురుపులు ఒంటిపై రావడంతో పసరు మందులు వాడాడు. దీంతో ఆరునెలల్లో శరీరమంతటా నల్లటి మచ్చలు, కురుపులు వ్యాపించి గుర్తుపట్టలేనంతగా తయారయ్యాడు. దీంతో అతనికి కేజీహెచ్ చర్మవ్యాధుల వార్డులో చికిత్స అందిస్తున్నారు.

రోగిని పరిశీలించిన అనంతరం డాక్టర్ జి.అర్జున మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పలువురు వైద్యులు ఈ వ్యాధికి చికిత్స చేసినా తగ్గలేదని చెప్పారు. రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, చర్మవ్యాధి తప్ప శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగానే పనిచేస్తున్నాయని చెప్పారు. వ్యాధిని నిర్ధారించేందుకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇది అంటువ్యాధి కాదని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఏఆర్‌ఎంవో డాక్టర్ సిహెచ్.సాధన, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రిషికేశ్వరం తదితరులు రోగిని పరామర్శించారు.

యువతిని కిడ్నాప్ చేశారని ఫోన్

- అప్రమత్తమైన పోలీసులు
- కిడ్నాప్ కాదని విచారణలో వెల్లడి

పెదవాల్తేరు (విశాఖ తూర్పు): యువతిని ఎవరో కిడ్నాప్ చేశారంటూ పోలీసులకు ఫోన్ రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అప్రమత్తమైన పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించడంతో కిడ్నాప్ కాదని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి 8 గంటల సమయంలో 100 నంబర్‌కు కాల్ వచ్చింది. మద్దిలపాలెం జంక్షన్‌లో ఓ యువతిని కారులో గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి తీసుకువెళ్తున్నారని దాని సారాశం. దీంతో అప్రమత్తమయిన ఎంవీపీ పోలీసులు సత్యం జంక్షన్ వద్ద ఓ కారును అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్‌ను విచారించారు. కారులో ఉన్న యువతి తన చెల్లి అని.. మద్దిలపాలెం జంక్షన్ వద్ద కనిపించడంతో ఇంటికి తీసుకెళ్లేందుకు కారు ఎక్కమని చెప్పానని, అయితే తాను కారులో రాను.. నడుచుకుంటూ వస్తానని చెప్పడంతో తాను ఎక్కమని గట్టిగా చెప్పి కారు ఎక్కించానని వివరించాడు. కారు డ్రైవర్ తన అన్నయ్యేననే ఇంటికి నడుచుకుంటూ వస్తానంటే బలవంతంగా కారు ఎక్కించాడని ఆ యువతి కూడా పోలీసులకు చెప్పింది. అయితే ఈ విషయం తెలియని ఎవరో 100 నంబర్‌కు కాల్ చేసి కిడ్నాప్ అని సమాచారం ఇచ్చి ఉంటారని ఆ అమ్మాయి పోలీసులకు వాగ్మూలం ఇచ్చింది. ఇద్దరి స్టేట్‌మెంట్లు రికార్డు చేసి పోలీసులు వారిని వదిలేశారు.

కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

అనకాపల్లి టౌన్: జాతీయస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పట్టణంలోని దాసరిగెడ్డలో పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన అభినందన సభలో పాఠశాల డీన్ కె.రవికుమార్ మాట్లాడుతూ.. గాజువాక రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జూలై 29, 30 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వలన ఆత్మరక్షణతోపాటు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. జి.మనోజ్ ప్రథమస్థానం, పి.మనోజ్ ద్వితీయస్థానాలు సాధించగా ఎం.ప్రవల్లిక, కె.అఖిల్, ఎం.జయవర్ధన్‌లు తృతీయస్థానాలు గెలుచుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ జి.శరత్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని' ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జి
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటె

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆధోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యూజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ట్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

విశాఖ సిటీ | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

What is the average speed of..



B. Ravipal Reddy
Director, SIGMA, Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. **Formulas**
The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
$D = T \times S$
$T = \frac{D}{S}$; $S = \frac{D}{T}$
D- Distance; T- Time, S-Speed
2. **Units**
If Distance in km and Time in hours then Speed should be in: km/hr
If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec
3. **Units conversion**
1 km = 1000 m
1 hr = 3600 sec
To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$
4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $= \frac{2xy}{x+y}$
5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $= \frac{3xyz}{xy+yz+zx}$
6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then
A's Speed : B's Speed $= \sqrt{T_2} : \sqrt{T_1}$
8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.
9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.
10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

BANK
POs, Clerks
Special
Quantitative Aptitude

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
1) 60 km/hr 2) 62 km/hr
3) 64 km/hr 4) Can't be determined
5) None of these

Sol: Speed $= \frac{816}{12} = 68$ km/ hr *Ans: 5*

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 25 km/hr
3) 15 km/hr 4) 12.5 km/hr
5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $= \frac{75}{25} = 3$ hrs
Time taken to cover next 25 km of distance $= \frac{25}{5} = 5$ hrs
Time taken to cover last 50 km of its journey $= \frac{50}{25} = 2$ hrs
Average Speed $= \frac{\text{Total distance}}{\text{Total time}}$
$= \frac{75+25+50}{3+5+2}$
$= \frac{150}{10} = 15$ km/hr *Ans: 3*

3. The speed of truck is $\frac{1}{3}$rd of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
1) 85 km/hr 2) 82 km/hr
3) 81 km/hr 4) 87 km/hr
5) None of these

Sol: The speed of the train $= \frac{1230}{5} = 246$ km/hr
The speed of the truck $= \frac{1}{3} \times 246 = 82$ km / hr *Ans: 2*

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
1) 380 km 2) 440 km
3) 360 km 4) 460 km
5) None of these

Sol: The speed of the tractor $= \frac{336}{21} = 16$ km/hr
The speed of the bus $= \frac{5}{2} \times 16 = 40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km *Ans: 5*

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
1) 3 hours 2) 6 hours
3) 12 hours 4) 5 hours
5) None of these

Sol: The time of first half of his journey $= \frac{12}{4} = 3$ hours
The time of second half of his journey $= \frac{12}{8} = 1\frac{1}{2}$ hours
The time for total journey $= 3 + 1\frac{1}{2} = 4\frac{1}{2}$ hours *Ans: 5*

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
1) 5 : 4 2) 4 : 5
3) 13 : 5 4) 5 : 13
5) None of these

Sol: The required ratio $= \frac{195}{3} : \frac{364}{7} = 65:52 = 5:4$ *Ans: 1*

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
1) 30 minutes 2) 1 hour
3) 1 hr 30 minutes
4) 2 hours
5) None of these

Sol: The time for total journey (without halting) $= \frac{522}{58} = 9$ hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time = 11 – 9 = 2 hours *Ans: 4*

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
1) 30 km/hr 2) 20 km/hr
3) 35 km/hr 4) 36 km/hr
5) None of these

Sol: The average speed of the car $= \frac{3250}{65} = 50$ km/hr
The average speed of the bus $= \frac{3}{5} \times 50 = 30$ km/hr *Ans: 1*

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
1) 12 2) 14
3) 11 4) 13
5) None of these

Sol: The circumference of the circular path $= 2\pi r = 2 \times \frac{22}{7} \times 14 = 88$ meters
Distance covered by B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A = 88 – 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $= \frac{52}{4} = 13$m/min. *Ans: 4*

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 24 km/hr
3) 15 km/hr 4) 18 km/hr
5) None of these

Sol: Time for first 45 km $= \frac{45}{15} = 3$hrs
Time for next 50 km $= \frac{50}{25} = 2$ hrs
Time for last 25 km $= \frac{25}{10} = 2.5$hrs
The average speed: $= \frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5} = \frac{120}{7.5} = 16$ km/hr *Ans: 5*

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
1) 24 min. 2) 27 min.
3) 23 min. 4) 29 min.
5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $= \frac{35}{60}$ hours
Distance $= \frac{35}{60} \times 69$ km/hr
Second case Speed = 69 + 36 = 105 km/hr
Second case time $= \frac{35}{60} \times 69 \times \frac{1}{105} = \frac{23}{60} = 23$ minutes *Ans: 3*

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
1) 6 km 2) 12 km
3) 18 km 4) 24 km
5) None of these

Sol: His average speed $= \frac{2 \times 15 \times 60}{15+60}$
$= \frac{1800}{75} = 24$ km/hr
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house) = ½ × 24 = 12 km
The distance between house and office $= \frac{12}{2} = 6$ km. *Ans: 1*

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
1) 3 km 2) 5 km
3) 4 km 4) 3 ½ km
5) None of these


Sol: 1st day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time $= \frac{x}{3}$ hrs
2nd day:
Distance = x km
Speed = 4 km/hr
Time $= \frac{x}{4}$ hrs
The time difference in 2 days = 9 + 6 = 15 minutes
$= \frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3} - \frac{x}{4} = \frac{1}{4}$
$4x - 3x = 3$
$x = 3$ km *Ans: 1*

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాపించిందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా, చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిూపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్‌సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.

పూరించండి: Ans: gobbler, goose, hen, rooster, duck


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.






పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.






బొమ్మను గీయండి - రంగులు వేయండి


కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి







మబ్బమ్మా.. వానేదమ్మా!

ఆశలు రేకిస్తున్నాయి. దట్టంగా మేఘాలు కమ్ముకుని భారీ వర్షం పడుతుందనుకుంటే..చినుకులతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది. గత వారం రోజులుగా వాతావరణం ఇలా దోబూచులాడుతూనే ఉంది. ఇదిగో ఈ చిత్రంలో చూస్తే వర్షం కుమ్మేయడం గ్యారంటీ అనుకుంటాం. మరి ఏమైంది మొహమాటం కొద్దీ వాన కురిసింది. జూలైలో సాధారణ వర్ష పాతం కూడా నమోదు కాలేదు. కనీసం ఆగస్టులోనైనా తనివితీరా వాన కురవాలని మేఘసందేశం పంపుదాం.

- ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం







- ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

3 నుంచి స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

మనోభావాలను ఎదుటి వారి వద్ద ఆవిష్కరించాలన్నా.. స్నేహం వంటి ఆత్మీయ బంధాలు బలపడాలన్నా భాషే ప్రధాన వారధి. వాక్చాతుర్యానికి భాషా ప్రావీణ్యం తోడైతే ఆకాశమంత లక్ష్యమైనా అరచేతిలో వచ్చి వాలుతుంది. ప్రస్తుతం అన్ని రంగాల్లో అవకాశాలను ఆంగ్లభాష శాసిస్తోంది. అందుకే మిమ్మల్ని ఆంగ్ల భాషలో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు 'సాక్షి–ఎడ్జ్' స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో శిక్షణ ఇవ్వనుంది. గ్రామర్, ఉచ్ఛారణ వంటి ముఖ్య అంశాల్లో పట్టు సాధించేలా తర్ఫీదు ఇవ్వనుంది. నేర్చుకోవాలనే కాంక్ష మీ ఆయుధమైతే ఉత్తమ శిక్షణతో దానికి పదునుపెట్టి ఆంగ్లభాషా కోవిదులుగా తీర్చిదిద్దుతామంటూ ఆహ్వానిస్తోంది. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన ప్రతిభావంతులను సర్టిఫికెట్‌తో అభినందించనుంది.

కోర్సు కాలపరిమితి	:	ఆగస్టు 3 నుంచి నెల రోజుల పాటు
సమయం	:	సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల వరకు
ఫీజు	:	రూ.3,900

క్లాసులు, రిజిస్ట్రేషన్ నిర్వహించే స్థలం : 'సాక్షి' సిటీ ఆఫీస్, డోర్ నంబర్ 49–5–9, లలితానగర్, దాలిరాజు సూపర్ మార్కెట్ దగ్గర, విశాఖపట్నం

(ఆసక్తి కలిగిన అభ్యర్థులు 9603533300/9666283534 నంబరులో ఆగస్టు 2వ తేదీలోపు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల్లోపు సంప్రదించగలరు లేదా sakshiedge@ gmail. com అనే మెయిల్‌కు మీ వివరాలు పంపగలరు)

10 నుంచి ఆల్‌ఇండియా ఫిడే రేటింగ్ చెస్

విశాఖ స్పోర్ట్స్ : ఆల్ ఇండియాఫిడే రేటింగ్ చెస్ టోర్నీ ఈనెల 10నుంచి ఖమ్మంలో జరగనుంది. 1600లోపు ఫిడే రేటింగ్ ఆటగాళ్లతో ఈ టోర్నీ నిర్వహించనున్నారు. జయప్రకాశ్ స్మారక ట్రోఫీ పేరిట ఖమ్మంలోని సీక్వేల్ రిసార్ట్‌లో నిర్వహించే టోర్నీలో విజేతలకు రెండులక్షల నగదును బహుమతిగా ఇవ్వనున్నారు. పదిరౌండ్ల పాటు సాగే ఈ టోర్నీ పదిహేనో తేదీతో ముగియనుంది. తొలి స్థానంలో నిలిచిన వారికి ఇరవైవేల రూపాయలతో పాటు ట్రోఫీ అందించనుండగా 25వ స్థానంలో నిలిచిన వారికి నాలుగువేలు అందించనున్నామని నిర్వాహకులు తెలిపారు. మూడో తేదీలోగా ఎంట్రీ పంపుకునే వారు రెండు వేలరూపాలను చెల్లించాల్సివుండగా లేట్ ఫీగా ఎనిమిదో తేదీవరకు అనుమతించనున్నారు. మరిన్ని వివరాలకు 9494090044నెంబరులో సంప్రదించవచ్చు.

11 నుంచి క్యారమ్స్ టోర్నీ

విశాఖ స్పోర్ట్స్ :

ఆంధ్ర సీనియర్ అంతరజిల్లాల, స్టేట్ క్యారమ్స్ చాంపియన్‌షిప్ ఈనెల 11నుంచి ఒంగోలులో నిర్వహించనున్నారు. ఆంధ్రా క్యారమ్ సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలను మెన్ సింగిల్స్, వుమెన్ సింగిల్స్, వెటరన్ మెన్, వుమెన్ సింగిల్స్, మెన్ టీమ్, వుమెన్ టీమ్ చాంపియన్‌షిప్ కేటగిరిల్లో జరగనున్నాయి. ఈ టోర్నీలో చక్కటి ప్రతిభ కనబరిచిన వారిలో ఆరుగురు మెన్, ఆరుగురు వుమెన్, ఇద్దరేసి వెటరన్, వుమెన్ కేటగిరిల్లోనూ ఆంధ్రజట్టుకు ఎంపిక చేయనున్నామని ఆంధ్రా క్యారమ్ సంఘం కార్యదర్శి నీరజ్‌కుమార్ సంపతీ తెలిపారు.

నాలుగు గంటలు ఆలస్యంగా
పోర్టుబ్లెయిర్ విమానం

గోపాలపట్నం(విశాఖపశ్చిమ): విశాఖ విమానాశ్రయం నుంచి పోర్టుబ్లెయిర్‌కు వెళ్లి రావాల్సి న ఎయిరిండియా విమానం సోమవారం నాలు గు గంటలు ఆలస్యంగా సర్వీసులు సాగాయి. ఢిల్లీ నుంచి ఈవిమానం ఉదయం 9.5కు రావా ల్సి ఉండగా, మధ్యాహ్నం 12.40కి వచ్చింది. ఇక్కడి నుంచి పోర్టుబ్లెయిర్‌కు మధ్యాహ్నం 1.10కు బయలుదేరింది. ఈ ఆలస్యం వల్ల పోర్టుబ్లెయిర్ నుంచి మధ్యాహ్నం 2.35కు విశాఖకు రావలసిన ఈవిమాన సర్వీసు సాయంత్రం 6.30కు వచ్చింది. ఇక్కడి నుంచి మరో అరగంటలో ఢిల్లీకి బయలుదేరింది. ప్రధానంగా ఢిల్లీలో ఉదయం 6.55కు బయలుదేరాల్సిన ఈవిమానానికి సాంకేతిక లోపాలు తలెత్తడం వల్ల ఉదయం 10.20కు బయలుదేరింది. దీనివల్ల మొత్తం సర్వీసులన్నిటికీ అంతరాయం ఏర్పడింది. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారు.

ఘనంగా శ్రీనృసింహ హోమం

సింహాచలం (పెందుర్తి)

సింహగిరిపై సోమవారం శ్రీ నృసింహ హోమం ఘనంగా జరిగింది. లోక కల్యాణార్థం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి జన్మ నక్షత్రమైన ప్రతీ స్వాతి నక్షత్రం రోజున సింహగిరిపై నృసింహ హోమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా సోమవారం స్వాతి నక్షత్రం కావడంతో హోమాన్ని ఆలయ కల్యాణమండపంలో ఉదయం 7గంటల నుంచి విశేషంగా నిర్వహించారు. తొలుత చక్రపెరుమాళ్లను వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయంలోంచి తిరువీధిగా కల్యాణమండపం వద్దకు తీసుకొచ్చి కల్యాణమండపంలోని హోమగుండం వద్ద వేంజేంపచేశారు. యాగంలో పాల్గొన్న ఉభయదాతలకు కంకణధారణ చేసి ఆశీనింపజేశారు. విష్వక్సేణపూజ, పుణ్యాహవాచనం, కలశారాధన, అగ్నికార్యాన్ని నిర్వహించారు. అనంతరం నృసింహ హోమాన్ని విశేషంగా నిర్వహించారు. యాగంలో పాల్గొన్న ఉభయదాతలందరిచేత స్వామివారి సహస్రనామావళిని పఠింపజేశారు. తదుపరి పూర్ణాహుతి, కుంభప్రోక్షణ విశేషంగా నిర్వహించారు. యాగంలో ఉంచిన ప్రధాన కలశను ఆలయ ఉప ప్రధానార్చకులు ఇరగవరపు రమణాచార్యులు తిరువీధిగా ఆలయంలోకి తీసుకెళ్లి స్వామివారి మూలవిరాట్‌కు సమర్పించారు. తదుపరి ఆ జలాలను భక్తులపై జల్లారు. యాగ ప్రసాదాన్ని అందజేశారు. ఉభయదాతలకు దేవస్థానం తరపున శేషవస్త్రాలు, పులిహోర, లడ్డూ ప్రసాదం, స్వామివారి రాగిమాడ అందజేశారు. మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు దంపతులు ఈహోమంలో పాల్గొన్నారు.



నృసింహ హోమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

28 నుంచి స్పెషల్ డ్రైవ్ పరీక్షలు

ఏయూక్యాంపస్(విశాఖతూర్పు): ఏయూ పరిధిలో స్పెషల్ డ్రైవ్ పరీక్షలను ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎన్.హనుమంత రావు తెలిపా రు. ఏయూ అవుట్ గేట్ వద్దనున్న ఎంబీఏ అనెక్చర్ భవనంలో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు పరీక్షలు జరుగుతాయి. ఏయూ వెబ్ సైట్ www.aucoe.infoలో కోర్సుల వారీగా పరీక్షల తేదీల వివరాలుంటాయి. హాల్‌టికెట్లను ఏయూ పరీక్షల విభాగంలో పరీక్ష తేదీకి మూడు రోజుల ముందునుంచి పొందవచ్చన్నారు.

దేవీపుత్రులు

- మత్స్యకారులు.. భక్తిస్వరూపులు
- తిక్కవానిపాలెంలో 14 ఆలయాల నిర్మాణం
- మరో 16 నిర్మాణానికి సన్నాహాలు





పరదేశిమాంబ ఆలయం

వారంతా మత్స్యకారులు.. సంద్రానికి మిత్రులు... సాగరుడు ఎన్ని ఆటపోట్లకు గురిచేసినా గంగమ్మపై భారం వేసే భక్తి స్వరూపులు..తమ గుండె గుడిలో కొలువైన అమ్మవార్లకు ఆలయాలు నిర్మించాలని భావించారు. ఆ గ్రామంలో మొత్తం 30 కుటుంబాలున్నాయి. ఒక్కో కుటుంబం ఒక్కో గుడిని కట్టించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే 14 ఆలయాలు నిర్మించారు. త్వరలోనే మరో 16 దేవాలయాలను నిర్మించే పనిలో ఉన్నారు. ఇన్ని దేవాలయాలు ఉన్న ఆ గ్రామం..భక్తిభావంతో నిండిన గంగపుత్రుల కథే ఇది...

– పరవాడ (పెందుర్తి)

సముద్రంపై చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గంగపుత్రులకు ఆచార సంప్రదాయాలతో పాటు దైవభక్తి అధికంగా ఉంటుందని నిరూపిస్తున్నారు పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం శివారు తిక్కవానిపాలెం గ్రామ మత్స్యకారులు. సముద్రతీరాన గల తిక్కవానిపాలెం గ్రామంలో పన్నెండు వందల మంది జనాభా నివసిస్తున్నారు. తమ వృత్తిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా సాగిపోవాలని ఆ గ్రామస్తులు నిత్యం గ్రామ దేవతలను కొలుస్తారు. ఆ గ్రామ ప్రజలకు గ్రామ దేవతలపై ఉన్న దైవభక్తి అంతాఇంత కాదు. ఏకంగా గ్రామంలో 30 గ్రామ దేవతల ఆలయాలను నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 14 గ్రామ దేవతల ఆలయాలను ఏర్పాటు చేసి అమ్మవార్లపై తమకున్న అమితమైన దైవ భక్తిని చాటుకొన్నారు. మిగిలిన 16 గ్రామ దేవతల ఆలయాలను త్వరలో నిర్మించడానికి గంగపుత్రులు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామస్తులు ఏటా మే నెలలో నూకాలమ్మ, బంగారమ్మ, పరదేశిమ్మ, పైడిమాంబ, సత్తెమ్మ అమ్మవార్ల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. ఇదిలావుండగా ప్రధాన పండగగా జరుపుకుంటున్న పైన పేర్కొన్న అమ్మవార్లను గ్రామస్తులు కుటుంబాల వారీగా విభజించి ఒక్కొక్క కుటుంబం ఒక్కొక్క పండుగను జరుపుకుంటారు. గ్రామంలో దూడ, చేపల, తిక్కాడ, సూరాడ తదితర ఇంటి పేర్లతో కూడిన 30 కుటుంబాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. కుటుంబఖరంగా కొలిచే అమ్మవార్లను కమ్మల పాకలో నిలుపుకొని పండగలు జరుపుకొనే వారు. అలాకాకుండా కుటుంబాల వారీగా కొలుస్తున్న అమ్మవార్లకు పక్కా ఆలయాలు నిర్మించాలని పెద్దలు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. మండలంలో గ్రామ దేవతల ఆలయాలు అధికంగా ఉన్న గ్రామంగా తిక్కవానిపాలెం ప్రసిద్ధికెక్కింది.

కుటుంబానికో ఆలయం



గ్రామంలో నివసిస్తున్న 30 కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి ఒక ఆలయం చొప్పున వేర్వేరుగా ఆలయాలు నిర్మించుకొని పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. ఇప్పటి వరకు 14 కుటుంబాల వారు ఆలయాలు నిర్మించుకొన్నారు. మరో 16 కుటుంబాల వారు ఆలయాలు నిర్మించుకోవలసి ఉంది. ప్రస్తుతం మూడు ఆలయాల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. అన్ని కుటుంబాలు కలిసి ఏడాది కొకసారి పర్యాయం ప్రధాన పండుగను ఘనంగా జరుపుకొంటాం.

– తిక్కాడ అప్పన్న, గ్రామ పూజారి

గంగపుత్రులకు దైవభక్తి ఎక్కువ



సముద్రంపై చేపల వేటకు వెళ్లే సమయంలో ఇంటి అమ్మవార్లకు నమస్కరించి వేటకు బయలు దేరుతాం. వలలకు చేపలు బాగా చిక్కి ఎటువంటి నష్టాలు జరగకుండా ఇంటికి చేరాలని అమ్మవార్లను వేడుకోవడం తమకు అలవాటు. అందువల్ల కుటుంబు పరంగా అమ్మవార్లను నిలుపుకొంటాం. ఇంటి అమ్మవార్లు కొలిస్తే ఎల్లప్పుడు మంచి జరుగుతుందని తమ నమ్మకం. అందుకే అమ్మవార్ల ఆలయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తాం.

– దూడ ముత్యాలు, మత్స్యకారుడు


నూకాలమ్మ వారి ఆలయం


నూకాలమ్మ, బంగారమ్మ, పరదేశమ్మ వార్ల ఆలయం


నూకాంబిక అమ్మవారి ఆలయం

ఘనంగా శ్రావణలక్ష్మి పూజలు

డాబాగార్డెన్స్(విశాఖదక్షిణ):

నగరంలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణలక్ష్మి పూజలు సోమవారం ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 8 గంటలకు వేదమంత్రాలు, నాదస్వర వాదనం నడుమ మధ్య చేపట్టిన శ్రీలక్ష్మీ పూజలో 12 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. పూజలో పాల్గొనదలచే భక్తులు పూజా రుసుముగా రూ.400 చెల్లించి పాల్గొనవచ్చని ఆలయ కార్య నిర్వాహణాధికారి ఎస్.జ్యోతిమాధవి తెలిపారు.

నేడు అష్టదళ పద్మారాధన

అమ్మవారి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించనున్నట్టు ఈవో తెలిపారు. పూజలో పాల్గొనదలచే భక్తులు రూ.1,116 చెల్లిస్తే వారి తరపున దంపతులను ప్రత్యేక పూజకు అనుమతించనున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు 0891-2566514, 2711725 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.


శ్రావణలక్ష్మి పూజలో పాల్గొన్న ఉభయదాతలు, వేదపండితులు

ప్రణతి ప్రణతి..

– ప్రణవ నాద జగతికి..

- సుస్వరాల సంగీత 'ద్వారం'
- ఎందరో సంగీత కళాకారులుగా తీర్చిదిద్దుతున్న మ్యూజిక్ అకాడమీ


పొందిన అవార్డులు, రివార్డులతో అకాడమీ విద్యార్థులు

"శాస్త్రీయ సంగీతంపై మక్కువ తక్కువైపోతున్న నేటి రోజుల్లో..వారసత్వ సంపదగా కళలను అందిపుచ్చుకుని సాగడం అరుదు. యువతరమంతా పాశ్చాత్య ఒరవడిలో పడి కొట్టుకుపోతుంటే, దానికి భిన్నంగా శాస్త్రీయ కళలకు జీవంపోస్తూ అదే జీవిత గమనంగా సాగుతున్నారీ యువతీ,యువకులు. ఒక పక్క చదువుకు ఆటంకం కాకుండా..ఎన్ని అడ్డంకులు ఎదురైనా కళే తమ జీవననాదమంటున్నారు. తాత ముత్తాతల తరాల నుంచి నుంచి అందిపుచ్చుకున్న వారసత్వ సంపదనుకొన సాగిస్తున్నారు నగరానికి చెందిన శ్రీద్వారం మ్యూజిక్ అకాడమీ నిర్వాహకులు. దేశీయ, విదేశీయులకు ఆన్‌లైన్‌లో సంగీత కళపై శిక్షణ ఇస్తూ సంగీత సేవలో తరిస్తోంది. ఇక్కడ శిక్షణ పొందుతున్న గాయకులు సరిగమల సాగరంలో మునిగితేలుతున్నారు."

– విశాఖ-కల్చరల్

విద్యార్థుల్లో దాగి సంగీత కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు శ్రీద్వారం సంగీత అకాడమీ గత పన్నెండేళ్లగా కర్ణాటక సంగీతంపై శిక్షణ ఇస్తోంది. ఆధునిక, ప్రాచీన సంగీతం, దేశభక్తి గీతాలతోపాటు శాస్త్రీయ సంగీతం, అన్నమయ్య సంకీర్తనలు, లలిత సంగీతం, త్యాగరాజు కీర్తనలు, భక్తిగీతాల సప్తస్వరాలు, జానపద సంగీతం తదితర అంశాలను శిక్షణ పొందుతూ తరిస్తున్నారు. ప్రధానంగా సంగీత రీతులు, స్వర గతులపై అవగాహన పొందటం విశేషం.

సంగీతం నేర్చుకునేవారికి ఉత్సాహం ఉండాలి

పిల్లలు విన్న ప్రతి పాటనూ పాడమని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి. ఏది పాడినా మంచిదే! సంగీతంలో అనుకరణ ముఖ్యం. అందుకని విని నేర్చుకొని ఏది పాడినా అది పిల్లల వికాసానికి తోడ్పడుతుంది. తాము నేర్చుకొంటున్న సంగీతానికి, కచేరీల్లో వినిపించే సంగీతానికి గల సంబంధాలను, తేడాను కూడా విద్యార్థులు అనుక్షణం గమనిస్తూ ఉండాలి.


త్యాగరాజును సత్కరిస్తున్న సినీ దర్శకేంద్రుడు కె. రాగవేంధ్రరావు, సంగీత దర్శకుడు కీరవాణి

సంగీతంటే చిన్నప్పటి నుంచి ఇష్టం



కుటుంబసభ్యులతో నేను యూఎస్ఏలో ఎయిత్‌గ్రేడ్ చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి సంగీతమంటే చాలా ఇష్టం. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వారానికి రెండు మూడు రోజులు శాస్త్రీయ సంగీతంలో కర్ణాటక డివోషనల్ మ్యూజిక్ నేర్చుకుంటున్నాను. సంగీతం నేర్చుకోవడం వల్ల చదువుపట్ల ఏకాగ్రత పెరుగుతోంది. మా ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం. వారి స్ఫూర్తితో సంగీతంపై మక్కువ పెరిగింది. ఇప్పటికే అమెరికాలోని హిందూ దేవాలయాల్లో గాత్ర కచేరీ కార్యక్రమాలు నిర్వహించాను.

– సంజన సాయి, యూఎస్ఏ

నేర్చుకోవాలనే ఆసక్తి ఉండాలి



విశాఖలో 2000 సంవత్సరంలో శ్రీద్వారం మ్యూజిక్ అకాడమీ ఏర్పాటు చేస్తూ సంగీత సేవాను చేస్తున్నాం. అకాడమీ ద్వారా స్థానికులకే కాకుండా విదేశీయులకూ కర్ణాటక శాస్త్రీయ సంగీతం, భక్త సంగీతాన్ని ఆన్‌లైన్ ద్వారా నేర్పిస్తున్నాం. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ(హైదరాబాద్) నిర్వహించే కర్ణాటక శాస్త్రీయ సంగీత డిప్లొమా (ఆరేళ్ల కోర్సు) సర్టిఫికెట్‌లను అందజేస్తున్నాం. పలు తెలుగు టీవీచానల్స్‌లో నిర్వహించే సంగీత ఈవెంట్స్‌లో పాల్గొనడం విశేషం. ఇటీవల విశాఖలో శ్రీవేంకటశ్వర భక్తి ఛానల్ నిర్వహించిన అన్నమయ్యపాటకు పట్టాభిషేకం సంగీతం సినీ దర్శక దిగ్గజాలు దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు, సంగీత దర్శకుడు ఎం.కిరవాణీ, సినీ నేపథ్యగాయని సునీతల సమక్షంలో అన్నమయ్య సంకీర్తలు ఆలపించే భాగ్యం అకాడమీ విద్యార్థులకు దక్కింది.

– డాక్టర్ ద్వారం వీకేజీ త్యాగరాజు, మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకులు

మ్యూజిక్ కంపోజ్ చేస్తా



న్యూరెజెన్సీలో నివాసముంటున్నా. సిక్స్త్‌క్లాస్ పాస్ అయ్యాను. ప్రస్తుతం హాలీడేస్ కావడంతో తాతగారింటికి వైజాగ్ వచ్చా. ఇక్కడ నాలుగు నెలల నుంచి వయొలెన్ నేర్చుకుంటున్నాను. సంగీత వాయిద్యాలంటే చాలా ఇష్టం. తెలుగు మ్యూజిక్‌ను కంపోజింగ్ చేస్తాను. తెలుగు భాష, సంగీతం, వాయిద్యమంటే చాలా ఇష్టం అందుకనే ఇక్కడ నేర్చుకుంటున్నా..

– సూర్యవెంకట సత్యసాయి రామశిరా రాళ్లపల్లి

సంగీతాన్ని అనుకరిస్తాను



సంగీతాన్ని అనుకరించడం నేర్చుకున్నా. అందుకే శ్రద్ధగా వినడం నేర్చుకొన్నా.ఏది పాడినా అది మన వికాసానికి తోడ్పడుతుందని గ్రహించాను.సంగీతం పాడుతున్నప్పుడు కొన్ని చిటికాలుతెలుసుకున్నా. పాడుతున్నప్పుడు శ్రుతి, లయ తప్పుతున్నాయో లేదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. నేర్చుకున్నదంతా అనుక్షణమూ మననం చేసుకుంటూ ఉండాలి.

–అలేఖ్య, విద్యార్థిని


సంగీత శిక్షణలో నిమగ్నమైన యువతీ,యువకులు

జీవితంలో అంతర్భాగం సంగీతం



ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నాను. సంగీతం మా వారసత్వ సంపద. ద్వారం వారి వంశంలో ఎందరో మహానుభావులు సంగీత విధ్వాంసులుగా కీర్తిప్రతిష్టలు పొందారు. తాను వారి వంశంలో పుట్టినందుకు గర్వపడుతున్నాను. నా జీవితంలో ఓ అంతర్భాగం సంగీతం. ఏ దేశ సంగీతానికైనా ' స రి గ మ ప ద ని ' ఈ సప్త స్వరాలే మూలం. వినసొంపైన ప్రతి సంగీతం ఆమోదయోగ్యమే. పండితులు, పామరులు ఎవరికి తోచిన విధంగా వారు సంగీతాన్ని తమదైన శైలిలో మలుచుకుంటారు. అలా నేను నా జీవితాన్ని సంగీతంగా మలుచుకుంటాను.

– ద్వారం వరద నారాయణ ప్రియ భావన

సింగర్ అవ్వాలని ఉంది



9వ తరగతి చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి సంగీతం నేర్చుకోవాలనే ఉత్సాహం ఎక్కువ. నిరాశ పడకుండా ఆత్మ విశ్వాసంతో నిత్యం శాస్త్రీయ రాగాలపనతో సాధన చేస్తుంటాను. కర్ణాటక సంగీతంతోపాటు భక్తి సంగీతం నేర్చుకుంటున్నా. ఇటీవలే రేడియో సిటీ జూనియర్స్ విభాగంలో సూపర్ సింగర్ విన్నర్‌గా నిలిచా. సౌత్ ఇండియన్ కర్ణాటక అసోసియేషన్ (హైదరాబాద్) నిర్వహించిన కర్ణాటక సంగీత పోటీల్లో గెలుపొందాను.

– సరస్వతల భాగ్యసాయి

మంచి గుర్తింపు పొందాలని...



బీవీకే కాలేజీలో డిగ్రీ చదువుతున్నా. ప్రస్తుతం ద్వారం త్యాగరాజు వద్ద నిష్ట కర్ణాటక, భక్తి సంగీతం, రమ్యకిరణ్మయి వద్ద వయొలిన్ వాయిద్యసంగీతం నేర్చుకుంటున్నా. ఇప్పటికే చాలా పోటీల్లో పాల్గొన్నాను. విశాఖపట్నం నుంచి ఆల్ ఇండియా రేడియో కాంపిటేషన్‌లో పాల్గొని రాష్ట్రస్థాయి అవార్డు సాధించా. హర్యానాలో జాతీయస్థాయిలో నిర్వహించిన సంగీత పోటీల్లో తృతీయ బహుమతి లభించింది. ఇటీవల వైజాగ్‌లో నిర్వహించిన అన్నమయ్య పాటకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నా. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన కర్ణాటక గాత్ర సంగీత పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజేతగా నిలిచా.

– తాడేపల్లి సునాయినా, బీఏ, బీవీకే కాలేజీ

ఓ పక్క ఉద్యోగం.. మరోపక్క సంగీతం



నేను ఈస్టుకోస్టు రైల్వేలో స్టేషన్‌మాస్టర్‌గా పనిచేస్తున్నారు. సంగీతమంటే ఎనలేని ఇష్టం. ఒక పక్క ఉద్యోగం చేస్తూ .మరోపక్క సంగీతం నేర్చుకుంటున్నాను. ఆ ఆసక్తితోనే సంగీతంలో డిప్లొమా చేసిన తర్వాత ఏయూలో ఎంఏ సంగీతం పూర్తి చేశాను. మళ్లీ కర్ణాటక శాస్త్రీయ సంగీతంలో కొత్త బాణీల కోసం శ్రీద్వారం మ్యూజిక్ అకాడమీలో చేరి మరికొన్ని మెళకువలు నేర్చుకుంటున్నా. ఆల్ ఇండియా రేడియోలో భక్తి సంగీతంలో గ్రేడ్ వన్‌గా పాల్గొనడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించే సహస్ర సంగీత సేవలో పాల్గొన్నా. విజయవాడలో సినీ సంగీత పోటీలకు ఎంపికయ్యా.

– ఎస్.ఎ.రాజు, ఈస్టుకోస్టు రైల్వే స్టేషన్‌మాస్టర్

మ్యూజిక్‌నే కెరీర్‌గా ఎంచుకున్నా



ప్రస్తుతం గ్రాడ్యుయేషన్ మ్యూజిక్ ఆఖరి సంవత్సరం చదువుతున్నాను. చిన్నప్పటి నుంచి మ్యూజిక్ ఇష్టం వల్ల నా కెరీర్ కూడా మ్యూజిక్‌లోనే సాధించాలని నిర్ణయించుకున్నాను. ఇక్కడ శాస్త్రీయ కర్ణాటక, భక్తి సంగీతం నేర్చుకుంటున్నాను. వయొలిన్ సంగీతం రమ్యకిరణ్మయి వద్ద నేర్చుకుంటున్నాను. ఇటీవల సంగీతంలో యువతరం అనే అవార్డు వచ్చింది. రాజమండ్రి పుష్కరాల్లో కూడా ప్రదర్శన ఇచ్చా. భారతీయ సంగీతానికున్న గొప్పతనం దేనికీ లేదు.

– సత్య మంజారి, బీఏ మ్యూజిక్ ఆఖరి సంవత్సరం